WWW.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం ఏప్రిల్ 15, 2025 | సంపుటి - 21 | సంచిక 208 | వెల - 7 | పేజీలు -12 + 8
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

గిగ్ అండ్‌ప్లాట్‌ఫామ్
## వర్కర్స్‌కు రక్షణ
**ముసాయిదా బిల్లు రూపకల్పనకు సిఎం ఆదేశం**


2

TV3 CHANNEL

## రాజ్యాంగ రచనతో బృహత్తర కార్యక్రమం
అంబేద్కర్ పుస్తకాలు నేటికీ ప్రామాణికం
### అంబేద్కర్ ఆశయాలకు తూట్లు !
4

# చెట్లను నరకలేదు.. జంతువులను చంపలేదు
**తెలంగాణపై ఎందుకిలా మాట్లాడారో ప్రధాని చెప్పాలి - మోడీ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి, శ్రీధర్ బాబు**



**హైదరాబాద్, (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తిప్పికొట్టింది. ప్రధాని మోడీ వ్యాఖ్యలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘాటుగా స్పందించారు. తెలంగాణ గురించి ప్రధాని మోడీ ఎందుకు అలా మాట్లాడారో మాకు తెలియదు. కానీ కంచ గచ్చిబౌలి భూముల్లో మేం చెట్లను నరకలేదు.. జంతువులను చంపలేదని స్పష్టం చేశారు. అడవులను పెంచి ప్రకృతిని కాపాడటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉందని.. వాస్తవాలను కోర్టుకు తెలియజేస్తామని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిలో అటవీ భూమి లేదని.. ఆ భూముల్లో వివిధ సంస్థలు ఉన్నాయన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కూడా ▸▸తరువాయి 2లో

పర్యావరణ విధ్వంసంలో
# కాంగ్రెస్ బిజీ
- మేం రక్షణకు పాటు పడుతుంటే...వారు ధ్వంసం చేస్తున్నారు
- హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు
- అంబేద్కర్ ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది
- వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్
- హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ



**చండీఘడ్,(నినాదం):** అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేద్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ▸▸తరువాయి 2లో



## సన్నబియ్యంతో ఊరంతా పండగ
- వచ్చిన బియ్యంతో వండి వార్చిన ఇల్లాలు
- అందరికీ కడుపారా భోజనం పెట్టిన లక్ష్మీ
- సిద్దిపేట జిల్లా ఘటనపై సిఎం ఆనందం
- ఇల్లాలు లక్ష్మిని అభినందిస్తూ ట్వీట్



**హైదరాబాద్, (నినాదం):** ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంతో సంతోషంలో ఓ ఇల్లాలు తన చుట్టుపక్కల వారికి బంతి భోజనం పెట్టి ఆనందాన్ని ప్రకటించింది. ఇది కాస్తా సిఎం రేవంత్ దృష్టిలో



# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత
## అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ
- ఎన్నో ఏళ్ల పోరాటానికి చట్టబద్ధత వచ్చింది
- మంత్రులతో కలసి ఉత్తర్వులు ఇచ్చిన సిఎం రేవంత్

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం పేర్కొంది.. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, మొత్తం 56 ఎస్సీ కులాలను మూడు విభాగాలుగా వర్గీకరించింది. మూడు గ్రూపులుగా విభజన, రిజర్వేషన్ల కేటాయింపు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రూప్–ఎ లో అత్యంత వెనుకబడిన కులాలకు 1 శాతం రిజర్వేషన్, గ్రూప్–బి లో మధ్యస్థ లబ్దిదారులకు 9 శాతం రిజర్వేషన్,

## అంబేద్కర్‌కు ఘనంగా నివాళి
**పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన రేవంత్ రెడ్డి**



భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు.

## కోటిమంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం
### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- మధిర, మంచిర్యాల నియోజకవర్గాలు రెండు సమానం
- ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును మొదలుపెడతాం



**మంచిర్యాల ప్రతినిధి (నినాదం న్యూస్):** ఐదేళ్లలో కోటి మంది ఆడ బిడ్డలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సోమవారం మంత్రి శ్రీధర్ బాబు, మంచిర్యాల, ఖానాపూర్ ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, బొజ్జు డీసీసీ అధ్యక్షురాలు సురేఖ కలిసి జిల్లా కేంద్రంలో ఐబీ చౌరస్తా లో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ▸▸తరువాయి 2లో

## కంచె గచ్చిబౌలి భూముల వివాదం
**సుప్రీంలో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు**



**న్యూఢిల్లీ, (నినాదం):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలి భూములు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతున్న వేళ ఈ భూములపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సోమవారం అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రధాని మోడీ కూడా తాజాగా విమర్శలు చేశారు.ఈ భూములపై ఏప్రిల్ ▸▸తరువాయి 2లో

దేశం కోసం పోరాడిన వారిని
## విస్మరించిన కాంగ్రెస్
- శంకర్ నారాయణ్‌ను పట్టించుకోని ఆనాటి ప్రభుత్వం
- విమర్శలు గుప్పించిన ప్రధాని మోడీ
- సినిమా గురించి స్పందించిన అజయ్ దేవగణ్


వివరాలు 2లో..

## ఇసుక క్వారీల్లో మళ్లీ వసూళ్ల పర్వం షురూ
### అధికారులున్నా.. ఆగని అక్రమ దందా
- లారీలకు లోడింగ్ చార్జీల పేరుతో దోపిడి
- పైసలియ్యకుంటే లారీలు పక్కకే
- ప్రభుత్వ ఆదేశాలు..పట్టించుకోని అధికారులు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మహాదేవ్‌పూర్,(నినాదం):** ఇసుక అక్రమ రవాణాకు కల్లెం పడిందనుకుంటే క్వారీల్లో అక్రమ వసూళ్లకు తెరలేపుతున్నారు. గత కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలసీపై కఠినంగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. గతంలో ఇసుక క్వారీల్లో జరుగుతున్న అక్రమాలు, అక్రమ వసూళ్లపై స్పందించిన ప్రభుత్వం నిబంధనలు విధించింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో


వివరాలు 2లో..

తెలుగు రాష్ట్రాల్లో
## రక్తమోడిన రోడ్లు
- వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి
- కడప జిల్లాలో ముగ్గురు.. జనగామ జిల్లాలో ముగ్గురు దుర్మరణం



5

అంబేద్కర్ ఆలోచనా విధానాలే
# దేశానికి శ్రీరామరక్ష
### ఆయన చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం
- దళితులకు అభయహస్తం ఎప్పుడిస్తారో చెప్పాలి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్

2



**హైదరాబాద్, (నినాదం):** కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబా సాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడిరచారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని

అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనకు
# మళ్లీ వెలుగులు
### ఎస్సీల ఆదాయం పెంచేదిశగా ప్రత్యేక చర్యలు
- దళితుడిని స్పీకర్ చేసిన ఘనత మాదే
- అమరావతికి ప్రతిష్ఠాత్మక వర్సిటీల రాక
- రెసిడెన్షియల్ స్కూళ్లల్లో మెరుగైన భోజనం
- పొన్నెకల్లులో అంబేద్కర్ జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు

2లో..



అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విదేశీ విద్యాదీవెన కోసం గతంలో రూ.467 కోట్లు ఖర్చు చేశాం. కానీ, వైకాపా హయాంలో కేవలం 437 మందికే అవకాశం కల్పించారు. ఎస్సీల ఆదాయం పెంచే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం అని వివరించారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో ఆయన పర్యటించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



**గుంటూరు,(నినాదం):** కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేద్కర్ పొందుపరిచారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ తెదేపా అని గుర్తు చేశారు. దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చాం. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారు. పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నా. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయి. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తాం.

శ్రీవారిని దర్శించుకున్న
## పవన్ సతీమణి
**కుమారుడికి ప్రాణాపాయం తప్పడంతో మొక్కులు**



**తిరుమల, (నినాదం):** ఏపీ డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వేకువ జామున శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.
2

దాణా పేరుతో 78 లక్షలు
## నొక్కేశారు
గత ప్రభుత్వ హయాంలో టిటిడిలో వ్యవస్థలు భ్రష్టు
- పశువులకు సరైన దాణా పెట్టలేదు
- టిటిడి ఇవో శ్యామల రావు ఆరోపణ


5

# పర్యావరణ విధ్వంలో కాంగ్రెస్ బిజీ

ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం–2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు– వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నా యన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు. పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు

రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వారికి 8 లక్షల ఎకరాలను తెదేపా ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిందని చంద్రబాబు తెలిపారు. అంతకుముందు గ్రామంలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్రమాల లబ్ధిదారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలి. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నాం. ప్రపంచంలో చాలా మంది తెలుగు వారు ఉన్నారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. మార్గదర్శి, బంగారు కుటు–ంబంలో అందరూ భాగస్వాములు కావాలి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చాం. ప్రైవేటు– భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పనిచేస్తున్నాం. పొన్నెకల్లులో ఇంకా 300 మందికి మరుగుదొడ్లు లేవు, 6 నెలల్లో నిర్మిస్తాం. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. ఎప్పుడూ చూడని భయంకర రాజకీయాన్ని 2019–24 మధ్య చూశానని సీఎం చంద్రబాబు అన్నారు. చివరకు తాను కూడా బయటకు రాలేని పరిస్థితి కల్పించారని ధ్వజమెత్తారు. జగన్ హెలికాప్టర్‌లో వస్తుంటే కిందనున్న చెట్లను నరికివేశారని గుర్తు చేశారు. ప్రజల అభిమానంతో తెదేపా తరఫున 94శాతం అభ్యర్థులు గెలిచారని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం తమదని చంద్రబాబు తెలిపారు. మీలో రాజధాని ఉత్సాహం కనిపిస్తుంది.. భవిష్యత్తులో మేము ఎక్కడికీ వెళ్లాల్సిన పని లేదన్న సంతోషం మీలో కనిపిస్తుంది అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది.. మనం ఇలా సంతోషంగా ఉన్నామంటే అంబేద్కర్ రాజ్యాంగమే కారణం.. నేను మీకు ఆయుధాలు ఇవ్వలేదు... ఓటు హక్కు ఇచ్చాను అని అంబేద్కర్ అన్నారు.. గత ఐదేళ్లలో ఆనందంగా ఉన్నారా అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. ఇక, రాజధానిని స్మశానం అన్నారు.. ఈ రోజు స్వేచ్ఛా వాతావరణంలో మాట్లాడుకుంటున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2019 నుంచి 2024 వరకూ భయంకరమైన వాతావరణం ఉంది.. నా జీవితంలో అలాంటిది ఎప్పుడూ చూడలేదు.. నేనుకూడా బయటకు రాలేని పరిస్థితి ఉండేదన్నారు.. హెలికాప్టర్ లో వస్తే కింద ఉన్న చెట్లను నరికేశారు.. ఎన్నికలలో నిలబెట్టిన వారిలో 94 శాతం మంది గెలిపించారు.. పేదలకు అండగా ఉంటాను, సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పాను..

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తున్నాం.. కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటు–ందన్నారు. అలాగే, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది.. ఎన్టీఆర్ కు అంబేద్కర్ అంటే అమితమైన గౌరవం ఉండేదని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చారు అని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నేను అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఒక కుటుంబాన్ని కలిశాను.. చిన్న రేకుల ఇంట్లో ఉంటు–న్నారు.. ఒకతను కార్పెంటర్, మరొకరు మెకానిక్ గా పని చేస్తున్నారు.. ఆ ఇంట్లో 10 మంది ఉన్నారు.. క్షేత్రస్థాయిలో చూస్తేనే వాస్తవ పరిస్థితి అర్థమవుతుంది.. అందులో నుంచి పుట్టిన ఆలోచనే పీ–4 కార్యక్రమం అన్నారు. ఇక, ప్రతినెలా మీటింగులు పెట్టాం.. గ్రామంలో ఎక్కడా దళితులపై దాడులు జరగకూడదని ఆదేశించాను.. ఇప్పుడు ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రావడం లేదు.. భవిష్యత్తులో ఎస్సీల పిల్లలందరూ చదువుకునేలా చూస్తాం.. రత్నలత తండ్రి ఎంత ఆనందంగా ఉన్నారో చూశాం.. కూతురు విదేశంలో ఉద్యోగం చేస్తున్నదుకు సంతోషంగా ఉందన్నారని చంద్రబాబు తెలిపారు.

# అంబేద్కర్ ఆలోచనా విధానాలే దేశానికి శ్రీరామరక్ష

అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా ఇవ్వరని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీఆర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రాల ఏర్పాటు–కు అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మందబలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చా రన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నామంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు. అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమని, దళిత బిడ్డ కాబట్టి దళిత జాతికి మాత్రమే నాయకుడు అన్నట్టుగా కొందరు ఆయనను తక్కువ చేసే ప్రయత్నం చేస్తారు. కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వారితోపాటు– కొట్లాడిన వేలాది లక్షలాది మంది ఎలాగైతే కీలకపాత్ర పోషించారో, స్వాతంత్ర్యానంతరం ఆధునిక భారతావనికి అంబేద్కర్ పునాది వేసిన అద్భుతమైన నాయకుడు అంబేద్కర్. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు చిన్న చిన్న రాష్ట్రాలు ఉండేవి. ఎన్ని భాషలు, మతాలు, కులాలు, ఉపకులాలు, సంస్కృతులు ఉండేవి. నలుగురు కలిసిఉండటం కష్టం. ఇన్ని వైవిధ్యాలున్న ఈ దేశాన్ని శాశ్వతంగా సుదీర్ఘ కాలం కలిసిఉండాలంటే ఏం చేయాలని అంబేద్కర్, డాక్టర్ ఫజల్ అలీ వంటి మేధావులు ఆలోచించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆలోచన చేశారు. ఆ సమయంలోనే ఒక రాష్ట్రంలో ఒక భాష ఉండాలనేది మంచి ఆలోచనే, కానీ కచ్చితంగా ఒక భాషకు ఒక రాష్ట్రం ఉండాలనడం తప్పు. ఒక భాషకు నాలుగైదు రాష్ట్రాలు ఉండొచ్చు. పరిపాలనా సౌలభ్యం చిన్న రాష్ట్రాలు ఉంటే తప్పులేదని ఆలోచన చేసిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. నాడు అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే మనం పాటిస్తున్నాం. 78 ఏండ్ల తర్వాత కూడా రాజ్యాంగమే మనలను కాపాడుతున్నది. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అన్నారు. అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం బోధించు, సమీకరించు, పోరాడు అనే తత్వాన్ని అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టిందే కేసీఆర్. పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచి లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, వారికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు– ఆవశ్యకతను బోధిస్తూ, వివరిస్తూ, తెలంగాణకు అన్యాయం జరిగితే పోరాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆధారంగా రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్. అలా సాధించుకున్న రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యక్రమాలు అమలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వంలో వేలాది మంది పిల్లలను అమెరికా పంపించాం, లక్షలాది పిల్లలను పటిష్టమైన పునాదివేశాం. 1022 పాఠశాలలు పెట్టి, ఒక్కో విద్యార్థిపై నెలకు రూ.10 వేలు, సంవత్సరానికి లక్షా 25 వేలు ఖర్చుపెట్టి ప్రపంచంతో పోటీ– పడేలా తయారుచేసి అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్. గురుకులాలు మాత్రమే కాదు, పదేండ్ల కాలంలో 7 వేల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు ఇచ్చి విదేశీ విద్య అభ్యసించడానికి తెలంగాణ నుంచి పంపించాం. రాజకీయాల్లో అప్పుడప్పుడు ఓడుతాం.. గెలుస్తాం. అవన్నీ ఒక విషయం కాదు. కానీ కేసీఆర్ లాంటి సాహసి, స్వాప్నికుడు, దమ్మున్న నాయుడు మాత్రమే దళితబంధులాంటి కార్యక్రమాన్ని ఆలోచన చేయగలుగుతాడు.

## కంచెగచ్చిబౌలి భూముల వివాదం

16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వ భూములేనని ఆ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. ఈ భూముల్లోనే సెంట్రల్ యూనివర్శిటీ–, మరికొన్ని ఇనిస్టిట్యూట్‌లు, బస్ స్టాండులు తదితర సౌకర్యాలు ఎన్నో వచ్చాయని సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం సోదాహరణగా వివరించింది. సుమారు 20 ఏళ్లకుపైగా 400 ఎకరాల స్థలం న్యాయ వివాదంలో ఉన్నందున అక్కడ చెట్లు– మొలిచి.. అటవీ ప్రాంతంగా మారిందని ఈ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం వివాదాస్పదం కావడంతో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమార్ గత రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉండి. సీనియర్ న్యాయవాదలతో చర్చించి.. ఈ అఫిడవిట్‌ను సిద్ధం చేశారు. సోమవారం దీనిని సుప్రీం కోర్టులో దాఖలు చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత జరిగింది. మరోవైపు ఉచిత పథకాల కారణంగా ప్రభుత్వ ఖజానాలో నిధులు నిండుకొన్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలిలోని దాదాపు 400 ఎకరాలు వేలం పాట నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ స్థలంలో జేసీబీల సాయంతో చెట్లను సైతం నరికివేయించింది. ఈ విషయం తెలిసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ– విద్యార్థులు ఆందోళనలు, ధర్నాలకు దిగారు. వీరి ఆందోళన తీవ్ర తరం చేయడంతో.. ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ సైతం వారికి మద్దతు ప్రకటించాయి. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ– విద్యార్థులతో పాటు– ప్రతిపక్షాలు ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు స్పందించింది. కంచ గచ్చిబౌలిలో చెట్లు– నరకవద్దంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే ఈ వ్యవహారంలో అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇంకోవైపు ఈ భూములపై రేవంత్ రెడ్డి సర్కార్ ఓ లేఖ విడుదల చేసింది.

## దేశం కోసం పోరాడిన వారిని విస్మరించిన కాంగ్రెస్

చండీఘడ్: దేశం కోసం పోరాడిన ఎందరినో కాంగ్రెస్ పట్టించుకోలేదని ప్రధాని నరేంద్రమోదీ విమర్శించారు. కేరళకు చెందిన న్యాయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు చెట్టూర్ శంకరన్ నాయర్‌ను ఉద్దేశించి ఆయన స్పందించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ ధైర్యవంతుడైన జాతీయవాది అయిన శంకరన్ నాయర్‌ను పక్కనపెట్టింది. హరియాణా, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌లోని ప్రతి బిడ్డ శంకరన్ నాయర్ గురించి తెలుసుకోవాలని మోదీ అన్నారు. హస్తం పార్టీ వారసత్వ రాజకీయాల్లోనే నిమగ్నమైపోయిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ కొందరు గొప్ప వ్యక్తులను నిర్లక్ష్యం చేసిందని వారిలో శంకర్ నాయర్ కూడా ఒకరని భాజపా నాయకుడు రాజీవ్ చంద్రశేఖర్ పోస్ట్ పెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజా స్పందన వచ్చింది. 1919 జలియన్ వాలాబాగ్ ఊచకోత తర్వాత వైస్రాయ్ కార్యనిర్వాహక మండలికి నాయర్ రాజీనామా చేశారు. ఇదే అంశంపై ఇదివరకు సినీ నటుడు అక్షయ్ కుమార్ స్పందించారు. రాజకీయ నాయకులు 'కేసరి 2' ని ఉద్దేశించి చేసే కామెంట్స్ గురించి తాను మాట్లాడాలనుకోవడం లేదన్నారు. నేను చరిత్రకారుడిని కాదు. నటుడిని మాత్రమే. ఈ సినిమాపై ఎవరెవరో చెప్పే మాటలు వినాలనుకోవడం లేదు. మేము గొప్ప సినిమాను ప్రజలకు అందించాలనుకుంటున్నాం. అలాగే ఈ చిత్రాన్ని పుస్తకం ఆధారంగా తెరకెక్కించాం. జలియన్ వాలాబాగ్‌పై ఎన్నో కథలు విన్నాం. అన్ని విషయాల గురించి తెలుసుకున్న తర్వాతే దీన్ని రూపొందించాం. మా తాతయ్య ఈ ఊచకోతకు ప్రత్యక్ష సాక్షి. ఆయన చిన్నప్పటినుంచి దీని గురించి నాకు ఎన్నో కథలు చెప్పారు. అందుకే ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకమైనది.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

గ్రూప్– ఈలో మెరుగైన స్థితిలో ఉన్న కులాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ విధంగా మొత్తం 15 శాతం రిజర్వేషన్లను వర్గీకరించిన రూపంలోనే కొనసాగించనున్నారు. ఈ వర్గీకరణ సామాజిక న్యాయానికి, సమతా స్థాపనకు దోహదపడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన పోరాటానికి నేడు చట్టబద్ధత లభించింది. ఇది బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడంలో ముఖ్యమైన అడుగని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో పేదలకు మెరుగైన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే, ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజాహిత పథకాలపై ఆయన వివరించారు. యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రైతులు, రైతు కూలీలకు ఎకరాకు రూ.12 వేలు ఆర్థిక భరోసాగా అందిస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించామని, భూమిపై హక్కుల కోసం భూభారతి పథకానికి శ్రీకారం చుట్టామని వివరించారు. ఈ నిర్ణయాలు తెలంగాణలోని ఎస్సీ వర్గాలకు సామాజిక, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రగతిపథంలో ముందడుగు వేయడం అని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోటిమంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

అనంతరం పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేశారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటుచేసిన సభలో మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 2023 ఏప్రిల్ 14 పూర్తయిన సందర్భంగా మంచిర్యాలలో నిర్వహించిన నిర్వహించిన బహిరంగ సభ సక్సెస్ అయిందని పేర్కొన్నారు. ఈ సభ ద్వారానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగిందని పేర్కొన్నారు.మధిర ఎంత ఇష్టమే. మంచిర్యాల నియోజక వర్గం అంతే ఇష్టం అని పేర్కొన్నారు ప్రేమ్ సాగర్ రావుకు నాకు విడదీయరాని బంధం ఉందన్నారు. మంచిర్యాలకు 1000 నుంచి 1200 కోట్లు అభివృద్ధి పనులకు నిదులు కేటాయించామని ఇది ఆరంభం మాత్రమే అని పేర్కొన్నారు.

**ప్రగతి బాట..**

గత ప్రభుత్వం మాతా శిశు ఆసుపత్రి ముంపుకు గురవుతుందని చెప్పిన వినకుండా ఆసుపత్రి నిర్మించారని పేర్కొన్నారు. మాట ఇచ్చిన ప్రకారం జిల్లా కేంద్రం నడి ఒడ్డున రూ. 300 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. రూ. 260 కోట్లతో రాళ్ల వాగు కరకట్ట నిర్మాణానికి శంకు స్థాపన చేశామని పేర్కొన్నారు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ మొదలు పెట్టి నీళ్లు పారిస్తామని పేర్కొన్నారు. మళ్లీ మంచిర్యాలకు వచ్చి మరిన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తానని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని పేర్కొన్నారు. గిరిజన రైతుల కోసం ఇందిర గిరి వికాసం పథకం ప్రారంబించామని పేర్కొన్నారు. మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం, 500 గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి, 56 వేల ఉద్యోగాలు, రైతులకు బోనస్, అందిస్తున్నామని పేర్కొన్నారు.

**ప్రజల సంక్షేమ ముఖ్యం...**

ప్రజా సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు.దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షలు అందిస్తున్నామని పేర్కొన్నారు. పేద ప్రజల వైద్యానికి ఆర్థిక భరోసా అందించేందుకు రూ.5 లక్షల పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం జరిగిందని పేర్కొన్నారు. యువతకు భారీగా స్వయం ఉపాది అవకాశాలు కల్పంచేందుకు రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తులను స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. ఎండ , వేడిమి లెక్కచేయకుండా సభకు హాజరు కావడంతో సభ సక్సెస్ అయింది.

**మంత్రి పదవిపై హాట్ కామెంట్స్- ఎమ్మెల్యే, ప్రేమ్ సాగర్ రావు**

మంచిర్యాలలో నిర్వహించిన సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు వేదికపై ఉండగానే ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు హాట్ కామెంట్స్ చేశారు. కష్ట కాలంలో పార్టీకి అండగా ఉన్నానని పేర్కొన్నారు కొత్తగా పార్టీలో చేరి వారు మంత్రి పదవీ ఎలా అడుగుతున్నారని పేర్కొన్నారు. పాదయాత్ర, ఖర్గే సభకు రాని వాళ్లు, పార్టీలు తిరిగి వచ్చిన వారు మంత్రి పదవి అడగటం ఏంటని ప్రశ్నించారు. నాకు అన్యాయం జరిగితే భరిస్తా కానీ ఉమ్మడి జిల్లాకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. ఆదివాసీలు, దళితులకు అండగా ఉంటానని నా గొంతు కోస్తే వారికి వారి గొంతులు పోతాయని పేర్కొన్నారు. మంచిర్యాల నియోజక వర్గానికి ఉప ముఖ్యమంత్రి, మంత్రి ఎల్ల వేళాలు సహాయ సహకరాలు అందిస్తున్నారని పేర్కొన్నారు.

**పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం -మంత్రి, శ్రీధర్ బాబు**

మంచిర్యాల నియోజక వర్గ అభివృద్ధికి సహకరిస్తామని మంత్రి శ్రీదర్ బాబు పేర్కొన్నారు నియోజక అభివృద్ధికి రూ.760 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా యువత కోసం పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. పార్టీ అధికారంలో వచ్చిన ఏడాదిలోనే ప్రగతి రథంలో దూసుకెళ్తుందని పేర్కొన్నారు.

## సన్నబియ్యంతో ఊరంతా పండగ

పడడంతో ఆయన ఆ ఇల్లాలును అభినందించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది కాంగ్రెస్ సర్కార్. రేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కూడా కాంగ్రెస్ హామీ అమల్లోకి వచ్చింది. ఇచ్చిన హామీ మేరకు ఉగాది కానుకగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదలుపెట్టారు. ఇప్పటి వరకు రేషన్ కార్డుదారులకు వస్తున్న దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యాన్ని పేదలకు పంపిణీ చేస్తోంది. ప్రతీ రేషన్‌కార్డుదారునికి ఆరు కిలోల చెప్పున్న సన్న బియ్యాన్ని ఇస్తున్నారు. రేషన్ షాపుల్లో సన్నబియ్యం రావడంతో పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గిగ్ అండ్‌ప్లాట్‌ఫామ్ వర్కర్స్‌కు రక్షణ

హైదరాబాద్ : గిగ్ అండ్‌ప్లాట్‌ఫామ్ వర్కర్స్' కు మేడే సందర్భంగా ప్రభుత్వం శుభవార్త అందించబోతోంది. వారి రక్షణకు చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు బిల్లు ముసాయిదా సిద్ధం చేయాలని కార్మిక శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించేలా బిల్లు రూపొందించాలన్నారు. గిగ్ వర్కర్ల భద్రతపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. వారికి బీమా, ఇతర హక్కులు కల్పించేలా బిల్లు ఉండాలన్నారు. బిల్లు ముసాయిదాను ఆన్‌లైన్‌లో పెట్టాలని.. ప్రజల అభిప్రాయాన్ని సేకరించాలని సీఎం ఆదేశించారు. సూచనలను తీసుకొని, వాటిని పరిశీలించి తుది ముసాయిదాను రూపొందించాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. గిగ్‌వర్కర్ల చట్టంలో కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలన్నారు.

## చెట్లను నరలేదు.. జంతువులను చంపలేదు

ప్రధాని మోడీ వ్యాఖ్యలపై స్పందించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని.. కోర్టు పరిధిలో ఉన్న ఇష్యూపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడారని నిలదీశారు. కంచ గచ్చిబౌలిలో అసలు అటవీ భూమి లేదన్నారు. కంచ గచ్చిబౌలి భూములపై బీజేపీ నేతలు తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని.. వాస్తవాలను మేం కోర్టు ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలను బద్నాం చేయకండని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ మహేష్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. హెచ్‌సియూలో ప్రధాని మోడీ ప్రారంభించిన 5 బిల్డింగులకు అనుమతులు లేవని.. మున్సిపల్, అటవీ, పర్యావరణ పర్మిషన్లు లేకుండానే లేకుండా భవనాలు నిర్మించారని అన్నారు. అలాగే.. మోడీ ఎన్నికల ర్యాలీల కోసం బీజేపీ లక్షల చెట్లను నరికేసిందని ఆరోపించారు. ఐదేండ్లలో 1.09 లక్షల చెట్లు తొలగించామని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వమే చెప్పిందని గుర్తు చేశారు. అంబానీ, అదానీల కోసం బీజేపీ వేల చెట్లను నరికేందన్నారు. చెట్లను నరకడం బీజేపీ సంస్కృతి అని.. చెట్లను నాటడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానమన్నారు. ప్రధాని మోడీ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని.. ఆయన గతం మర్చిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. తాము పర్యావరణాన్ని కాపాడుతుంటే వాళ్లు నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారని ఆరోపించారు. గ్యారంటీ–ల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.

# ఇసుక క్వారీల్లో మళ్లీ.. వసూళ్ల పర్వం షురూ



క్వారీల్లో అక్రమాలు తగ్గుముఖం పట్టగా తాజాగా వసూళ్ల పర్వం మొదలైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే క్వారీల్లో అక్రమాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రభుత్వం పోలీస్, రెవెన్యూ, మైనింగ్ అధికారులకు పర్యవేక్షించాలనే ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో గత రెండు నెలలుగా ఆయా శాఖల అధికారులు క్వారీల్లో విధుల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. కానీ ఇటీవలి కాలంలో సదరు క్వారీ నిర్వాహకులు ఇసుక లారీల నుంచి దోపిడికి పాల్పడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని తొమ్మిది ఇసుక క్వారీలలో గత వారం రోజులుగా తిరిగి అక్రమ వసూళ్లకు క్వారీ యజమానులు పాల్పడుతున్నట్లు తెలిసింది. గతంలో లోడింగ్ చార్జి పేరుతో 2500 రూపాయలు వసూలు చేసిన క్వారీ యజమానులు ప్రస్తుతం రూ. 500 లోడింగ్ చార్జి, రూ.200 జెసిబి డ్రైవర్ కు, రూ.200 కాంటా పేరుతో వసూలు చేస్తున్నట్లు డ్రైవర్లు పేర్కొంటున్నారు. దీనికి తోడు లోకల్ పేరిట లారీలను లోడ్ చేసి పంపి తమను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని. లోడింగ్ వచ్చిన లారీలు లోడింగ్ చార్జ్ ఇవ్వకుంటే రోజుల తరబడి లోడింగ్ చేయకుండా పక్కన పెడుతున్నారని, లోడింగ్ కోసం వేచి ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లోడింగ్ సమయంలో లారీలలో ఇసుకను ఎక్కువ లేదా తక్కువ పోసి కాంటాల వద్ద ఆ ఇసుకను తొలగించడానికి గాని తక్కువ ఉంటే ఇసుకను వేయడానికి అదనంగా రూ. 200 ఛార్జి తీసుకుంటున్నారని, కొన్ని క్వారీలలో ప్రైవేటు, ప్రభుత్వ కాంటాల పేరుతో దోపిడి నిర్వహిస్తున్నారని వాపోతున్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నా ప్రశ్నించేవారు లేకపోవ డంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిణలు ఉన్నాయి. అయితే అక్కడే విధుల్లో ఉండే అధికారులు సైతం పట్టించుకోవడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం పకడ్బందీగా అక్రమ ఇసుక రవాణా అరికట్టి, అక్రమాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నా అక్రమ వసూళ్లు మాత్రం ఆగడం లేదు. ఇసుక క్వారీల నిర్వాహకులు ప్రభుత్వ ఆదేశాలను బేకాతర్ చేస్తున్నా సంబంధిత అధికార యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు దారితీస్తుంది.

**రహస్యంగా అధికారుల పర్యటన...**

మండలంలోని ఆయా ఇసుక క్వారీలలో టీజీఎండిసి ఎండి, జిఎం, మైనింగ్ శాఖల అధికారులు గుట్టు చప్పుడు కాకుండా రహస్యంగా పర్యటనలు చేస్తున్నట్లు తెలిసింది. శని ఆదివారాలలో టీజీఎండిసి ఎండి, జిఎం మైనింగ్ శాఖ అధికారులు క్వారీలలో పర్యటించి మండలంలో కొత్తగా నిర్వహించే ఇసుక క్వారీల కోసం పరిశీలన చేసినట్లు సమాచారం. మండలంలో ఉన్నతాధికారుల పర్యటనలు సైతం బయటికి తెలియకుండా రహస్యంగా ఉంచడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారుల పర్యవటన వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు చర్చించుకుంటున్నారు.

**స్పందించని మైనింగ్ శాఖ అధికారి...**

ఇసుక క్వారీలలో జరుగుతున్న అక్రమ వసూళ్లపై వివరణ తెలుసుకునేందుకు మైనింగ్ అధికారిని ఫోన్‌లో సంప్రదిస్తే స్పందించడం లేదు. పలుమారు ఫోన్ చేసినా రెస్పాండ్ కావడం లేదు. కనీసం సమాధానం చెప్పేందుకు కూడా అధికారి స్పందించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి, ఎవరికి వివరణ ఇవ్వకుండా ఆ శాఖ అధికారి ప్రవర్తిస్తున్న తీరు మండలంలో చర్చనీయాంశంగా మారింది.


**IN THE COURT OF THE -HON'BLE Addl JUNIOR CIVIL JUDGE: RANGAREDDY DISTRICT: AT: HAYATHNAGAR**
**O.S.NO. 238 OF 2025**

Between;
Madhumathi Gudaboina & 2 others ...Plaintiffs
AND
The Abdullapurmet Tahasildar & Others ...Defendants
To
All concerned ...Defendants

NOTICE

Please take notice that the above named plaintiffs filed suit for declaration to declare that the plaintiffs are the sole legal heirs of the deceased LATE GUDABOINA SRINIVAS, S/o. G.RAGHURAM, he died on 30-07-2002 in respect of the open Plot i.e. All that piece and parcel of open land bearing plot No.11 admeasuring 310 Sq.Yards or equivalent to 259.18 Sq.Mtrs, in Sy.No. 765, situated at Koheda Village, & Gram Panchayath, Hayathnagar Revenue Mandal, (Presently Abdullapurmet Mandal), Ranga Reddy District, SRO Pedda Amberpet, bounded as follows:
North : 50' Wide Road,South:Plot No.12
East :33' Wide Road,West : Part of Plot No.10
Here in after called the suit scheduled property. The above suit is posted to 07-05-2025 for appearance. Any persons intend to oppose the claim of the plaintiffs are here by summoned to appear either in person or through an advocate with your defense. If any at 10:30 a.m. on the above said date before the Hon'ble court, failing which the suit will be heard & decided exparte.

(By order of the Hon'ble court)
sd
A. Ram Mohan, Advocate
Vanasthalipuram
Hyderabad -70.
Cell NO. 9849853426

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT MALKAJGIRI**

IA No.1012OF 2019
IN
OS No. 1850 OF 2016

Between:
B. Ramchandra Reddy ... Petitioner/Plaintiff
AND
V. Ranjith Kumar (Died) as per LR V. Gyana Priya ... Respondent/Defendant

To.
Smt. V. Gyana Priya, W/o. Late Ranjith Kumar, aged about 38 years, Occ: Business, R/o. Little Flower Junior College Campus, Opp: Survey of India, Uppal X Roads, Uppal, Medchal-Malkajgiri District.

Please take notice in the above IA that the petitioner/plaintiff herein has filed the above suit for recovery of money against you before this Hon'ble Court along with an IA under Order IX Rule 9 of CPC.

Therefore, you, the above respondent/defendant, hereby informed that if you have got any objection or interest should appear and file the same before the above said Hon'ble Court on 02/05/2025 at 10.30 A.M through counsel or in person failing which the matter will decided on merits.

(BY ORDER OF THE COURT)

KOTA RAMCHANDRA REDDY
Advocate
M/S. KOTA LAW ASSOCIATES
H.No. 40-254/1/1,
Raghavendra Nagar,
Moula Ali, Hyderabad -40.
Cell No. 98493 25055.

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT. AT: HAYATHNAGAR.**
**O.S.NO. 251 OF 2025.**

Between:
Vuppala Sivaleela & others ... Plaintiffs
AND
The Tahsildar Abdullapurmet At Abdullapur, Ranga Reddy District another ... Defendants
To,
All Concerned ... Defendant No.2
Please take notice that the Plaintiffs have filed the above suit against you and another, to declare them as the Legal Heirs of the deceased Late Uppala Prasad Rao alias Vuppala Prasad Rao, who died on 27-04-2016. The above suit is posted to 08-05-2025. You are hereby summoned to appear before the Hon'ble Court on 08-05-2025, at about 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

ALL THAT PIECE AND PARCEL of the open land bearing Plot No.1119, admeasuring 201.6/9 Sq.Yards or 168.8 Sq.Mtrs., in Survey No.201, Situated at Pasumamla Village, erstwhile under Hayathnagar Revenue Mandal, Presently under Abdullapurmet Mandal, Ranga Reddy District, and bounded by:
ON THE NORTH :: Plot No.1120.
ON THE SOUTH :: Plot No.1118.
ON THE EAST :: Plot No.1122.
ON THE WEST :: 33' Wide Road.

(BY ORDER OF THE COURT)

M/s.HEMANTH PRAVEEN KUMAR
Advocate
& Associates
Plot No.71,
Raghavendra Nagar,
Hayathnagar, Hyderabad
Counsel for the Plaintiffs.


## శ్రీవారిని దర్శించుకున్న పవన్ సతీమణి

దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు ఆమెకు శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆ తర్వాత అన్నా లెజినోవా అఖిలాండం వద్దకు చేరుకుని కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద తితిదే అధికారులు ఆమెకు స్వాగతం పలికారు. తమ కుమారుడు మార్క్ శంకర్ అగ్ని ప్రమాదానికి గురై స్వల్ప గాయాలతో బయట పడటంతో అన్నా లెజినోవా శ్రీవారి దర్శనానికి వచ్చారు. ఆదివారం సాయంత్రమే ఆమె తిరుమలకు చేరుకున్నారు. స్థానిక గాయత్రీ నిలయంలో ఆమె బస చేశారు. క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ.. తొలుత ఆమె శ్రీభూవరా హస్వామి ఆలయం వద్దకు చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీపద్మావతి విచారణ కేంద్రం వద్ద ఉన్న కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. అన్యమతస్థురాలు కావడంతో మొదట అతిథిగృహంలో డిక్లరేషన్‌పై సంతకం చేశారు.

**HINDUJA HOUSING FINANCE LIMITED**
హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రిందిసంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కుమరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

**రుణగ్రహీతల పేరు/చిరునామా/ఖాతా నెం.**

**AP-KRM-JGTL-A000000006 & AP/KRM/JGTL/A000000109. 1. శ్రీ మహేష్ కూతురు, 2. శ్రీమతి చంద్రకళ కూతురు,** ఇం.నెం. 6-2-184, హనుమాన్‌వాడ, జగిత్యాల, నాయుడు హాస్పిటల్, అర్బన్, జగిత్యాల, తెలంగాణ, ఇండియా-505327. **స్వాధీనతా తేది: 11.04.2025**

**డిమాండ్ నోటీసు తేది & మొత్తం: 31.12.2024 & రూ. 7,93,659/-**

ఆస్తి షెడ్యూల్: రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా జగిత్యాల అధికార పరిధి, జగిత్యాల మున్సిపాలిటీ పరిధి క్రింద, హనుమాన్‌వాడ ప్రాంతం, జగిత్యాల టౌన్ మరియు మం॥ వద్ద జతపరచబడిన స్కెచ్ మ్యాప్‌లో ఎరుపు రంగులో పూర్తిగా వివరించబడింది. ఏరియా వివరములు- ప్లింత్ ఏరియా (ఆర్‌సిసి) ఆర్‌సిసి రూఫ్ 210.33 చ॥అ॥లు, 23.37 చ॥గ॥లు, 19.54 చ॥మీ॥లు, ఖాళీ ఏరియా, మొత్తం ఏరియా-23.37 చ॥గ॥లు, 19.54 చ॥మీ॥లు గల ఆర్.సి.సి. షాప్ ఇం.నెం. 6-2-182/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కె. గంగవ్వ ఇల్లు (ఇం.నెం. 6-2-182), పడమర: రోడ్డు, ఉత్తరం: ఉమ్మడి మార్గం తరువాత పోచాలు ఇల్లు (ఇం.నెం. 6-2-181), దక్షిణం: కె చంద్రయ్య ఖాళీ స్థలం.

[...]

కూడిన భూమి మరియు నివాస ఆర్.సి.సి. భవనము 6-230/బి (పాతది), కొత్త డోర్ నెం. 6-230/బి/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 20 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ఎండి ఇబ్రహీం ఖాళీ స్థలం, ఉత్తరం: కుమార్ ఖాళీ స్థలం, దక్షిణం: ఎస్ నరేష్ కుమార్ ఖాళీ స్థలం.

ఈ ఆస్తితో వ్యవహరించరాదని ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా పైన తెలిపిన డిమాండ్ మొత్తానికి మరియు దానిమీద తదుపరి వడ్డీకి హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు/హామీదారు/లులను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సం/- అధీకృత అధికారి
ప్రదేశం: తెలంగాణ, తేది: 15.04.2025, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**కొడంగల్, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్):** కొడంగల్ మండలం లోని రావులపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ కూడలిలో నీలిరంగు జెండాలు చుట్టి,మహిళలు, యువకులు నీలి కండువాలు కప్పుకుని మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు హన్మంతు, సాయిలు,రాజు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

**Unity Small Finance Bank Limited**
కార్పొరేట్ కార్యాలయం: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, శాంతాక్రజ్ (ఈ), ముంబాయి - 400098

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)/9(1) క్రింద 30/15 రోజుల అమ్మకం గురించి ప్రజానీకానికి నోటీస్**

యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ సెంట్రం ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌తో అమలు చేయబడిన బిజినెస్ ట్రాన్స్‌ఫర్ అగ్రిమెంట్ తేది: 26.10.2021 ప్రకారం దిగువ తెలిపిన రుణగ్రహీత యొక్క అసైనీ మరియు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా ఉన్నారు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకందారు బకాయిలను రాబట్టుకునేందుకు "ఆన్‌లైన్ ఇ-వేలం" ద్వారా దిగువ తెలిపిన ఆస్తిని విక్రయిస్తారని సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయుచున్నారు. దిగువ తెలిపిన ఇతర నిబంధనలతోపాటుగా ఈ ఆస్తి "ఎక్కడ ఎలావుందో అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఎటువంటి రికోర్స్‌లేని" ప్రాతిపదికపై ఖచ్చితంగా విక్రయించబడును.

| రుణగ్రహీతల పేరు/ రుణం వివరాలు | రిజర్వు ధర/ బయానా/ వేలం తేది/ బయానా తేది |
|---|---|
| రుణగ్రహీత పేరు:- అమ్జాద్ బ్యాగ్స్ టైలరింగ్ & సేల్స్, శ్రీ. మహమ్మద్ అమ్జాద్ అలీ, మహబూబ్ యాస్మిన్ కౌసర్ రుణ ఖాతా నెం. CFSLHYDLOAN000005001323 డిమాండ్ నోటీసు తేదీ/మొత్తం: 06-07-2022/రూ. 2641665.24/- | రిజర్వ్ ధర రూ. 14,40,000/- బయానా డిపాజిట్ రూ. 1,44,000/- వేలం తేదీ: 30.04.2025 బయానా తేదీ: 28.04.2025 |

ఆస్తి వివరణ:- రిజిస్టర్డ్ జిల్లా: రంగారెడ్డి జిల్లా, సబ్ జిల్లా: షామీర్‌పేట్, యాద్గరపల్లి గ్రామ పంచాయతీ క్రింద రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, యాద్గర్‌పల్లి తూర్పు గ్రామము వద్ద ఉన్న 110.0 చ.గ.లు లేదా 91.96 చ.మీ.ల విస్తీర్ణం గల గ్రామకంతం ఖాళీ ప్రదేశం యావదాస్తి. సరిహద్దులు: సేల్ డీడ్ ప్రకారం సరిహద్దులు: ఉత్తరం: పి. రాములు ఓపెన్ ప్లాట్, దక్షిణం: కృష్ణ ఓపెన్ ప్లాట్, తూర్పు: రోడ్డు, పశ్చిమం: పి. కుమార్ ఓపెన్ ప్లాట్.

| | |
|---|---|
| రుణగ్రహీత పేరు:- సవితా ట్రేడర్స్, యోగేష్ కుమార్ చందక్ 3. ప్రభావతి చందక్ 4. ఆయుర్ధ్వ ఆర్గానిక్స్ ఎల్ఎల్‌పి, 5. ప్రీతి చందక్ 6. పూజా బజాజ్ 7. గోపాల్ చందక్. రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005011122. రుణ నోటీసు తేదీ/మొత్తం: 05-02-2024/రూ. 16920866.99/- | రిజర్వ్ ధర రూ. 1,60,00,000/- బయానా డిపాజిట్ రూ. 16,00,000/- వేలం తేదీ: 30.04.2025 బయానా తేదీ: 28.04.2025 |

ఆస్తి వివరణ:- తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, ప్రస్తుత బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ క్రింద గంధంగూడ గ్రామం వద్ద సర్వే [...]

# షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో
# అంబేద్కర్ జయంతి





### • అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించిన మంత్రి కొండా సురేఖ, ఎంపి, ఎమ్మెల్యేలు

**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** సమసమాజ స్వాప్నికుడు భారతరత్న డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలోని కాశిబుగ్గ జంక్షన్ వద్ద రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ లతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడతూ సమానత్వానికి శిల్పి, రాజ్యాంగానికి నేత, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆయన ఆలోచనలు, ఉద్యమాలు ఇప్పటికీ మార్గదర్శకమేనని అన్నారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం మనందరికీ స్ఫూర్తి దాయకమని, నేటి యువత ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ ల కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాలకు చెందిన జిల్లా ఉన్నతాధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా హనుమకొండ లో జరిగిన కార్యక్రమంలో ఎంపి డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే లు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య తదితరులు పాల్గొన్నారు.

## యదాద్రికి ఎస్‌బీఐ చైర్మన్ చేతుల మీదుగా ఎలక్ట్రిక్ వాహనాల విరాళం







**యాదాద్రి, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్):** భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ) చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి సోమవారం యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించి, బ్యాంకు యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధుల నుండి రెండు ఎలక్ట్రిక్ వాహనాలను విరాళంగా అందజేశారు. ఈ వాహనాలు ఆలయ ప్రాంగణంలో సీనియర్ సిటిజన్లు, మహిళలు మరియు దివ్యాంగుల సౌకర్యార్థం ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చల్లా శ్రీనివాసులు శెట్టి మాట్లాడుతూ, సమాజంలోని అన్ని వర్గాల వారికి సహాయం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ వాహనాలను అందజేయడం జరిగిందని అన్నారు. ఎస్‌బీఐ ఎల్లప్పుడూ సామాజిక బాధ్యతతో కూడిన కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తుందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగానే ఈ ఎలక్ట్రిక్ వాహనాలను విరాళంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇది భక్తులకు మరింత మెరుగైన అనుభవాన్ని అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ. భాస్కర రావు ఎస్‌బీఐకి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వాహనాలు ఆలయానికి వచ్చే వృద్ధులు, మహిళలు మరియు వికలాంగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన అన్నారు. ఎస్‌బీఐ చేస్తున్న ఈ సహాయం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు మరియు ఎస్‌బీఐ సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**• మంత్రి కొండా సురేఖ**



**వరంగల్ బ్యూరో (నినాదం):** అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ, సివిల్ డిఫెన్స్ విభాగం ఈ నెల 14 నుండి 20 వరకు నిర్వహించనున్న అగ్ని మాపక వారోత్సవాల నేపథ్యంలో వరంగల్ జిల్లా ఆధ్వర్యం లో రూపొందించిన వాల్‌పోస్టర్లు, కరపత్రాలను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... "అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. వేసవి కాలం నేపథ్యం లో అగ్ని ప్రమాదాలు సంబంధించే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఇందుకు సంబంధించి అగ్నిమాపక విభాగం వారు రూపొందించిన కరపత్రాలు గోడపత్రాల ద్వారా ప్రజలు అవగాహన పొంది ప్రమాదాలు సంభవించకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు ప్రవీణ్ కుమార్, భోగి సువర్ణ సురేష్, దిడ్డి కుమారస్వామి, డిఎఫ్ఓ కే వి సతీష్ కుమార్, ఎస్ఎఫ్ఓ రాజేశ్వర్ రావు, జమేధార్ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విరిగిన చెట్టు.. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు..

**• పట్టించుకోని అధికారులు**



**కోదాడ,ఏప్రిల్ 14 (నినాదం న్యూస్):** అకాల వర్షం, ఈదురు గాలులతో వర్షం బీభత్సం సృష్టించింది. ఆదివారం సాయంత్రం వీచిన భయంకరమైన గాలులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేసాయి. గాలుల తీవ్రతకు కొన్నిచోట్ల ఇంటిపై కప్పులు కూడా ఎగిరిపడ్డాయి. కోదాడ నుండి అనంతగిరి మండల కేంద్రానికి వెళ్లే రహదారి మార్గమధ్యంలో లింగమంతుల స్వామి దేవాలయం వద్ద చెట్టు విరిగిపడింది. విరిగిన చెట్టు రహదారికి మధ్యలో పడటంతో కోదాడ నుండి అనంతగిరి అనంతగిరి నుండి కోదాడకు వచ్చే వాహనదారులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. సోమవారం రాత్రి కూడా వాహనదారులకు చెట్టు కనపడక కిందపడిన ఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి అడ్డంగా ఉన్న చెట్టును తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.



# అంబేడ్కర్ ఆశయాలరకు తూట్లు !

సంపాదకీయం

అంబేడ్కర్ ఆశయాలను పాటించడం.. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను అమలు చేయడం అన్నది పైకి కనిపిస్తున్న ముసుగు మాత్రమే. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్య కాలంలో మన నాయకులంతా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇప్పుడు రాజకీయ పార్టీలకు, నాయకులకు ఆయన పేరును జపించడం నిత్యకృత్యం కావడం వెనక ఓటుబ్యాంక్ రాజకీయం తప్ప మరోటి లేదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన అంబేడ్కర్ పేరు చెప్పుకుని అణగారిన వర్గాలను బుట్టలో వేసుకోవడం అన్న కళలో మన నాయకులు ఆరితేరారు. ఆయనకు భారీ విగ్రహాలు పెట్టి దండలు వేసి చేతులు దులుపు కుంటున్నారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కామన్న భావన రాకుండా నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా అన్ని రాజకీయ పార్టీలు అణగారిన వర్గాల ఓట్లకోసం అంబేడ్కర్ పేరును వాడుకుంటున్నారు. నిజంగానే మనం అంబేడ్కర్ మహానుభావుడి ఆశయాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామా లేదా అన్నది నేతలతో పాటు దళితులు కూడా ఆలోచన చేయాలి. ఎన్ని దళిత వాడలను పురుద్ధరించారో.. ఎందరికి చదువు, ఉద్యోగాలు కల్పించారో ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంబేడ్కర్ ఆశించిన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడంలో రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాలు గుర్తించాలి. దళితులంతా ఒక్కటే అన్న పట్టుదలతో సాగితే రాజకీయాల్లో పట్టు సాధించగలమని దళితులు గుర్తించాలి. అంతరాలు లేని సమాజం నిర్మించేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాజకీయ నాయకులే కులాల కుంపట్లు సృష్టించి దేశంలో అసమనాతలను పెంచి పోషిస్తున్నారు. దీంతో కుల వ్యవస్థ మరింత బలంగా వేళ్లూనుకుని సమాజాన్ని అతలాకుతలం చేస్తోంది. దళిత జనోద్ధరణలో అన్ని పార్టీలది ఒకటే విధానంగా ఉంది. నేటికీ దళితుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు లేవు. వారిని ఓటుబ్యాంక్‌గా చూస్తున్నారు తప్ప తమలో ఒకరిగా చూడడం లేదు. దీనికితోడు దళితుల్లో ఉపకులాల ద్వారా వారి ఐక్యతను దెబ్బతీస్తున్నారు. అలాగే మాల, మాదిగ అంటూ దళితులే రోడ్డెక్కేలా చేస్తున్నారు. దీని ఆధారంగా ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్న ఆయా పార్టీల పన్నాగాలను దళితులు గుర్తించడం లేదు. ఏటా అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహాలకు దండలేయడం...కొత్తగా విగ్రహాలు పెట్టడం వరకే ప్రభుత్వాలు బాధ్యత వహిస్తున్నాయి. భారీ విగ్రహాలను పెట్టి దళితజనోద్ధరణ అంటూ కాలం గడిపేస్తున్నారు. నేతలు కూడా అంబేడ్కర్ విగ్రహాలను పెట్టాలన్న డిమాండ్ తీసుకుని వచ్చి వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ రకంగా వారిని ఎప్పటికప్పుడు మోసం చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుం టున్నారే తప్ప వారిని తోటి మానవులుగా రాజకీయ నాయకులు భావించడం లేదు. వారికి సమాజంలో గౌరవం దక్కేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. గ్రామాల్లో ప్రజలమధ్య వైషమ్యాలు లేకున్నా నాయకుల ఆలోచనలో అవి ఉన్నాయనడానికి మన నాయకుల తీరే నిదర్శనం. ప్రతి ఎన్నికల్లో అది బాగా కనిపిస్తోంది. ప్రధాని మోడీ అయితే అంబేడ్కర్ పేరు ఉచ్చరించ కుండా ఉండలేకపోతున్నారు. ఆయనకు మేమిచ్చిన గౌరవం మరెవరూ ఇవ్వలేదంటున్నారు. కానీ ఈనాడు నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్న వారంతా ఉన్నత కులాలు వారే. వారు ఏనాడు దళితులను ఉన్నతికి తీసకుని వచ్చేందుకు ప్రయత్నించడం లేదు. రాష్ట్రపతిని చేయడం దళిత ఉద్ధరణ అనుకుంటారు. పాలనా పగ్గాలు వారి చేతుల్లో లేకుండా ఉత్సవ విగ్రహాలుగానే వారిని చూస్తున్నారు. దేశంలో పరిస్థితులు చూస్తుంటే అంబేడ్కర్, పూలేలు ఎదుర్కొన్న వర్ణవివక్ష, కులవివక్ష జాడ్యాలు ఇంకా సమిసి పోయాయని చెప్పగలమా ? అంటే చెప్పలేం. ఇంతగా విద్య అందుబాటులోకి వచ్చినా ఇంకా వారు అణగారిన వర్గాలు గానే మిగిలిపోతున్నారు. ఒకటి రెండు పదవులు వారి మొహాన పడేసి దళితజన ఉద్ధరణ జరిగిందన్న ప్రచారం చేసుకుంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే అవుతుంది. దళితబందు, పెన్షన్లు వంటివి ఇచ్చి ఆహా.. ఓహో అంటూ కాలం గడుపు తున్నారు. దళిత ఉద్ధరణ గురించి గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ జగ్జీవన్ రామ్‌కు ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చినా అడ్డుకున్న చరిత్రను మరచిపోలేం.. అందుకే దళితనేతను పాలనకు దగ్గరగా చేసిన చరిత్రను చూడడం లేదు. దళితులను సిఎం చేస్తానన్న కెసిఆర్ సైతం వారిని ఓటుబ్యాంక్ కోసం మభ్యపెట్టారు. తొలి దళిత ముఖ్యమంత్రి అంటూ ఊదరగొట్టి తెలంగాణ సమాజాన్ని మోసం చేసి, పదేళ్ల పాటు ఆయనే సిఎంగా కొనసాగారు. దళితబంధు పేరుతో అక్రమాలకు తెరతీసారు. రాజకీయ నాయకులు ఎలాగూ మంచి చేయరు. కనీసం ప్రజలుగా మనమంతా ఆ మహనీయుడికి నివాళి అర్పించేందుకు ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రయత్నం చేయాలి.అంటరాని కులాలు ఆర్థికంగా బలపడనిదే, రాజకీయాధికారం పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారం దొరకదని అంబేడ్కర్ ఆనాడే ప్రకటించారు. వారికి రాజ్యాధికారం వస్తే తప్ప ఈ అంటరానితనం, చిన్నచూపు చూడడం వేరుగా చూడడం వంటి సమస్యలు సమిసిపోతాయని భావించాడు. భారత జాతీయ కాంగ్రెస్ నడిపే జాతీయోద్యమంలో అంటరానితన నిర్మూలన కోసం గాంధీ కృషి చేస్తూ ఉంటే ఆ కృషికి కాంగ్రెస్ సభ్యులనుండి పూర్తిస్థాయిలో మద్దతు లభించనేలేదు. గాంధీజి వర్ణ వ్యవస్థను భారత సమాజం ప్రత్యేక లక్షణమని, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీలేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని సమర్థించాడు. ఆనాడే అంబేడ్కర్‌ను ప్రధాని చేయాలన్న ఆలోచనకూడా గాంధీజీకి రాలేదు. ఇప్పటికైనా దళితులు ఐక్యత ప్రదర్శించాలి. అంబేడ్కర్ పేరుతో చేసే రాజకీయాలను దునుమాడాలి. ఎన్నికల్లో ఐక్యత చాటాలి. తమను రాజకీయంగా వాడుకుంటున్న నేతల నిజస్వారూపాలను గుర్తించాలి. అప్పుడే అంబేడ్కర్ మహాశయుడి ఆశయాలను సాధించగలం. కులరహిత సమాజం సాధించగలం.

# సంప్రదాయ కళలను సజీవంగా ఉంచాలి




ప్రపంచ వ్యాప్తంగా కళలను, కళాకారులను గౌరవించడానికి, ప్రజల్లో కళల పట్ల అవగాహన పెంపొందించడానికి ప్రతి ఏటా ఏప్రిల్ 15వ తేదీన ప్రపంచ కళా దినోత్సవం జరుపుకుంటారు. యునెస్కోకు అనుబంధంగా ఉన్న అంతర్జాతీయ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ 2012లో ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది. ఈ తేదీ ఎంపికకు ఓ ప్రత్యేకత ఉంది. ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త, కళాకారుడు, ఆవిష్కర్త అయిన లియనార్డో డావించీ జన్మదినం ఇదే. కళ అనేది మానవుడి అంతః ప్రేరణకు ప్రతిరూపం. భావోద్వేగాలను, ఆలోచనలను, విశ్వదృష్టిని వ్యక్తీకరించడానికి ఇది ఓ అద్భుతమైన మాధ్యమం. ప్రతి చలనానికి, ప్రతి సాంస్కృతిక వికాసానికి కళలు మూల స్థంభాలుగా నిలుస్తాయి. చిత్రలేఖనం, కవిత్వం, శిల్పకళ, సంగీతం, నాట్యం, నాటకాలు, సినిమాలు, సాహిత్యం వంటి అనేక రూపాల్లో కళ మన జీవితంలో చొప్పించబడి ఉంది. ఈ దినోత్సవాన్ని జరపడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కళాకారుల కృషిని గుర్తించడం, ప్రజల్లో కళల పట్ల గౌరవాన్ని పెంపొందించడం, యువతలో సృజనాత్మకతను ఉత్తేజితం చేయడం లక్ష్యాలుగా ఉన్నాయి. కళలు శాంతి, సహనాన్ని, సామరస్యాన్ని పెంపొందించగలవని సందేశాన్ని ఈ సందర్భంగా ప్రపంచానికి అందిస్తున్నారు. ఈ సందర్భంగా వివిధ దేశాల్లో కళా ప్రదర్శనలు, సదస్సులు, వర్క్‌షాప్‌లు, లైవ్ ఆర్ట్ డెమోస్, స్కూల్ కళా పోటీలు, పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్టులు నిర్వహించ బడతాయి. ఈ కార్యకమాల ద్వారా కళను సాధారణ ప్రజలకి చేరువ చేస్తారు. అంతేకాక, సామాజిక సమస్యలపై కళల ద్వారా చర్చ జరగడం ద్వారా కళల సామాజిక బాధ్యతను కూడా చాటుతారు. భారతదేశం కళలకు అనాదిగా కాణాచి. ఇక్కడి ప్రతి రాష్ట్రానికి, ప్రతి ప్రాంతానికి ప్రత్యేక కళా సంప్రదాయాలు ఉన్నాయి. భరతనాట్యం, కథక్, కూచిపూడి, మోహినియాటం వంటి నాట్యకళలు, మధుబనీ, కలమ్కారి, వార్లీ, చిరియల్ చిత్ర కళలు; అజంతా–ఎలోరా లాంటి శిల్పకళా ధృశ్యాలు — ఇవన్నీ భారత సాంస్కృతిక సంపదకు నిదర్శనాలు. ఇటువంటి రోజుల్లో మన సంప్రదాయ కళలను సజీవంగా ఉంచడం అత్యవసరం. డిజిటల్ యుగంలో కొత్త కళా రూపాలు వెలుగులోకి వస్తున్నాయి. డిజిటల్ పెయింటింగ్స్, 3డి ఆర్ట్, వీడియో ఆర్ట్, కంఫెపోరరీ డాన్స్ వంటి రూపాల్లో నేటి యువత కళలను వ్యక్తీకరిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా వారి ప్రతిభ ప్రపంచం దృష్టికి వస్తోంది. అయితే, ఆధునికతను అంగీకరిస్తూనే సంప్రదాయ కళలను గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉంది. సంక్షిప్తంగా చెప్పాలంటే, ప్రపంచ కళా దినోత్సవం ఒక అవకాశం — మనలోని సృజనాత్మకతను పునరావిష్కరించుకునే, కళల పట్ల గౌరవాన్ని వ్యక్తీకరించే, కళల ద్వారా మానవత్వాన్ని వృద్ధి చేసే అవకాశం. ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో కళను అనుభవించాలి, కళాకారులను ప్రోత్సహించాలి. అదే ఈ దినోత్సవానికి నిగూఢమైన అర్థం.

**రామ కిష్టయ్య సంగన భట్ల.... 9440595494**

# రాజ్యాంగ రచనతో బృహత్తర కార్యక్రమం

## అంబేడ్కర్ పుస్తకాలు నేటికీ ప్రామాణికం - ప్రధాని కాకుండా అడ్డుకున్నదెవరు?

రాజ్యంగ పరిషత్తు సభ్యుడిగా, మంత్రివర్గ సభ్యుడిగా అంబేడ్కర్ చేసిన కృషి అనన్య సామాన్యమైనది. ఆయన రాజ్యంగ భారాన్నంతా ఒక్కడే తన భుజస్కంధాలపై మోసాడు. రాజ్యాంగ పరిషత్తు సభ్యుడుగా అంబేద్కర్ విశేషంగా శ్రమించి రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం. నాటి కేంద్రమంత్రి టి.టి కృష్ణమాచారి ఒకమారు రాజ్యాంగ పరిషత్తులో మాట్లాడుతూ 'రాజ్యాంగ రచనా సంఘంలో నియమితులైన ఏడుగురిలో ఒకరు రాజీనామా చేశారు. మరొకరు మరణించారు. వేరొకరు అమెరికాలో వుండి పోయారు. ఇంకొకరు రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులయ్యారు. ఉన్న ఒక్కరిద్దరు ఢల్లీకి దూరంగా ఉన్నారు. అందువల్ల భారత రాజ్యాంగ రచనా భారమంతా డా.అంబేద్కర్ మోయవలసి వచ్చింది. రాజ్యాంగ రచన అత్యంత ప్రామాణికంగా వుంటుందనటంలో ఏలాంటి సందేహం లేదన్నాడు. కేంద్ర మంత్రిమండలిలో న్యాయశాఖ మంత్రిగా వుండి 1951 అక్టోబరులో మంత్రి పదవికి రాజీనామా చేశాడు. ముఖ్యంగా సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుడుతూ అంబేద్కర్ పెక్కు గ్రంథాలు వ్రాశాడు. 'ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ', 'ప్రొవిన్షియల్ డీ సెంట్రలైజేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటీష్ ఇండియా', 'ది బుద్ధా అండ్ కార్ల్ మార్క్స్', 'ది బుద్ధా అండ్ హిజ్ ధర్మ' ప్రధానమైనవి. ప్రసిద్ధ రచయిత బెవెర్లి నికొలస్ డాక్టర్ అంబేద్కర్ భారతదేశపు ఆరుగురు మేధావులలో ఒకరు అని ప్రశంసించాడు. మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, కీర్తిగాంచిన డాక్టర్ భీమారావ్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6 న కన్ను మూశాడు. భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడిగా పేరొందారు. అంబేద్కర్ స్మృతికి నివాళులర్పిస్తూ, ఆ మహనీయునికి ' భారతరత్న ' అవార్డును భారత ప్రభుత్వం ప్రకటించింది. ఇక లోతుల్లోకి వెళితే.. అంబేద్కర్ ఎదుర్కొన్న వర్ణవివక్ష అంతాఇంతా కాదు. ఆయన జీవితమే అనుభవ పాఠంగా మారింది. స్వాతంత్ర్యానంతరం అంబేద్కర్‌ను ప్రధానిని చేసివుంటే దేశ పరిస్థితి మరోలా ఉండేది. గాంధీ సైతం ఈ విషయంలో అంబేద్కర్‌ను పక్కన పెట్టారనే చెప్పాలి. నెహ్రూ ప్రభావంతో ఆయన సుభాస్ చంద్రబోస్‌ను, స్వాతంత్ర్యానంతరం అంబేద్కర్‌ను పక్కన పెట్టారు. 1927లో అంబేద్కర్ 'బహిష్కృత భారతి' అనే మరాఠి పక్ష పత్రిక ప్రారంభించాడు. ఆ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ అంబేద్కర్ ఇలా అన్నాడు. బాలగంగాధర్ తిలక్ గనుక అంటరానివాడుగ పుట్టివుంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు'అని ఉండేవాడు కాదంటాడు. అస్పృశ్యతా నివారణే నా ధ్యేయం, నా జన్మ హక్కు' అని ప్రకటించి ఉండేవాడని వ్రాశాడు. అంటే ఆనాడు అంబేద్కర్ కులతత్వవాదుల బాధను ఎంతగా అనుభవించాడో దీన్ని బట్టి తెలుసుకోవచ్చు. అయితే అంటరాని వారుగా చూడబడుతున్న కులాల వారు తమ ఆత్మగౌరవాన్ని త్యాగం చేస్తూ సమాజ బాగు కోసం తాము చేసే వృత్తులను చేస్తున్నారని అటువంటి వారిని ఇతర వర్ణాల వారందరూ గౌరవించాలని పేర్కొన్నారు. ఇలా కుల, అంటరానితన సమస్యకు గాంధీ సామాజిక, సాంస్కృతిక పరిష్కారం చూపగా అంబేద్కర్ ఈ విషయంలో గాంధీతో విభేదించాడు. ఎందుకంటే దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో ఈనాడు చూస్తున్నాం. దీనిని ఆనాడే అంబేద్కర్ మహాశయుడు ఊహించి ఉంటాడు. అందుకే ఆనాడే గాంధీతో అంబేద్కర్ విభేదించాడు. నిజానికి ఆనాడే గాంధీ చిత్తశుద్ధితో ప్రయత్నం చేసివుంటే ఇవాళ సమాజం ఇంకెంతో ముందుకు..అంటే అంబేద్కర్ ఆశించిన విధంగా పోయి వుండేది. గాంధీజీతో అనేక విషయాలలో విభేదించినా తాను మతం మారదలచు కున్నప్పుడు మాత్రం దేశానికి చాలా తక్కువ ప్రమాదకరం అయిన దానినే ఎన్నుకుంటానని ప్రకటించాడు. బౌద్ధం భారతీయ సంస్కృతిలో భాగమని, ఈ దేశ చరిత్ర సంస్కృతులు, తన మార్పిడివల్ల



దెబ్బతినకుండా చూచానన్నాడు. హిందువుగా పుట్టిన అంబేద్కర్ హిందువుగా మరణించలేదు. నిరంతర కృషితో సాగిన ఆయన జీవితం ఉద్యమాలకు ఊపిరిపోసింది. నిజానికి ఆయన అనుభవించిన కులవివక్ష కారణంగానే పట్టుదలతో సమాజంలో ముందుకు రాగలిగాడు. ఆయన అనుసరించిన లేదా ప్రవచించిన మార్గం సాకారం కావాలంటే దళితుల కు అధికారం దక్కాలి. వారు ధైర్యంగా పాలకులుగా నిలబడగలగాలి. అగ్రవర్ణాల పెత్తనంలో వారు మగ్గినంత కాలం ఈ దేశంలో కులవ్యవస్థ పోదు. కులరహిత సమాజం కోసం గట్టిగా పోరాడాలి. భారత సమాజంలో ఇంకా కులవ్యవస్థను ప్రోత్సహించే చర్యలకు మంగళం పాడాలి. అప్పుడే ఆర్థిక అసమానతలు లేని భారత్ ఉద్భవిస్తుంది. అదే అంబేద్కర్‌కు మనమిచ్చే నివాళి అవుతుంది.

# దళితులంటే అప్పట్లో ఛీత్కారమే

## అంబేడ్కర్‌కూ తప్పని అవమానాలు

ముంబై: 1927లోనే మహాద్‌లో దళిత జాతుల మహాసభ జరిగింది. మహారాష్ట్ర గుజరాత్‌ల నుండి కొన్ని వేలమంది వచ్చారు. మహాద్ చెరువులోని నీటిని త్రాగేందుకు వీలు లేని కాలమది. అంటరానివారికి ఆ చెరువులో ప్రవేశం లేదు. అంబేద్కర్ నాయకత్వంలో వేలాదిమంది చెరువు నీరు స్వీకరించారు. ఈ సంఘటన మహారాష్ట్రంలో సంచలనం కలిగించింది. 1927లో ఛత్రపతి శివాజీ త్రిశతి జయంతి ఉత్సవాలు మహారాష్ట్ర అంతటా గొప్పగా జరిగాయి. కొలాబాలోని ఉత్సవ సంఘాధ్యక్షుడుగా ఉన్న బ్రాహ్మణుడైన పలాయ శాస్త్రి అంబేద్కర్‌ను సాదరంగా ఆహ్వానించాడు. ఆ ఉత్సవాలలో అంబేద్కర్ ప్రసంగిస్తూ పీష్వాల సామ్రాజ్య పతనానికి ముఖ్యకారణం అస్పృశ్యతను పాటించడమే అన్నాడు. ఈ ఒక్క మాట చూస్తే ఆనాడు అస్పృశ్యత ఎంత విశృంఖలంగా ఉందో చెప్పవచ్చు. బాల్యంలో అంబేద్కర్ ఎదుర్కొన్న అంటరానితన సమస్య అంతా ఇంతా కాదు. ఆనాడు మెహర్లను అస్పృశ్యులుగా పరిగణించిన కాలమది. వేసవిసెలవుల్లో మామగారున్న గోరెగావ్‌కు భీమ్‌రావ్, అన్న, మేనల్లుళ్ళతో పాటు వెళ్ళాడు. అనుకున్నట్లు, మామ స్టేషన్‌కు రాలేకపోయారు. స్టేషన్ నుండి, గ్రామానికి వెళ్ళటానికి బండిని కుదుర్చుకున్నాడు. కొంత దూరం వెళ్లిన తర్వాత బండివాడికి, వీళ్ళు మెహర్ కులస్థులని తెలిసింది. అందరినీ బండి నుండి దిగమన్నాడు. ఎండాకాలం. పిల్లలు ఆ బండివాణ్ణి బతిమాలుకొన్నారు. రెండిరతలు బాడుగ ఇస్తామన్నారు. భీమ్‌రావ్ అన్న బండి తోలేటట్లు, బండివాడు నడచి వచ్చేటట్లు మాట్లాడుకున్నారు. ఆకలి దప్పులతో అలమటిస్తూ అర్ధరాత్రికి గోరేగావ్ చేరారు పిల్లలు. వీధికుళాయి నీరు తాగుతూ వున్న భీమ్‌రావ్‌ను కొట్టి మంచినీరు త్రాగకుండా గెంటివేశారు. కులంపేర భీమ్‌రావ్‌ను అవమానాలకు గురిచేశారు. 16వ ఏటనే పెద్దలు అంబేద్కర్‌కు పెళ్ళి చేశారు. అంబేద్కర్ తన 56 ఏట సారస్వత బ్రాహ్మణ కుటుంబా నికి చెందిన కుమారి శారదా కబీర్ ను పెళ్ళి చేసుకున్నాడు. మొదటి భార్య 1935లో మరణించింది. 1956 అక్టోబరు 14న నాగ్‌పూర్‌లో అంబేద్కర్ బౌద్ధమతాన్ని స్వీకరించాడు. రామ్‌జీ సతారా వదలి పిల్లల చదువు కోసం బొంబాయి చేరాడు. భీమ్‌రావ్ ఎల్‌ఫిన్‌స్టన్ హైస్కూల్‌లో చేరి మెట్రిక్యులేషన్ పాసయ్యాడు. సంస్కృతం చదువుకోవాలని ఆశించాడు. కులం అడ్డు వచ్చింది. ఇష్టం లేకున్నా పర్షియన్ భాష చదివాడు. బరోడా మహారాజు శాయాజీరావ్ గైక్వాడ్ ఇచ్చిన 25 రూపాయల విద్యార్థి వేతనంతో 1912లో బి.ఏ. పరీక్షల్లో నెగ్గాడు. పట్టభద్రుడైన వెంటనే బరోడా సంస్థానంలో ఉద్యోగం లభించింది. కాని పై చదువులు చదవాలన్న పట్టుదలవల్ల ఉద్యోగంలో చేరలేదు. మహారాజుకు తన కోరికను తెలిపాడు. విదేశంలో చదువు పూర్తిచేసిన తరువాత బరోడా సంస్థానంలో పదేళ్లు పనిచేసే షరతుపై 1913లో రాజాగారి ఆర్థిక సహాయం అందుకొని కొలంబియా విశ్వవిద్యా లయం చేరాడు. 1915లో ఎం.ఏ. 1916లో పి.హెచ్.డి. డిగ్రీలను సంపాదించాడు. ఆనాటి సిద్ధాంత వ్యాసమే పదేళ్ల తర్వాత 'ది ఎవల్యూషన్ ఆఫ్ ప్రొవిన్షియల్ ఫైనాన్సస్ ఇన్ ఇండియా' అను పేరుతో ప్రచురించబడిరది. 1917 లో డాక్టర్ అంబేద్కర్‌గా స్వదేశం వచ్చాడు. అప్పటికాతని వయస్సు 27 ఏళ్లు. అస్పృశ్యుడొకడు అంతగొప్ప పేరు సంపాదించుకోవటం ఆనాటి అగ్రవర్ణాలవారికి



ఆశ్చర్యం కల్గించింది. ఒప్పందం మేరకు మహారాజాగారి మిలిటరీ కార్యదర్శి అయ్యాడు. కాని ఆఫీసులో నౌకర్లు కాగితాలు ఆయన బల్లపై ఎత్తివేసేవారు! కొల్హాపూర్ మహారాజు సాహూ మహరాజ్ అస్పృశ్యతా నివారణకెంతో కృషి చేస్తుండేవాడు. మహారాజా సహాయంతో అంబేద్కర్ 'మూక నాయక్' అనే పక్షపత్రిక సంపాదకత్వం వహించాడు. సాహు మహారాజు ఆర్థిక సహాయంచేసి అంబేద్కర్ ని పై చదువులకి విదేశాలకు పంపించిండు. 32 సంవత్సరాల వయసులో డా.అంబేద్కర్, బార్–ఎట్–లా, కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి. లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి పట్టాలను పొందాడు. కాని ఆఫీసు జవానులు కూడా ఈయనను అస్పృశ్యుడుగా చూచారు. ఆ తరవాత జరిగిన పరిణమాలు అంబేద్కర్‌ను గొప్ప నేతగా అంతా గౌరవించారు.

# జ్యోతిర్లింగం, శక్తి పీఠం దివ్యక్షేత్రం శ్రీశైలం

తెలుగు నేలపై కొలువైన దివ్యక్షేత్రం శ్రీశైలం. జ్యోతిర్లింగం, శక్తి పీఠం ఒకే గిరి శృంగం మీద వెలసిన పరమ పవిత్ర స్థలంగా భాసిల్లుతున్న క్షేత్రం. పన్నెండు జ్యోతిర్లింగాలలో రెండవది, శ్రీభ్రమరాంబా దేవికి నెలవైన శక్తిపీఠం. శైవక్షేత్రాల్లో తలమానికం. మల్లికార్జున మహాలింగ చక్రవర్తి కొలువై ఉండి, సకల లోకారాధ్యంగా, త్రైలోక్య పూజితంగా విరాజిల్లు తున్నది. సంకల్ప, పూజా సందర్భాలలో శ్రీశైలానికి ఏ దిగ్భాగంలో ఉన్నామో భగవంతునికి తెలియ చేసుకునే సాంప్రదాయాన్ని బట్టి క్షేత్ర ప్రాధాన్యత స్పష్టం అవుతున్నది. పురాణాల్లో వర్ణితమైన ఎనిమిది శృంగాలతో, నలభై నాలుగు నదులు, అరవై కోట్ల తీర్థరాజాలు, పరాశర, భరద్వాజాది మహర్షుల తపోవన సీమలతో, చంద్ర, సూర్య కుండాది పుష్కరిణులతో, లతలు, వృక్ష సంతతులు, అనేక లింగాలు, అద్భుత ఔషధాలు కలిగి శ్రీశైల మల్లన్న దేవుని సన్నిధికి చేర్చే దారి అత్యంత ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. బ్రహ్మగిరి, విష్ణుగిరి, రుద్రగిరి అనే మూడు పర్వతాలకు పాదాభివందనం చేస్తూ వేదఘోషను ప్రతిధ్వ నింప చేస్తూ, పాతాళగంగ నామాంకిత అయిన కృష్ణవేణీ నది ఈ ప్రదేశంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్నది. అష్టాదశ పురాణాల్లోనూ భారత రామాయణాది ఇతిహాసా ల్లోనూ శ్రీశైల వైభవం వర్ణించ బడింది. కృతయుగంలో హిరణ్య కశిపుడు శ్రీశైలాన్ని తన పూజా మందిరంగా చేసుకొన్నాడు. పురాణాల ప్రకారం సీతారాములు ప్రతిష్ఠించిన సహస్ర లింగాలు, పాండవులు భక్తితో స్థాపించిన సద్యోజాత లింగం, పంచపాండవ లింగాలు పూజార్హత కలిగి అలరారు తున్నాయి. సంస్కృత, ఆంధ్ర, కన్నడ, మరాఠీ గ్రంథాల్లో ఈ క్షేత్రాన్ని గురించిన వర్ణనలున్నాయి. పలు భాషల కవులు క్షేత్ర ప్రాధాన్యతను అభివర్ణించారు. స్కాంద పురాణం లోని శ్రీశైల ఖండం, ఈ క్షేత్ర మహత్తును వివరిస్తోంది. ఈ క్షేత్ర ప్రశాంతతకు ముగ్ధులైన ఆది శంకరులు కొంత కాలం ఇక్కడ తపస్సు చేసి, శివానంద లహరిని రచించి, మల్లి కార్జునుడికి సమర్పించి, భ్రమరాంబ సన్నిధిలో శ్రీ చక్రాన్ని ప్రతిష్ఠించారు. దత్తావతార పరంపరలో భక్తుల పూజలందుకొనే నృసింహ సరస్వతీ స్వామి శ్రీశైల మహత్యాన్ని వివరి స్తూ తన పాదుకల్ని పట్టుకొన్న తంతుడు అనే భక్తుడికి ఈ క్షేత్ర దర్శన భాగ్యాన్ని కలిగించినట్లు గురుచరిత్ర చెబుతోంది. నృసింహ సరస్వతి స్వామి ఇప్పటికీ కదళీవనంలో గుప్త రూపంలో ఉన్నట్లు దత్తాత్రేయ భక్తులు విశ్వసిస్తారు. శ్రీశైల క్షేత్రాన్ని దర్శించి ఇక్కడి మఠాలలో ఉన్న సాధకులు, యోగుల వసతి కోసం క్రీస్తుపూర్వం నుంచి అనేక రాజవంశాలు ఎన్నో దానాలను గావించినట్లు శిలాశాసనాలు, చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఇక్ష్వాకులు, శాతవాహనులు, విష్ణుకుండినులు, పల్లవులు, రాష్ట్ర కూటులు, చాళుక్యులు, కాకతీయులు, రెడ్డిరాజులు, విజయనగర సామ్రాజ్యాధీశులు, భ్రమరాంబికా సమేతులైన మల్లికార్జునుణ్ణి దర్శించి భక్తుల సౌకర్యాలకు ఎన్నో ఏర్పాట్లు, అశేష వస్తుసంపదలు సమర్పించారు. శ్రీశైలంలో పంచ మఠాలు ప్రాచీనమైనవి. మొదటిదైన ఘంటామఠం – శ్రీశైల ఆలయానికి వాయువ్య దిశగా ఉంది. శివ సాధకుడైన ఘంటాకర్ణ సిద్దేశ్వరుడు తన శిష్యులతో కలిసి దీనిని ఏర్పాటు చేశారు. రెండోదైన విభూతి మఠం, శ్రీకృష్ణ దేవరాయల కాలపు వీరశైవుడైన శాంతి మల్లయ్య అనే వ్యక్తి పేరు మీదుగా ఏర్పడినట్లు పరిశోధనలు వివరిస్తున్నాయి. మూడోదైన రుద్రాక్ష మఠాన్ని మల్లి శంకరస్వామి అనే భక్తుడు నిర్మించాడని తెలుస్తోం ది.



ఇక్కడికి వచ్చే భక్తులకు అతడు రుద్రాక్షలను పంచిపెడు తుండేవాడని స్థానికులు చెబుతుంటారు. నాలుగోదైన సారంగ మఠాన్ని సారంగేశ్వరముని నిర్మించాడని చరిత్ర చెబుతోంది. దీనికి సంబంధించిన లిఖిత ఆధారంగా క్రీ.శ.1585 నాటి శాసనం మఠంలో లభ్యమైంది. అయిదోదైన నంది మఠంలో నందికేశ్వరుడు అనే యోగి సుదీర్ఘకాలం జీవించాడు. ఇది ఘంటా మఠానికి వైపు ఉండేది. ఇవే కాకుండా శ్రీశైలంలో పలు మఠాలు ఉండేవి. వాటిలో వీరశైవ సిద్ధాంత భిక్షావృత్తి మఠం ప్రసిద్ధమైంది. క్రీ.శ. 1518లో దీనిని సిద్ధ భిక్షావృత్తి భార్య, శిష్యుడు పర్వతయ్యలు ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. దీనికి చాలాకాలం ముందే 3వ కుళోత్తుంగ చోళుడు ఒక మఠాన్ని క్రీ.శ. 1178–1216 మధ్య కాలంలో ఏర్పాటు చేసినట్టుగా చరిత్ర చెబుతోంది. వటసిద్ధి మఠం, చంద్రమఠం, కమరీ మఠం అనే మఠాలు భక్తులకు అన్నవసతి ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. ఇంకా అనేక మఠాలు పదహారో శతాబ్దికి పూర్వం నుంచే ఇక్కడ ఉన్నాయి. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న శ్రీశైల క్షేత్రంలో ప్రతీ సంవత్సరం చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారాలలో (ఏరోజు ముందుగా వస్తే ఆ రోజు) కుంభోత్సవం జరుగుతుంది. శ్రీ భ్రమరాంబా అమ్మవారికి సాత్విక బలి సమర్పించేందుకు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. భారీగా గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, నిమ్మకాయలు, అన్నరాశి మొదలైనవి అమ్మవారికి బలిగా సమర్పించడం ఈ ఉత్సవ సంప్రదాయం. ప్రసిద్ధమైన ఈ ఉత్సవాలలో అమ్మవారికి జరిగే కుంభోత్సవంను శ్రీశైలములో నివసించే స్థానికులందరూ ఈ ఉత్సవాన్ని తమ ఊరిపండుగ (క్షేత్ర పండుగ) అని భావిస్తారు. ఆ రోజు దాదాపుగా స్థానికులందరూ అమ్మవారిని విధిగా దర్శించుకుంటారు. ఉత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయమంతా పలురకాల పుష్పాలతో, నిమ్మకాయదండలతో, వేపమండలతో అలకరించబడుతుంది. కుంభోత్సవం నాడు ముందుగా అమ్మవారికి ప్రాత: కాలపూజలు, అర్చకస్వాములు నవావరణ పూజ, త్రిశతి, ఖడ్గమాల, సహస్రనామ, అష్టోత్తరపూజలు, జప పారాయణలను ఏకాంతములో నిర్వహిస్తారు. అర్చకులు తప్ప ఇతరులెవరూ ఈ పూజలను వీక్షించే అవకాశం ఉండదు. కుంభోత్సవం కారణంగా ఆ రోజు తెల్లవారుజామునుండే అమ్మవారి ఆలయ తలుపులు మూసివేయబడి ఉంటాయి. సాయంకాలం సూర్యాస్తమయం అయిన తరువాతనే అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు. చెంచులుగా పిలువబడే ఇక్కడి స్థానిక గిరిజనులు భ్రమరాంబాదేవిని తమ ఆడపడుచుగా, స్వామివారిని తమ అల్లునిగా భావిస్తారు. అందుకే చెంచులు కుంభోత్సవం తమ ఇంటి పండుగా భావించి, ఆనందోత్సవాలతో ఈ ఉత్సవంలో పాల్గొంటారు. పెద్దసంఖ్యలో గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, నిమ్మకాయలు అన్నపురాశులను శక్తిస్వరూపిణియైన భ్రమరాంబ దేవికి స్వాతికమైన పద్ధతిలో బలిని సమర్పించడమే ఈ ఉత్సవం యొక్క ప్రధాన ఉద్దేశం. అమ్మవారికి కుంభోత్సవం జరుగుతుంటే మరోవైపు స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, సర్వదర్శనం నివేదనలు మొదలైనవన్నీ యథావిధిగా జరుపబడతాయి. ఆరోజు స్వామి వారికి ప్రదోషకాలపూజలయ్యాక, పెరుగు కలిపిన అన్నాభిషేకంతో స్వామి వారి మూలమూర్తిని పూర్తిగా కప్పి వేస్తారు. అనంతరం అమ్మవారికి ఉత్తర పూజలు చేసి 9 రకాల పిండివంటలను నివేదించడంతో ఈ ఉత్సవం ముగుస్తుంది.

# అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు

- ఎస్సీల ఆదాయం పెంచేదిశగా ప్రత్యేక చర్యలు
- దళితుడిని స్పీకర్ చేసిన ఘనత మాదే
- అమరావతికి ప్రతిష్టాత్మక వర్సిటీల రాక
- రెసిడెన్షియల్ స్కూళ్లల్లో మెరుగైన భోజనం
- పొన్నెకల్లులో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు



**గుంటూరు,ఏప్రిల్14(నినాదం న్యూస్):** అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విదేశీ విద్యాదీవెన కోసం గతంలో రూ.467 కోట్లు ఖర్చు చేశాం. కానీ, వైకాపా హయాంలో కేవలం 437 మందికే అవకాశం కల్పించారు. ఎస్సీల ఆదాయం పెంచే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం అని వివరించారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో ఆయన పర్యటించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేద్కర్ పొందుపరిచారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ తెదేపా అని గుర్తు చేశారు. దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చాం. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారు. పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నా. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయి. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తాం. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వారికి 8 లక్షల ఎకరాలను తెదేపా ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిందని చంద్రబాబు తెలిపారు. అంతకుముందు గ్రామంలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్రమాల లబ్ధిదారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలి. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నాం. ప్రపంచంలో చాలా మంది తెలుగువారు ఉన్నారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. మార్గదర్శి, బంగారు కుటు-ంబంలో అందరూ భాగస్వాములు కావాలి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చాం. ప్రైవేటు-భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పనిచేస్తున్నాం. పొన్నెకల్లులో ఇంకా 300 మందికి మరుగుదొడ్లు లేవు, 6 నెలల్లో నిర్మిస్తాం. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. ఎప్పుడూ చూడని భయంకర రాజకీయాన్ని 2019-24 మధ్య చూశానని సీఎం చంద్రబాబు అన్నారు. చివరకు తాను కూడా బయటకు రాలేని పరిస్థితి కల్పించారని ధ్వజమెత్తారు. జగన్ హెలికాప్టర్‌లో వస్తుంటే కిందనున్న చెట్లను నరికివేశారని గుర్తు చేశారు. ప్రజల అభిమానంతో తెదేపా తరఫున 94శాతం అభ్యర్థులు గెలిచారని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం తమదని చంద్రబాబు తెలిపారు. మీలో రాజధాని ఉత్సాహం కనిపిస్తుంది.. భవిష్యత్తులో మేము ఎక్కడికీ వెళ్లాల్సిన పని లేదన్న సంతోషం మీలో కనిపిస్తుంది అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది.. మనం ఇలా సంతోషంగా ఉన్నామంటే అంబేద్కర్ రాజ్యాంగమే కారణం.. నేను మీకు ఆయుధాలు ఇవ్వలేదు... ఓటు హక్కు ఇచ్చాను అని అంబేద్కర్ అన్నారు.. గత ఐదేళ్లలో ఆనందంగా ఉన్నారా అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. ఇక, రాజధానిని స్మశానం అన్నారు.. ఈ రోజు స్వేచ్ఛా వాతావరణంలో మాట్లాడుకుంటున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2019 నుంచి 2024 వరకూ భయంకరమైన వాతావరణం ఉంది.. నా జీవితంలో అలాంటిది ఎప్పుడూ చూడలేదు.. నేనుకూడా బయటకు రాలేని పరిస్థితి ఉండేదన్నారు.. హెలికాప్టర్ లో వస్తే కింద ఉన్న చెట్లను నరికేశారు.. ఎన్నికలలో నిలబెట్టిన వారిలో 94 శాతం మంది గెలిపించారు.. పేదలకు అండగా ఉంటాను, సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పాను.. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తున్నాం.. కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటు-ందన్నారు. అలాగే, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది.. ఎన్టీఆర్ కు అంబేద్కర్ అంటే అమితమైన గౌరవం ఉండేదని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చారు అని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నేను అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఒక కుటుంబాన్ని కలిశాను.. చిన్న రేకుల ఇంట్లో ఉంటు-న్నారు.. ఒకతను కార్పెంటర్, మరొకరు మెకానిక్ గా పని చేస్తున్నారు.. ఆ ఇంట్లో 10 మంది ఉన్నారు.. క్షేత్రస్థాయిలో చూస్తేనే వాస్తవ పరిస్థితి అర్థమవుతుంది.. అందులో నుంచి పుట్టిన ఆలోచనే పీ-4 కార్యక్రమం అన్నారు. ఇక, ప్రతినెలా మీటింగులు పెట్టాం.. గ్రామంలో ఎక్కడా దళితులపై దాడులు జరగకూడదని ఆదేశించాను.. ఇప్పుడు ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రావడం లేదు.. భవిష్యత్తులో ఎస్సీల పిల్లలందరూ చదువుకునేలా చూస్తాం.. రత్నలత తండ్రి ఎంత ఆనందంగా ఉన్నారో చూశాం.. కూతురు విదేశంలో ఉద్యోగం చేస్తున్నదుకు సంతోషంగా ఉందన్నారని చంద్రబాబు తెలిపారు.


**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

BAJAJ FINSERV

నమోదిత కార్యాలయం: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్ ముంబయి, పూణె రోడ్, అకుర్డి, పూణె-411035. కార్పొరేట్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆఫీస్ పూణె- అహ్మెద్‌నగర్ రోడ్, విమాన్ నగర్, పూణె -411014. బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు, కొండూరి స్క్వేర్ డి.నెం. 36 7 14 కొండూరి స్ట్రీట్ ఇన్నిస్ పేట్ రాజమండ్రి-533102. అధీకృత అధికారి వివరములు: పేరు: యెండూరి కుమార్, లీగల్ మేనేజర్, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇ-మెయిల్ ఐడి: yenduri.kumar@bajajfinserv.in, మొబైల్ నెం. +91 7799468198

అనుబంధము-IV-A (రూల్ 8(6) నిబంధనలు చూడుము)

**SARFAESI యాక్ట్ 2002 క్రింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టము) స్థిరాస్తుల అమ్మకము.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తనఖాదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("BFL") కు తనఖాపెట్టగా మరియు చట్టంలోని నిబంధన క్రింద BFL యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకందారు ద్వారా స్వాధీనం చేసుకొని మరియు క్రింద తెలిపిన బకాయి మొత్తం మరియు వర్తించు తదుపరి వడ్డీ, ఛార్జీలను మరియు ధరలు మొ॥గు॥ వాటితో వసూలు చేసుకొనుటకు అమ్మబడును.

దిగువ తెలిపిన వివరముల ప్రకారం బకాయి వసూలు కొరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, (రూల్స్) లోని రూల్ 8 & 9 క్రింద క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో" "ఏది ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన అమ్మబడును.

ఇ-వేలం వివరములు:

| | |
|---|---|
| రుణగ్రహీత పేరు & చిరునామా | 1. రవి కిషోర్ రెడ్డి కేరాఫ్ అబ్బులు రెడ్డి, నివాసం: 1-66 వేములూరు గ్రామం కొవ్వూరు మండలం వేములూరు, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ 534250 మరియు ఆర్ఎస్ నెం. 75/2ఎ డి.నెం. 1-68, అసెస్మెంట్ నెం. 63 వేములూరు గ్రామం వేములూరు గ్రామ పంచాయితీ ఏరియా, కొవ్వూరు మండలం కొవ్వూరు ఎస్ఆర్ఓ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్- 534350. 2. ప్రతిభ బండి కేరాఫ్ భర్త ఆర్. రవి కిషోర్, నివాసం: 1-66 కొత్తపేట వేములూరు పశ్చిమ గోదావరి ఆంధ్రప్రదేశ్ 534250 సంప్రదింపు నెం. 9676921687 ఇ-మెయిల్ ఐడి: vicky2280amc@gmail.com |
| రుణ ఖాతా నెంబర్ | P467PBD5117502 |
| 13(2) క్రింద చట్టబద్ధ డిమాండ్ నోటీసు తేది & మొత్తం | నోటీసు తేది: 06.06.2024 డిమాండ్ చేసిన మొత్తం రూ. 39,70,580/- |
| 14.04.2025 నాటికి రావలసిన బకాయి మొత్తం | 14.04.2025 నాటికి రూ. 44,44,945.43/- (రూపాయలు నలభై నాలుగు లక్షల నలభై నాలుగు వేల తొమ్మిది వందల నలభై ఐదు మరియు పైసలు నలభై మూడు మాత్రమే) |
| స్థిరాస్తి వివరణ | ఆంధ్రప్రదేశ్-534350, పశ్చిమ గోదావరి జిల్లా, కొవ్వూరు ఎస్ఆర్ఓ, కొవ్వూరు మండలం, వేములూరు గ్రామం పంచాయతీ ఏరియా, వేములూరు గ్రామం, అసెస్మెంట్ నెం. 63, ఆర్ఎస్ నెం. 75/2ఎతో డోర్ నెం. 1-68తో గల గృహము యావదాస్తితో పాటు కామన్ ఏరియాలోని సమాంతర వాటా (విస్తీర్ణము 411 చ.గ.లు). సరిహద్దులు: తూర్పు: కూచిపూడి సూర్యారావుకు చెందిన గృహము మరియు సైటు, పడమర: ముళ్ళపూడి రంగారావుకు చెందిన ప్రహరీ గోడ, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: ముళ్ళపూడి రంగారావుకు చెందిన సైట్. |
| రిజర్వు ధర INR | రూ. 44,26,732/- (రూపాయలు నలభై నాలుగు లక్షల ఇరవై ఆరు వేల ఏడు వందల ముప్పై రెండు మాత్రమే) |
| ధరావత్తు | రూ. 4,42,673/- (రూపాయలు నాలుగు లక్షల నలభై రెండు వేల ఆరు వందల డెబ్బై మూడు మాత్రమే) |
| ఇ-వేలం తేది మరియు సమయం | 16.05.2025న ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు |
| ఇ-వేలం పోర్టల్ | https://bankauctions.in |
| ధరావత్తు దాఖలు ఆఖరి తేది | 15/05/2025 |
| బిడ్డు పెంపుదల మొత్తం రూ. | రూ. 25,000/- |
| సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినంత వరకు రుణములు | తెలియలేదు |
| ఆస్తి తనిఖీ తేది | తేది: 16.04.2025 నుండి 15.05.2025 వరకు ముందస్తు అనుమతితో ఉ॥ 9.30 నుండి సా॥ 5.00గం॥ల వరకు |

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా ఏదైనా కారణములతో షెడ్యూల్ తేదీన వేలం నిర్వహించుటలో విఫలమైనచో సెక్యూరిటీ ఇంటరెస్ట్‌పై అమలు పరుచుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ వారి విచక్షణ మేరకు ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం నిర్వహించబడును. అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు https://bankauctions.in and https://www.bajajfinserv.in/ sarfaesi-auction-notices కు రెఫర్ చేయదమైనది.

తేది: 15.04.2025
ప్రదేశము: పూణె


బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
అధీకృత అధికారి


# తెలుగు రాష్ట్రాల్లో రక్తమోడిన రోడ్లు



**జనగామ/కడప(నినాదం న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో రోడ్లు రక్తమోడాయి. వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఒంటిమిట్ట నడిరపల్లి వద్ద జీపు అతివేగంగా వచ్చి.. ఆర్టీసీ బస్సుతో పాటు పోలీస్ వాహనాన్ని ఢ కోట్టింది. ప్రమాదంలో జీపులో ఉన్న ముగ్గురు వ్యక్తులు ఘటన స్థలంలోనే మృతి చెందారు. మూడు వాహనాలు ఢీ కొని ముగ్గురు అక్కడిక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. తిరుపతి వైపు నుంచి మితిమీరిన వేగంతో వచ్చిన స్కార్పియో వాహనం.. ఆర్టీసీ బస్సు, పోలీసు రక్షక వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో స్కార్పియోలో ఉన్న ముగ్గురు వ్యక్తులు అక్కడిక్కడే మృతి చెందారు. మృతులను నంద్యాల జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన వారిగా గుర్తించారు. పోలీసు వాహనంలో ఉన్న కానిస్టేబుల్ రఘునాథరెడ్డితో పాటు- డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని కడప రిమ్స్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు. స్కార్పియో వాహనం నుజ్జునుజ్జయింది. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఒంటిమిట్ట, రాజంపేటకు చెందిన పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని ప్రమాదంపై ఆరా తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే తెలంగాణ లోని జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు-చేసుకుంది. స్టేషన్ ఘన పూర్ మండలం రాఘవాపూర్ శివారు జాతీయ రహదారిపై లారీని వెనక నుంచి కారు ఢీకొట్టింది. ప్రమాద ధాటికి కారు నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న వాహనదారులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ప్రమాద స్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. హనుమకొండ నుంచి హైదరాబాద్ కియా కారు వెళుతున్నట్లు- పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు


# దాణా పేరుతో 78 లక్షలు నొక్కేశారు



**తిరుపతి, (నినాదం న్యూస్):** గత ప్రభుత్వ హయాంలో ... తిరుమల గోశాలలో గోదాణా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారని టిటిడి ఈఓ శ్యామలారావు సంచలన ఆరోపణ చేశారు. సోమవారం నిర్వహించిన విరీడియా సమావేశంలో ఈఓ మాట్లాడుతూ ... గత ప్రభుత్వ హయాంలో ఎస్వీ గోశాలలో అపరిశుభ్ర వాతావరణం తాండవించిందన్నారు. పురుగులు పట్టిన ఫీడ్ ను గోవులకు తాగించారనీ, కాలం చెల్లిన మందులను వినియోగించారనీ, వ్యాధి సోకిన గోవులను...మిగతా గోవులతో కలిపేశారనీ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో విజిలెన్స్ అధికారులను గోశాల లోపలికి కూడా అనుమతించలేదు అని చెప్పారు. గతంలో ఉన్న గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డి టిటిడి విజిలెన్స్ ను గోశాలలోకి రానివ్వలేదని అన్నారు. అక్రమ బాగోతం బయటపడుతుందని హరినాథరెడ్డి విజిలెన్స్ ను అడ్డుకున్నారని చెప్పారు. భూమన కరుణాకర్ రెడ్డి ... గోదాణా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారు అని సంచలన ఆరోపణ చేశారు. గోశాలలో నిర్మాణాల పేరుతో కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లు తీసుకున్నారని అన్నారు. గత పాలకమండలి గోశాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, రెండుసార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గోవులు తాగే నీళ్లు నాచు పట్టేసినా పట్టించుకోలేదని ఈవో శ్యామలరావు అన్నారు. నాచు పట్టేసిన నీళ్లను గోవులకు పట్టించారు. పురుగులు పట్టేసి వినియోగించుకోలేని నీళ్లు పట్టిస్తారా విజిలెన్స్ వాళ్లు వెళ్లేందుకు కూడా గతంలో అనుమతించలేదు. హిందువుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశంపై చాలా జాగ్రత్తగా ఉండాలి కదా.. గోశాల ఆవరణలో చెల్లాచెదురుగా మెడిసిన్స్ పడేశారు. మార్చి 2021 నుంచి మార్చి 2024 వరకు భారీగా అక్రమాలు జరిగాయి. గత ఐదేళ్లలో చనిపోయిన ఆవుల వివరాలు దాచిపెట్టారు. ఆవులు లేని గోశాలకు దాణా పేరుతో నిధులు దుర్వినియోగం చేశారు.గత ప్రభుత్వ హయాంలో తితిదే ఐటీ విభాగంలో ఉన్నతస్థాయి అధికారి నియామకంలో నిబంధనలు గాలికొదిలేశారు. జీఎం స్థాయి అధికారి నియామకాల్లో అక్రమాలకు పాల్పడ్డారు. ఐటీ విభాగం వైఫల్యంతో భారీగా అక్రమాలు జరిగాయి. ఒక దళారి 50 సార్లు ఆర్జిత సేవల టికెట్ పొందారు. ఆవు నెయ్యి కొనుగోలులో అక్రమాలు చోటు చేసుకున్నాయి. అన్న ప్రసాదంలో నాణ్యత లోపించింది. స్వామివారికి ఆర్గానిక్ ప్రసాదాల పేరుతో పలు అక్రమాలు చేశారు. రూ.3 కోట్ల విలువైన సరకులకు రూ.25 కోట్లు- చెల్లించారు. జూన్ 2024లో ఈవోగా బాధ్యతలు తీసుకునే ముందు సీఎం చంద్రబాబును కలిశా. తితిదేలో వ్యవస్థలు పాడయ్యాయి.. వాటిని సరిచేయాలని ఆయన చెప్పారు. పది నెలల్లో ఎన్నో ప్రక్షాళన కార్యక్రమాలు చేపట్టాం. భక్తుల మనోభావాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరిచామని ఈవో శ్యామలరావు తెలిపారు.

# దేవుడి గుళ్లపై అన్యమత రాతలు

**ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ వెల్లడి**



**శ్రీకాకుళం,ఏప్రిల్14(నినాదం న్యూస్):** రీకాకుళం జిల్లా జలుమూరులో గుడి గోడలపై అన్యమత ప్రచార రాతలకు సంబంధించి ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి స్పందించారు. జలుమూరు మండలంలో నాలుగు గుళ్ల పైన అన్యమత సూక్తులు, గుర్తులు రాశారని.. టెక్నికల్ టీమ్స్ తో పాటు తొమ్మిది బృందాలును ఏర్పాటు- చేసి విచారణ చేశామన్నారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ముగ్గురు నిందితులు పగోటి ఈశ్వరరావు (బుడితి గ్రామం), మామిడి అజయ్ (కాకినాడ జిల్లా), చందక దేవుడు నాయుడు (బుడితి గ్రామం) అని తెలిపారు. చందక దేవుడు బుడితిలో పాస్టర్ గా పని చేస్తున్నట్లు తెలిపారు. రాత్రి 9:30 నుంచి 11 మధ్య రెక్కీ నిర్వహించారని.. బైక్స్ పెయింట్ చేయటానికి ఉపయోగించే పెయింట్ తో రాశారని వెల్లడించారు. అజయ్, ఈశ్వర్ రావు జాన్ పీటర్ అనే పాస్టర్ ప్రోద్భలంతో చేశారు.. యలమంచిలి లో కొత్త చర్చి కట్టేందుకు ప్లాన్ చేశారు.. దాన్ని అడ్డుకునేందుకు ఈ విధంగా చేశారు.. చర్చి కట్టేందుకు ఉన్న ల్యాండ్ దగ్గర క్రాస్ సింబల్ వేశారు.. ముగ్గురు కావాలనే చర్చి నిర్మాణాన్ని ఆపేందుకు ఇలా చేశారు.. మత ఘర్షణలకు ఎవరు ప్రోత్సహించ కూడదు.. అలా చేస్తే వాళ్ళ పైన కఠిన చర్యలు తీసుకుంటాం. -టె-ంపుల్స్ దగ్గర సీసీ కెమెరాలు లేకపోవడం వలన కేసు చేదించడం లేట్ అయింది.. ప్రతి గుడి, చర్చ, మసీదుల దగ్గర ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి స్పష్టం చేశారు.

# ప్రేమించి పెళ్లి చేసుకున్నా...చిత్రహింసలే


**-గర్భిణిని గొంతు నులిమి హత్యచేసిన భర్త**



**విశాఖపట్టణం, ఏప్రిల్14(నినాదం న్యూస్):** శాఖ నగరంలోని మధురవాడలో దారుణం చోటు చేసుకుంది. నిడు గర్భుణజ భరత్ చేతిలో హత్యకు గురయ్యింది. స్థానిక ఆర్టీసీ కాలనీలో నిండు గర్భిణి హత్యకు గురయ్యారు. పీఎంపాలెం పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆర్టీసీ కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో జ్ఞానేశ్వర్, అతడి భార్య అనూష (27) నివసిస్తున్నారు. మూడేళ్ల క్రితం ఇద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం ఆమె 8 నెలల గర్భిణి. ఏదో విషయంలో సోమవారం ఉదయం వారిద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో జ్ఞానేశ్వర్.. ఆమె గొంతు గట్టిగా నొక్కేశాడు. దీంతో ఆమె ఊపిరి అందక అపస్మారక స్థితిలోకి వెళ్లారు. వెంటనే స్థానికుల సాయంతో ముందుగా ప్రైవేటు ఆస్పత్రికి, అక్కడి నుంచి కేజీహెచ్‌కు అతడే తీసుకెళ్లాడు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మనస్పర్థలు కారణంగా భార్య అనూషకు భర్త జ్ఞానేశ్వర్ మధ్య గొడవ తలెత్తింది. రెండు ఏళ్ల క్రితం వీరిద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. అంతలో ఈ ఘటన చోటు చేసుకుంది. కాగా.. ఈ అంశంపై తాజాగా ఆమె స్నేహితులు కీలక విషయాలు వెల్లడించారు. రెండేళ్ల క్రితం సింహాచలంలో లవ్ మ్యారేజ్ చేసుకున్నారని చెప్పారు. మృతురాలు అనూష తండ్రి చనిపోయారు, తల్లికి ఆరోగ్యం బాగోలేక మూడేళ్లగా కోమాలో ఉందన్నారు. జ్ఞానేశ్వర్ అతని కుటుంబ సభ్యులకు తెలియకుండా పెళ్లి చేసుకున్నాడు.. భార్యను బయటకు ఎక్కడికి తీసుకువెళ్లినా సరదాగా మెలిగేవాడు కాదు. జంటగా ఫొటోలు దిగుదామన్నా వద్దనేవాడు. గతంలో కూడా పలుమార్లు చంపడానికి ప్రయత్నించాడు.. ఫలుదాలో ఓసారి టాబ్లెట్స్ కలిపి చంపాలి అనుకున్నాడు.. మాకు సమాచారం వచ్చి వెళ్లే చూసే సరికి బెడ్ మీద విగత జీవిగా పడి ఉంది.. ఈ రోజు డెలివరీ ఉందని నిన్న ఫ్రెండ్స్ అందరికీ వీడియో కాల్ చేసింది.. రాత్రికి రాత్రి చున్నీతో గొంతు బిగించి చంపేశాడు. భర్త జ్ఞానేశ్వర్ ముఖంపై గోర్లతో రెక్కేసిన ఆనవాలు ఉన్నాయి.. అని బాధితురాలి స్నేహితులు వెల్లడించారు.


# నేడు ఎపి కేబినేట్ భేటీ

**అమరావతి తదితర పనులపై చర్చించే ఛాన్స్**



**అమరావతి,ఏప్రిల్14(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రి మండలి మరోసారి సమావేశం కానుంది. మంగళవారం ఉదయం 11 గంటలకు సచివాలయంలో ఏపీ క్యాబినెట్ భేటీ కానుంది. ఈ సమావేశంలో మంత్రులు పలు కీలక అంశాలపై చర్చించి ఆమోదం తెలపనున్నారు. రాజధాని అమరావతి సహా ఏపీ అభివృద్ధికి సీఎం చంద్రబాబు కంకణం కట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు ఈ జరిగే సమావేశంలో రాజధాని, సీఆర్డీయే, నూతన అసెంబ్లీ, హైకోర్ట్ భవనాల నిర్మాణం వంటి కీలక అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. సీఆర్డీయే 46వ అథారిటీలో ఆమోదించిన అంశాలన్నింటికీ ఏపీ క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. రాజధాని అమరావతి నిర్మాణం కోసం సీఆర్డీయే కమిషనర్ నిధులు సమీకరించుకునే అంశంపై మంత్రులు చర్చించనున్నారు. అనంతరం నిధుల సమీకరణకు క్యాబినెట్ అనుమతి ఇవ్వనుంది. అలాగే ఉండవల్లి, పెనుమాక రైతుల జరీబు భూములకు రిటర్నబుల్ ఎ÷-లాట్లు- ఇచ్చే అంశంపై సీఆర్డీయే అథారిటీ- తీసుకున్న నిర్ణయానికి క్యాబినెట్లో అనుమతి లభించనుంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ నూతన అసెంబ్లీ, హైకోర్ట్ భవనాల టెండర్లకు మంత్రిమండలి ఆమోదం తెలపనుంది. 5వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన అంశాలకు సైతం క్యాబినెట్‌లో గ్రీన్ సిగ్నల్ పడనుంది. కొత్తగా రూ.30,667 కోట్ల పెట్టుబడులు.. 32,133 ఉద్యోగాలు కల్పించే ప్రతిపాదనలకూ ఆమోదముద్ర వేయనున్నారు మంత్రులు. అలాగే రాజధానిలో ఐటీ- కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపులు చేసే అంశంపైనా చర్చించి ఆమోదం తెలపనున్నారు.

# బాణా సంచా పేలుడు మృతులకు పోస్ట్ మార్టమ్



**అనకాపల్లి,ఏప్రిల్14(నినాదం న్యూస్):** అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కై-లాసపట్నంలో బాణసంచా పేలుడు ఘటనలో మృతదేహాలను బంధువులకు అందచేశారు. అంతకు ముందు వాటికి పోస్టుమార్టం పూర్తయ్యింది. నర్సీపట్నం ప్రభుత్వాసుపత్రిలో ఆరు, అనకాపల్లి ప్రభుత్వా సుపత్రిలో రెండు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వ హించారు. అనంతరం మృతదేహాలను బంధువుల కు అప్పగించారు. ఇక, ఈ ప్రమాదంలో క్షతగాత్రు లకు విశాఖ కేజీహెచ్‌లో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనలో గాయపడిన 8 మందిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రుల్లో ఇద్దరికి నర్సీపట్నం ఆసుపత్రిలో, నలుగురికి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స అందిస్తున్నారు. ఇద్దరి పరిస్థితి విషమించడంతో సూపర్ స్పెషాలిటీ- ఆసుపత్రికి తరలించారు. కైలాసపట్నం బాణసంచా పరిశ్రమ వద్ద అగ్నిమా పక సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ఇంకా ఏమై నా బాణసంచా సామగ్రి మిగిలిపోయిందేమోనని పరిశీలించారు. అక్కడ క్కడ చిన్నగా వస్తున్న పొగలను సిబ్బంది ఆర్పారు.

# స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన మహనీయులు అంబేద్కర్

**- అదనపు కలెక్టర్లు డా. శ్రీజ, శ్రీనివాస రెడ్డి**



**ఖమ్మం, ఏప్రిల్14( నినాధం న్యూస్ ):** స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన మహనీయులు, నవ భారత నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ అని అదనపు కలెక్టర్లు డా. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు అన్నారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని డా. బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తాలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అదనపు కలెక్టర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బీఆర్. అంబేద్కర్ అని అన్నారు. సమాజంలో అంటరానితనం, బానిసత్వం, అస్పృశ్యతల నిర్మూలనకు, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు. అందరూ సమానంగా, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రిజర్వేషన్లు, అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం అంబేద్కర్ పోరాటమే అని వారు తెలిపారు. అంటరానితనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైన అవమానాలను ఆయుధంగా మలచుకుని డా. బిఆర్. అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని అన్నారు. ఒక్క రోజే కాదని ప్రతి రోజు ఆ మహనీయుని తలచుకోవాలని చెప్పారు. డా. బిఆర్. అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని, అందరి వారని, సామాజిక, ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించారని, ఆర్బీఐ ఏర్పాటుకు మూలకారకులు అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ జయంతి మనందరికి పెద్ద పండుగ అని, మహనీయుల సిద్ధాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు. మానవాళికి దిశానిర్ధేశం చేసిన మహనీయుడు అని కొనియాడారు. మానవాళి జీవన మనుగడ ముందుకు సాగేందుకు ఆయన జీవితం ఆదర్శమని అన్నారు. డా. బిఆర్. అంబేద్కర్ ఆధునిక ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశారని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని, అన్ని రంగాలకు ఆరాధ్యుడని అన్నారు. సామాజిక రుగ్మతలను అనుభవించి భావి తరాల భవిష్యత్తుకు రుగ్మతలు అడ్డుకారాదని హక్కులు కల్పించారని తెలిపారు. చదువే మార్పుకు మూలమని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని చాటిచెప్పారన్నారు. బిఆర్. అంబేద్కర్ రచించి రాజ్యాంగం వల్లనే మనమంతా ప్రజాస్వామ్యంలో బలంగా నిలబడగలిగామన్నారు. అంతకుముందు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహనీయుని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్య నారాయణ, డా. బీఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ కొట్టే సుధాకర్, అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, గౌరవ అధ్యక్షులు మట్టే గురుమూర్తి, నందిపాటి మనోహర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ వనజీవి రామయ్యకి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం, ఏప్రిల్14( నివాదం న్యూస్):** మొక్కల ప్రేమికుడు పద్మశ్రీ వనజీవి రామయ్యకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు రెడ్డిపల్లి గ్రామం నందు వారి ఇంటికి వెళ్ళి రామయ్య చిత్రపటానికి పూలమాల వేసినివాళులు అర్పిం చారు. రామయ్య ప్రకృతి ప్రేమికుడుగా కోటి మొక్కలు నాటి ఎందరికో ఆదర్శంగా నిలిచారని అందరికి ఆక్సీజన్ అందించే మొక్కలను నాటి ఆయనే మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని వారి ఆత్మకుశాంతిచేకూరాలనిదేవుణ్ణి ప్రార్థించారు.

## బాబా సాహెబ్‌కు ఘన నివాళి



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్) :** టీఎస్జీవోస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. నగరంలోని పూలాంగ్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీఎస్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్, కారర్యదర్శి నేతికుంట శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గైని గంగారాం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం సతీశ్, జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, చిట్టి నారాయణ రెడ్డి, జిల్లా కోశాధికారి దినేశ్ బాబు, సంయుక్త కార్యదర్శులు జాఫర్ హుస్సేన్, పార్థసారథి, అర్బన్ యూనిట్ అధ్యక్షకార్య దర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, ఎస్సారెస్పీ యూనిట్ అధ్య క్షులు ప్రవీన్ రాజ్, సర్వే యూనిట్ జిల్లా కార్యదర్శి సతీశ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రకాశ్, గురు చరణ్, స్వామి, ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్, ఉద్యోగులు పాల్గొన్నారు.


## చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్**



**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 14 (నినాదం న్యూస్):** నియోజకవర్గంలోనీ ప్రతి ఒక్క రైతు నుండి వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి సూచించారు. సోమవారం సింగిల్ విండో భూత్పూర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పండించిన ప్రతి రైతు దగ్గర వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన అన్నారు. సాధ్యమైనంత త్వరగా వరి ధాన్యం కొనుగోలు చేసిన మొత్తాన్ని రైతుల ఖాతాలో జమ చేస్తామని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులు నష్టపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ కదిరే శేఖర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నవీన్, పట్టణ మహిళా అధ్యక్షురాలు పద్మ నాయకులు విజయ్ కుమార్, మచ్చేందర్, పవన్, శివరాములు, ఆగిరి రవి పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్) :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల సూపరింటెండెంట్ పెద్దోళ్ళ నాగరాజు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ అంబేద్కర్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని, వ్యక్తి జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటే అని అందుకోసం ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశయాలను మనందరం ఆచరణలోకి తేవాలి

**- నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి**



**ఖమ్మం, ఏప్రిల్14(నినాదం న్యూస్):** డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించడమే కాదు, వారి ఆలోచనలు, ఆచరణలు, ఆశయాలను మనం కొంత ఆచరణలోకి తేవడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన డా. బీఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ, రాష్ట్ర హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద, అతిగొప్ప రాజ్యాంగాన్ని డా. బీఆర్. అంబేద్కర్ అందించారన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం, అన్ని సాధించవచ్చని అంబేద్కర్ చాటి చెప్పారన్నారు. డా. బీఆర్.అంబేద్కర్ ఆలోచనలు, జీవిత విశేషాలపై రీసెర్చ్ జరుగుతుందని, ఇది ప్రతి ఒక్క భారతీయుడు గర్వించదగ్గ విషయమని అన్నారు. యువత అంబేద్కర్ జీవిత చరిత్రను క్షుణ్ణంగా, లోతుగా అధ్యయనం చేయాలని ఆయన అన్నారు.

సమాజంలో అనేక మార్పులు, పరిణామాలన్నింటికి సమాధానం డా. బీఆర్. అంబేద్కర్ ఆలోచన విధానమే ఇస్తుందని ఎమ్మెల్సీ అన్నారు. రాజ్యాంగం అందించిన రిజర్వేషన్ల ద్వారా, విద్య, ఉద్యోగపరంగా కల్పించిన అవకాశాలు భారత దేశాన్ని ఉన్నతంగా నిలిపాయన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచానికి మార్గదర్శనం అయిందని ఎమ్మెల్సీ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ, తరతరాలు గుర్తు పెట్టుకోవాల్సిన మహోన్నత వ్యక్తిత్వం కల వ్యక్తి డా. బీఆర్. అం బెద్కర్ అన్నారు. డా. బిఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తూ, వారి ఆశయాలను, ఆలోచనలు మార్గదర్శకం చేసుకోవాలని అన్నారు. డా. బీఆర్. అంబేద్కర్ భవన్ ఆధునికీకరణ కు తన వంతు కృషి చేస్తానన్నారు. డా. బీఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారా యణ, డా. బీఆర్. అంబెద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ కొట్టే సుధాకర్, అధ్యక్షులు తూరు గంటి అంజయ్య మాదిగ, గౌరవ అధ్యక్షులు మట్టే గురుమూర్తి, నందిపాటి మనోహర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల బాధ్యులు, పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను యువత ముందుకు తీసుకురావాలి

**మాజీమంత్రి పువ్వాడ**



**ఖమ్మం, ఏప్రిల్14( నినాదం న్యూస్):** ఖమ్మం జడ్పీ సెంటర్ నందు అంబేద్కర్ జయంతి సం దర్భంగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామం నందు అంబేద్కర్ జయంతి సందర్భంగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. రఘునాథపాలెం మండలం గణేశ్వరం గ్రామం నందు సాయికుమార్ వెడ్స్ భద్ర వివాహ రిసెప్షన్‌కు హాజరై వదువరులను ఆశీర్వదించారు.

శ్రీనివాస నగర్ నందు గోగుల వెంకటేశ్వర్లు కుమారుడు వీరబాబు వెడ్స్ ఆకాంక్ష వివాహ వేడుకకు హాజరై వదువరులను ఆశీర్వదించారు.

రెడ్డిపల్లి గ్రామం నందు ఇటీవల మరణించిన పద్మశ్రీ వనజీవి రామయ్య గారికి వారి ఇంటివద్ద వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రముఖ వ్యాపారవేత్త గుడవర్తి రామారావు సతీమణి గౌరమ్మ ఇటీవల మరణించగా, దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఇటీవల మరణించిన రుద్రగాని శంకర్ దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శ్రీనివాస్ నగర్ పల్లి ఉపేందర్ తల్లి సుగుణమ్మ గారు ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఖమ్మం ఖిల్లా నందు ప్రముఖ వ్యాపారస్తుడు యూసఫ్ ఇటీవల మరణించగా వారికి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మండల అధ్యక్షుడు వీరునాయక్, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్, కార్పొరేటర్లు నాగండ్ల కోటేశ్వరరావు, దండా జ్యోతిరెడ్డి, తోట రామారావు, మోతారపు సుధాకర్, పల్లా రోజ్ లీనా, దాదే అమృత, రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, తోట వీరభద్రం, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్, మాజీ ఎంపిపి గుత్తా రవి, మాజీ సర్పంచ్ ప్రదీప్, వెంకటేశ్వర్లు, మెంటం రామారావు, మాజీ ఆత్మ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, నాయకులు మందా సంజీవరావు, బుర్రి వినయ్, పాలడుగు పాపారావు,

అమరగాని వెంకన్న, పోట్ల శ్రీకాంత్, పల్లా రాజశేఖర్, గొల్లపుడి రాంప్రసాద్, షకీనా, నిరోషా, ఖయుమ్, తోసిఫ్రా, మారావు, ముజా హిద్, మాటేటి కిరణ్, ఆరెంపుల వీరభద్రం, భూక్యా అశోక్, మున్నా, విజయ్, దయాకర్, యెచ్చు ప్రసాద్, నారుమళ్ళ వెంకన్న, దుర్గారావు, వెంకటే శ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు పొగతో స్థానికులకు తీవ్ర అస్వస్థత

**ఆసుపత్రి పాలైన కాలనీవాసులు**



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్) :** డంపింగ్ యార్డ్ లో అదివారం రాత్రి 9 గంటకు విపరీతమైన పొగ మంటలు రావడంతో స్థానిక ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. నగరంలోని 10 వ డివిజన్ లోని 300 క్వార్టర్స్ బీడి వర్కర్స్ కాలనీలో పోగతో ప్రజలు తీవ్ర ఇబ్బంధులు ఎదుర్కున్నారు. సిపిఎం నగర కార్యదర్శి బేజుగం సుజాత అక్కడి ప్రజల వద్దకు వెళ్లి పరిశీలించగా దాదాపు 9 గంటల నుంచి 1 30 గంటల వరకు ప్రజలతోనే ఉండి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు గుర్తించారు. అక్కడ ఉన్న వృద్ధులు చిన్నపిల్లలు శ్వాస ఇబ్బంది సమస్యలతో బాధపడ్డారు అలాగే రాత్రి 1 30 గంటల వరకు ఇంట్లో పడుకోలేక బయట కూర్చోలేక అవస్థలకు గురై దాదాపు పది మంది వరకు గవర్నమెంట్ హాస్పిటల్ లో చేరారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం వారిని పరార్శించిన సిపిఎం నగర కార్యదర్శి సుజాత మాట్లాడుతూ ఈ నెల లో డంపింగ్ యార్డులో అగ్ని ప్రమాదం జరుగడంతో 6న నిజామబాద్ మున్సిపల్ కమిషనర్ వచ్చి 15 రోజుల్లో ఈ పొగ సమస్య నుంచి మీరు బయట పడే విధంగా మా వంతుగా ప్రయత్నం చేస్తాము మీకు రక్షణ కల్పిస్తారు అని హామి ఇచ్చా రన్నారు. కానీ ఈ ఆదివారం విపరీ తమైన మంటలు చెలరేగి పొగ రావ డంతో అక్కడ ప్రజలు ఆస్పత్రి పాలు అవుతున్నా పట్టించుకోలే దన్నారు. కాబట్టి మున్సిపల్ అధి కారులు వెంటనే స్పందించాలి అక్కడ ఉన్న సమస్యను పరిష్కరిం చాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున మున్సిపల్ ఆఫీస్ ని స్థానికు లతో ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ . కార్యక్రమంలో బస్తివాసులు లావణ్య, కవిత, జ్యోతి, భూలక్ష్మి , సోనీ ,లక్ష్మీ. మనమ్మ, రూప , లక్ష్మి, విజయ, గంగాధర్, శ్రీధర్, కళ్యాణ్, సంతోష్, యోగి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అంబేద్కర్ ఆశయాలు ముందుకు

**- రిజర్వేషన్‌ల రద్దుకు బిజెపి కుట్ర**

**- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్**



**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ,ఏప్రిల్ 14( నినాదం న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందని, ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడం తమ ప్రభుత్వ లక్ష్యమని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం భూత్పూర్ మండల కేంద్రంలోనీ అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలను తమ ప్రభుత్వం ముందు తీసుకెళ్తుందని అందుకు విరుద్ధంగా కేంద్రంలోనీ బిజెపి ప్రభుత్వం ప్రవర్తిస్తుందని ఆయన దూయబెట్టారు. అంబేద్కర్ ను ఉద్దేశించి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను తొక్కిపట్టేందుకు చూస్తుందని, రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర చేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని సమూలంగా మార్పు చేసి బిజెపి తమ మార్కు కనిపించే విధంగా కుట్రలు చేస్తున్నారని ఆయన సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీలకతీతంగా అంబేద్కర్ జయంతి వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అంబేద్కర్ ఏ ఒక్కరికి సొంతం కాదని కులరహితుడని, గొప్ప మేధావి అని ఎమ్మెల్యే కొనియాడారు. ప్రజల కోసం 65 ఏళ్ల ముందు గానే అన్ని ఆలోచించి రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూశారని ఆయన అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ కదిరే శేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నవీన్ కుమార్ గౌడ్ నాయకులు విజయ్ కుమార్ హర్య నాయక్, మశ్చందర్, పవన్, శివరాములు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు



**ఆళ్లపల్లి, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్):** అంటరానితనం, వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు రామ నరసయ్య, ఆళ్లపల్లి,మర్కోడు అంబేద్కర్ కాలనీలో వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు దొడ్డి రాము, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్యులు డాక్టర్ రేవంత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. తదనంతరం ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచ మేధావి నవభారత నిర్మాత, బహుముఖ ప్రజ్ఞాశాలిగా అణగారిన పేద, బడుగు, బలహీన వర్గాల క్షేమం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహిళల సాదరికతకు పాటుపడిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, మండల కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్, సీనియర్ నాయకులు హతహర్, సిరినోముల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ బుర్ర వెంకన్న, సాబీర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నులకతాటి శ్రీను, యువజన విభాగం అధ్యక్షుడు ఇనుముల ఇందుకుమార్, తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా అంబేద్కర్ జయంతి



**ఖమ్మం ఏప్రిల్14( నినాదం న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం ఆ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రిటైర్డ్ సీఐ పీ నాగయ్య , ఎల్ హెచ్ పి ఎస్ గౌరవ సలహాదారులు బి వీరన్న నాయక్ , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బానోతు బద్రు నాయక్ లు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూక్య ఉపేంద్ర బాయి , బి. జ్యోతి, ఉపాధ్యక్షులు కే. స్పందన, విజయ లు మాట్లాడారు. ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి , వర్ధంతి కార్యక్రమాల ద్వారా చిటపటాలకు పూలమాలలు వేసి , నివాళులు అర్పించడంతో మన బాధ్యత తీరిపోదని అన్నారు. ప్రస్తుతం దేశంలో రాజ్యాంగానికి , ప్రజాస్వామ్యానికి విషమ పరిస్థితి ఏర్పడిందని , రాజ్యాంగ పరిరక్షణ కోసం సంఘటిత ఉద్యమాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు భవిష్యత్ తరాలకు కూడా అందాలంటే మన రాజ్యాంగం మన ప్రజాస్వామ్యం దేశంలో వర్ధిల్లే విధంగా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రమీల ,ఝాన్సీ ,దుర్గాభవాని ,పీ .లక్ష్మి ,కవిత ,లలిత, శ్రీదేవి, కే .లక్ష్మి ,అమృత ,సంధ్య ,నాగలక్ష్మి, రమణి ,జ్యోతి ,స్వాతి ,సుశీల ,లక్ష్మీబాయి ,రారా దేవి ,అన్నమ్మ ,విజయ భాయి ,చంద్రావతి ,రవీందర్ ,వీరన్న ,నాగేశ్వరరావు ,రవి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కృషి చేద్దాం

**బిజెపి నాయకులు కేంద్యాల ఐదిండ్ల శ్రీనివాస్**



**భూత్పూరు, ఏప్రిల్ 14(నినాదం న్యూస్ ):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలు కన్నా కులరహిత సమాజాన్ని నిర్మిద్దామని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి నాయకులు కేంద్యాల ఐదిండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా భూత్పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ కృషివల్లే ప్రతి ఒక్కరికి అభివృద్ధి పలాలు అందుతున్నాయని ఆయన కొనియాడారు. రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కీలకపాత్ర పోషించారని, బడుగు బలహీన వర్గాలకు మేలు జరిగేలా ఆయన రాజ్యాంగాన్ని రచించారని ఆయన తెలిపారు. కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేస్తూ ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా ముందుకు వెళ్లారని, అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని మనమందరం ఆయన అడుగుజాడల్లో ముందుకు నడుద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సత్తయ్య గౌడ్, ఫారుక్, ముత్యాల నరసింహులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్) :** బాబా సాహెబ్ 134వ జయంతి సందర్భంగా ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం 80 క్వార్టర్స్ లో పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ మహిళలకు 33 శాతం పార్లమెంటులో రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. మహిళలకు ఓటు హక్కు విద్యా వైద్యం ఆరోగ్యం మహిళలు కూడా మగవారితో సమానంగా సమాజంలో సగంభాగం గుర్తింపు పొందాలని అన్నారు. అందుకు రేపు రానున్న రోజుల్లో పోరాటాలు చేయాల్సిన అవసరం వస్తే అందరూ కూడా ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అనిత, జిల్లా నాయకురాలు మాధవి, ఐద్వా నాయకులు రేఖ, జ్యోతి, విమల, భాయ్ లతా, కవితా, సునిత, భూలక్ష్మి, లక్ష్మీబాయి, ఆశా బాయ్, శాలోబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్) :** అంబేద్కర్ జయంతి సందర్భంగా ధన్ పాల్ లక్ష్మిభాయ్, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పులాంగ్ చౌరస్తాలో మజ్జిగ పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ట్రస్ట్ బాధ్యులు ధన్ పాల్ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరికి హక్కులను కల్పించిన మహనీయులు అంబేద్కర్ అని కొనియాడారు. నేటి యువత మహనీయుల జయంతి, వర్ధంతులు జరుపడానికే పరిమితం కాకుండా, అంబేద్కర్ ఆశయసాధనకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



**మంగపేట, ఏప్రిల్ 14 ( నినాదం న్యూస్)** : చేపల వేటకై చెరువులో దిగి కొప్పుల నారాయణ (50) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన ములుగు జిల్లా మంగపేట మండలం జబ్బోనిగూడెం గ్రామ సమీపంలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి గ్రామస్తులు, మృతుడి బంధువులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మంగపేట మండలంలోని భిక్షంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని జబ్బోనిగూడెం చెందిన కొప్పుల నారాయణ చేపలు పట్టేందుకు జబ్బోనిగూడెం గ్రామ సమీపంలోని చెరుపల్లి పెద్ద చెరువు వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో చేపలు పట్టేందుకు చెరువులో వేసిన వల కొప్పుల నారాయణ కాళ్లకు చుట్టుకోవడంతో నారాయణ చెరువులో పడి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం కొప్పుల నారాయణ మృతదేహాన్ని ఏటూరునాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**మంగపేట, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్)** : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం మంగపేట మండలం వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో అంబేద్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని కమలాపురం, మంగపేట, తిమ్మంపేట, రాజపేట, అకినేపల్లి మల్లారం గ్రామాలలోని అంబేద్కర్ విగ్రహాలకు వివిధ దళిత సంఘాల, యువజన సంఘాల, రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను పొందడంతో పాటు ప్రతీ ఒక్కరూ తమ భాధ్యతలను కూడా గుర్తించాలన్నారు. అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన చూపిన బాటలో ప్రతీ ఒక్కరూ నడవాల్సిన అవసరముందన్నారు. తన జీవితాన్ని పేదల కోసం త్యాగం చేసి, వారి అభ్యున్నతికి అనుక్షణం పరితపించిన మహానీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

- ప్రెస్‌క్లబ్ మండల జర్నలిస్టుల పిలుపు



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్)**: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జర్నలిస్టులు పిలుపునిచ్చారు. సోమవారం వనపర్తి జిల్లా గోపాల్ పేట్ మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని మండల జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ కలలు సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని, అంబేద్కర్ జయంతి, వర్ధంతి వేడుకలను ప్రతి ఏడాది తప్పకుండా ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే నేడు స్వేచ్ఛగా తిరగగలుగుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ యూనియన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షుడు కృష్ణ యాదవ్, కార్యదర్శి శ్రీనివాస్ నాయుడు, సహాయ కార్యదర్శి అనిల్ కుమార్, సభ్యులు రాధాకృష్ణారెడ్డి, బలరాం ఆచారి, వంశీ, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ పొలిటికల్ జేఏసీ శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడిగా ధర్మేంద్ర సాగర్



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్)**: బీసీ పొలిటికల్ జేఏసీ శ్రీరంగాపూర్ మండల నూతన అధ్యక్షుడిగా ధర్మేంద్ర సాగర్ ఎన్నికయ్యారు. బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆదేశాల మేరకు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని సాగర కమ్యూనిటీ భవనంలో బీసీ పొలిటికల్ జేఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో అధ్యక్షుడిగా పనిచేసిన గౌనికాడి నాగరాజు యాదవ్ ను మండల గౌరవ అధ్యక్షునిగా, అస్కని రమేష్ ను మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన ధర్మేంద్ర సాగర్, అస్కని రమేష్ లు మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతామన్నారు. త్వరలో మండలంలోని అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి రాబోవు పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని వారు తెలిపారు. డా.బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నూతన అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, రామన్ గౌడ్, గుంటి రవి సాగర్, కురుమూర్తి, రాజేష్, రవి నాయుడు, ప్రవీణ్ గౌడ్, సుమన్, బీసన్న, రమేష్ గౌడ్, వెంకటేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనదిశగా అడుగులు వేయాలి

- బహుజన మేధావి డాక్టర్ వివేక్



**డోర్నకల్/మరిపెడ, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్)**: మహబూబాద్ జిల్లా కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కిసాన్ పరివార్ సీఈఓ బహుజన మేధావి డాక్టర్ వివేక్,కిసాన్ పరివార్ జిల్లా కో- ఆర్డినేటర్ హరిబాబు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు...అంబేద్కర్ ఆశయ సాధన దిశగా అడుగులు వేయాలని, అంబేద్కర్ భావజాలాన్ని అలవార్చుకోవడం వలన ఉన్నతమైన విజయాలను సాధించవచ్చు అన్నారు... మహబూబాద్ జిల్లా కేంద్రంలో కానీ విని విరగని రీతిలో అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని జరుపుకున్నారు. అనంతరం జిల్లాలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# రాజ్యాంగానికి ప్రాణంపోసిన మహనీయుడు అంబేద్కర్

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట, ఏప్రిల్ 14(నినాదం)**: రాజ్యాంగ నిర్మాత, ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి ప్రాణం పోసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ రూపశిల్పిగా బహుముఖ ప్రజ్ఞశాలిగా నిరాజనాలు అందుకుంటున్న మహనీయులు ఆయన మనకు అందించిన ఆదర్శ మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూనన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహనేత రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ గారు ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు,యువకులు,ప్రజా సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. బీఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నర్సంపేట పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి సోమవారం నర్సంపేట ఎమ్మెల్యే మాదవరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపశిల్పిగా బహుముఖ ప్రజ్ఞశాలిగా నిరాజనాలు అందుకుంటున్న మహనీయులన్నారు.ఆయన మనకు అందించిన ఆదర్శ మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూన్నన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహనేత రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ ఆశా కిరణం అని,బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడని ఎమ్మెల్యే మాదవరెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్,మాజీ సర్పంచ్ చిలువేరు రజినీ బారతి, నూనె పద్మ, తక్కళ్లపెల్లి ఉమ,ప్రజాప్రతినిధులు, నాయకులు,యువకులు,ప్రజా సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు .మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జరిగిన కార్యక్రమం లో చైర్మన్ పాలాయి శ్రీనివాస్, సిబ్బంది బూర్గు సురేష్, తదితరులు పాల్గొన్నారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఈసంపల్లి బాబు, హన్మకొండ శ్రీ దర్, కొరబోయిన కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. నెక్కొండ, నల్లబెల్లి, చెన్నారావు పేట మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, బక్కి అశోక్, భూక్య గోపాల్, చిట్యాల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయసాధన కోసం..

# ప్రతిఒక్కరూ కృషి చేయాలి

- బిఆర్ఎస్, రాష్ట్ర నాయకులు, కంకణాల వెంకటరెడ్డి



**చింతపల్లి, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్)**: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ఎర్ర వెంకటయ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అంబేద్కర్ 134 వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించినంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజానికి ఒక శక్తి లాంటివాడన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరి వాడని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వింజమూరు కృష్ణ మాదిగ, వర్కాల గ్రామ మాజీ సర్పంచ్ వింజమూరి రవి, ఎర్ర జగన్,మాసని పెద్దయ్య,చెట్టిపల్లి రవీందర్, ప్రొఫెసర్ చెట్టిపల్లి మల్లికార్జున్, ఆరెకంటి యాదయ్య,ఆరెకంటి యాదగిరి,ఎలిమినేటి నర్సింహా,చెట్టిపల్లి రాములు,నల్ల శంకర్,ఆరెకంటి మురళి, చెన్నయ్య,గంటెల ఆంజనేయులు,చెట్టిపల్లి చిరంజీవి,ఆరెకంటి కోటేష్,జగన్,ప్రసాద్,భార్గవ్,గార్లపాటి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవింద రవి, గోవిందు యాదగిరి, బిజెపి నాయకులు చినమోని రాములు శివర్ల రమేష్ యాదవ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్లంకి అశోక్,వందనపు ఆంజనేయులు, దాచేపల్లి మధు, బజరంగ్దళ్ మండల అధ్యక్షుడు ప్రదీప్, బొల్సాని సత్యనారాయణ, మైనార్టీ సంఘం మండల అధక్షుడు ఎండి గౌస్, బి ఆర్ ఎస్ నాయకులు ఎల్లంకి చంద్రశేఖర్,అజహార్,సిమర్ల కృష్ణ యాదవ్,పలు పార్టీ నాయకులు, అంబేద్కర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మనకి ఇచ్చిన గొప్పవరం రాజ్యాంగం



- ఎస్సై పి.బాబు

**హుజూర్‌నగర్ (మఠంపల్లి), ఏప్రిల్ 14(నినాదం న్యూస్)**: అంబేద్కర్ మనకి ఇచ్చిన గొప్పవరం రాజ్యాంగమని ఎస్ఐ పి.బాబు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామంలో జై భీమ్ యూత్ వ్యవస్థాపకులు కుక్కల వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు ఇచ్చినటువంటి గొప్ప వరం స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వమని ప్రతి ఒక్కరు కూడా భారత రాజ్యాంగంలోని చట్టాలను అనుకూలంగా ఉంటూ రాజ్యాంగ హక్కులను వినియోగించుకోవాలన్నారు.ప్రతి ఒక్కరు కూడా సమానత్వం తో జీవించాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీనివాస్,ఎస్ఎస్సి నియోజకవర్గ అధ్యక్షుడు కుక్కల నాగరాజు,మాజీ సర్పంచ్ కాశయ్య,కార్యదర్శి కిసర వెంకన్న,కుర్రి శ్రీను,కుక్కల ప్రసన్న, బుడిగా నాగులు,కుక్కల సైదులు వల్లపుదాసు గోవింద్,కడప బాలు, కుక్కల నవీన్,పాతకోటి గోపి, బుడిగా అశోక్,పాతకోటి యెహన్, పాతకోటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాల భూమి పూజ వాయిదా

- అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు
- రెండు రోజుల్లో భూమిపూజ చేసి తీరుతాం
- విగ్రహాల ప్రతిష్ఠాపన కమిటీ సభ్యులు



**మంగపేట, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్)**: మంగపేట మండల కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటు కోసం సోమవారం నిర్వహించాల్సిన భూమి పూజ కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు, అతి త్వరలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహాల ప్రతిష్ఠాపన కమిటీ సభ్యులు గుగ్గిళ్ళ సురేష్, పరికి శ్రీనివాస్, ఈసంపెల్లి సురేందర్ తదితరులు తెలిపారు. మండల కేంద్రమైన మంగపేటలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహాల ప్రతిష్ఠాపన ప్రతిపాదిత స్థలం వద్ద సోమవారం విగ్రహాల ప్రతిష్ఠాపన కమిటీ సభ్యులు గుగ్గిళ్ళ సురేష్, పరికి శ్రీనివాస్, ఈసంపెల్లి సురేందర్, బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు తదితరులు మాట్లాడుతూ భారత రాజ్యాంగంపైనా, మండల అధికారులపై గౌరవంతో సోమవారం నిర్వహించాల్సిన శంకుస్థాపన కార్యక్రమాన్ని రెండు రోజులకు వాయిదా వేయడం జరిగిందన్నారు. అధికారులపై వస్తున్న రాజకీయ వత్తిళ్ళ వలన అధికారులు ఇబ్బందులు పడకూడదని, అధికారుల మాటపై, అధికారులపై గౌరవించి మాత్రమే తాము శంకుస్థాపన కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందని, ఎలాంటి భయ భ్రాంతులకు భయపడి కాదని అన్నారు. సోమవారం వాయిదా వేసుకుని రెండు రోజుల తర్వాత శంకుస్థాపన చేసుకోవాలని అధికారులు సూచించడంతో తాము వాయిదా వేసుకున్నామని, అతి త్వరలోనే అనుమతులు పొంది విగ్రహాలు నిర్మించుతామని అన్నారు. విగ్రహాల ఏర్పాటుకు అడ్డుపడుతూ కుళ్ళు రాజకీయాలు చేస్తున్న వారికి, వారికి వత్తాసు పలుకుతున్న వారికి రానున్న రోజుల్లో అంబేద్కర్ వాదులు, ప్రజలు తగిన బుద్ధి చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, మంగపేట రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేష్, వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ యాదవ్, ములుగు జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్ , మాజీ జడ్పీటీసీ తుమ్మల హరిబాబు , జిల్లా నాయకులు తాటి కృష్ణ, చిట్టిమల్ల సమ్మయ్య, కర్రి శ్యాంబాబు, నిమ్మగడ్డ ప్రవీణ్, ఆదివాసి సంఘాల నాయకులు తాటి నాగరాజు, తోలెం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జార్జిరెడ్డి పోరాట స్ఫూర్తే నేటి విద్యార్థుల పోరాటం

- పిడిఎస్యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పవన్‌కుమార్




**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్)**: జార్జిరెడ్డి పోరాట స్ఫూర్తే నేటి విద్యార్థుల పోరాటమని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పిడిఎస్యు అధ్యక్షుడు కే.పవన్ కుమార్ అన్నారు. కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతిని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని పిడిఎస్యు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ నిరంతర పోరాట స్ఫూర్తి కామ్రేడ్ జార్జి రెడ్డి దని, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అనుభౌతిక శాస్త్రంలో బంగారు పతకం పొందిన మేధావి అని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అల్లరి మూకల ఆగడాలు, భూస్వామ్య, కుల దుహంకార, మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా పిడిఎస్యు సంస్థను స్థాపించారని అన్నారు. ఈ తరుణంలో విద్యార్థులు విద్యా వ్యాపారికరణ, కాషాయకరణను జార్జిరెడ్డి స్ఫూర్తితో ప్రతిఘటించాలని, బ్రాహ్మణీయ హిందూత్వ భావజాలానికి వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఇదే జార్జిరెడ్డికి నిజమైన నివాళిని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కార్యదర్శి సాయికృష్ణ, ప్రవీణ్, బీచుపల్లి, గోపి, నిఖిల్, శిఖామణి, నవనీత, కిరణ్, మౌనిక, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# రైతు కుటుంబాన్ని పరామర్శించిన లక్ష్మణ్ బాబు



**మంగపేట, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్)**: ఇటీవల కురిసిన భారీ వర్షానికి పంట దెబ్బతినడంతో ఆందోళనకు గురై మండలంలోని మొట్లగూడెం గ్రామానికి చెందిన రైతు యాలం నర్సింహరావు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్య చేసుకున్న రైతు యాలం నర్సింహారావు కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు సోమవారం పరామర్శించారు. యాలం నర్సింహరావు మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, మంగపేట రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేష్, వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ యాదవ్, ములుగు జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్ , మాజీ జడ్పీటీసీ తుమ్మల హరిబాబు , జిల్లా నాయకులు తాటి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు, నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, కర్రి శ్యాంబాబు, పూజారి శ్రీను, గాదె శ్రీనివాస్ చారి, యలవర్తి శ్రీనివాస్ , ఊడుగుల శ్రీనివాస్, తుక్కాని శ్రీనివాస్, గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# అటవీ గ్రామాల్లో

## జై గాంధీ.. జై భీమ్.. జై సంవిధాన్



**మహాదేవపూర్, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్)**: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలోని అటవీ గ్రామాల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండె బోయిన చిన్నన్న ఆధ్వర్యంలో జై గాంధీ జై భీమ్ జై స్వామి దాని కార్యక్రమాన్ని నిర్వహించారు. టిపిసిసి ఆదేశాలు మంత్రి శ్రీధర్ బాబు సూచనల మేరకుమండలంలోని సర్వాయిపేట, దమ్మూర్, నీలంపల్లి, ముకునూర్ గ్రామాలలో ర్యాలీలు నిర్వహించి మహాత్మా గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కురుసం బుచ్చక్క, మండల ఇంచార్జ్ పులి తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి రామ్మోహన్ రావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగమూర్తి, జిల్లా కార్యదర్శి గుండెబోయిన వెంకటస్వామి, రాజలింగం, ముత్తయ్య, మట్టి మల్లయ్య, రామచంద్రం, సమ్మయ్య, ఎర్ర సమ్మయ్య, ముక్తేష్, నరేష్, లక్ష్మయ్య, తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బైక్ ర్యాలీని ప్రారంభించిన ఎస్సై యాదయ్య



**చింతపల్లి, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్)**: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎర్ర వెంకట ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని స్థానిక ఎస్సై భీమనమోని యాదయ్య సోమవారం ప్రారంభించారు. ఈ ర్యాలీని సుమారు 100 బైక్ లతో చింతపల్లి గ్రామం నుంచి ఎక్స్ రోడ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ కార్యదర్శి మురళీమోహన్, వర్కాల కార్యదర్శి బాలు, వర్కాల మాజీ సర్పంచ్ వింజమూరు రవి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వింజమూరు కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు బావుండ్ల పల్లి చెన్నయ్య, ఎర్ర జగన్ , మాస ని పెద్దయ్య ,ఎలిమినేటి నరసింహ, ఆరకంటి యాదయ్య, ఆరకంటి యాదగిరి, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు గోవిందు యాదగిరి, భోగరాజు మధు, గోవింద రవి, వందనపు ఆంజనేయులు, దాచేపల్లి మధు, సోమరాజు ప్రదీప్, పేర్ల సత్యనారాయణ, నల్ల శంకర్, ఎండి జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా

# ఉచిత రక్త పరీక్షలు




**నేరేడుచర్ల, ఏప్రిల్ 14(నినాదం న్యూస్)**: భారత రాజ్యాంగ నిర్మాత,మహనేత డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం రోజు అంబేద్కర్ ని స్మరించుకుంటూ ప్రపంచ జ్ఞాన దినోత్సవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణం లో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ ఆరోగ్య శిబిరంలో వృద్ధులు,మహిళలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తపోటు,చక్కెర స్థాయి,బరువు వంటి పరీక్షలు చేపించుకున్నారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి,డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు మాట్లాడుతూ....డా. బి.ఆర్.అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన ఆశించిన సమాజ నిర్మాణం దిశగా మనమంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి,కోశాధికారి షేక్ యూసుఫ్,పూర్వ అధ్యక్షులు సుంకరి క్రాంతి కుమార్,చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి,చిలకరాజు,శ్రీను,విశ్వనాథం చిత్రం,బోరబండ్ల మూలగుండ్ల వెంకట్ రెడ్డి,బసవ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దేశం మెచ్చిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్)**: సమాజంలో అట్టడుగు బడుగు, బలహీన వర్గాల పోరాటయోధుడు, దేశం మెచ్చిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ప్రిన్సిపల్ రఘునందన్ అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్యుకేషన్) లో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమాజ నిర్మాణం జరగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ధామ్ సింగ్, యాదగిరి గౌడ్, లెక్చరర్లు రాఘవేంద్ర, మద్దిలేటి, రఘురాం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బలహీన వర్గాలకు రాజ్యాంగం ఒక రక్షణ కవచం

•రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, (ప్రతినిధి, (నినాదం న్యూస్) :** దేశంలోని బలహీన వర్గాలకు రాజ్యాంగం ఒక రక్షణ కవచంలా నిలుస్తుందని, డాక్టర్ అంబేద్కర్ జీవితాన్ని ఆయన పట్టుదల, జ్ఞాన తృష్ణ, పోరాట తత్వాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ సూచించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చందానగర్ డివిజన్ వేమన కాలనీ వీకర్ సెక్షన్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ డివిజన్ మహంకాళి నగర్ చౌరస్తా, మియాపూర్ డివిజన్ ఓంకార్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి ఆయన తన జీవితాంతం అంటరానితనం, కుల వివక్ష వంటి సామాజిక దురాచారాలపై పోరాటం చేస్తూ సమాజంలో వెనుకబడిన వర్గాల వారికి విద్య, సమానత్వం, గౌరవం లభించే విధంగా కృషి చేసిన నాయకుడు అంబేద్కర్ అని అన్నారు. ఆయన చేసిన అవిశ్రాంత కృషి ఫలితంగానే నేడు మన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ అధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, మహిళా మోర్చా, బీజేవైఎం, దళిత మోర్చా, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్):** రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఉదయం ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గం వ్యాప్తంగా రైతులకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం విక్రయించే సమయంలో ధాన్యంలో తేమ శాతం లేకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ రాఘవేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సంజీవరెడ్డి, నరసింహారెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**అల్వాల్, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా అల్వాల్ వెంకటాపురంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ చీఫ్ విప్ మరియు శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సభకు అధ్యక్షత వహించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి గొప్పదనాన్ని వివరించి షెడ్యూల్ కులాల వారికి అందించే సదుపాయాలు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, రాజీవ్ యువ వికాస్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లాంటి కార్పొరేట్ స్కూల్లో ఉండే రిజర్వేషన్లు , ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్షిప్, స్కూలు కాలేజీల్లో సీట్లు, కులాంతర వివాహాలకు పారితోషికాలు, దళిత సంఘాల డి ఎంసి వారి కృషి , మరియు తమిళ్ సోదరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి మల్కాజిగిరి నియోజకవర్గం అల్వాల్ వెంకటాపురం వాస్తవ్యులైన మహనీయులు బివిఎస్ వెంకట్రావు మాజీ మంత్రివర్యులు ఎమ్మార్ కృష్ణ , ప్రజాయుద్ధనౌక గాయకులు గద్దర్, మాజీ ఎమ్మెల్యేలు మల్లేందర్ రావు, చింతల కనకా రెడ్డి, వారిని స్మరిస్తూ అల్వాల్ వెంకటాపురం గడ్డ గొప్పదనాన్ని తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ద్వారా కులాంతర వివాహ వివాహాలు చేసుకున్న దంపతులకు ఎమ్మెల్యే గారి చేతులమీదుగా పారితోషికాలు అందించారు. ఆదివేదంగా వివిధ సేవలో ఉత్తమ సేవలు అందించిన దళితులకు దళిత రత్న అవార్డులు ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా అందజేశారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి ద్వారా అందించే వివిధ పథకాలు అధికారులు వివరించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్పర్సన్ శ్రీమతి డాక్టర్ గుమ్మడి వెన్నెల, ఏసీపీ రాములు, ఆర్డీఓ శ్యాంప్రసాద్ , ఎమ్మార్వో రాములు, కార్పొరేటర్లు చింతల విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్, జితేంద్రనాథ్, కొత్తపల్లి మీనారెడ్డి, గున్నల సునీత, ప్రేమ్ కుమార్, దళిత సంఘాల నాయకులు వెంకటేశ్వర్లు, రాములు అశోక్, శరణగిరి, మాజీ కార్పొరేటర్లు , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారులు, స్థానిక అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అశేష ప్రజాభిమానాన్ని చూరగొన్న మహామనిషి అంబేద్కర్

•పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, (ప్రతినిధి, (నినాదం న్యూస్):** పరిపాలనాదక్షుడుగా అశేష ప్రజాభిమానాన్ని చూరగొన్న మహామనిషి డాక్టర్ బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ అని, నవభారత నిర్మాణం కోసం, ప్రజాస్వామ్యం కోసం, సామాజిక రుగ్మతలు లేని దేశం కోసం ఆయన కృషి అనిర్వచనీయమని, దళిత వర్గాల సముద్ధరణే లక్ష్యంగా జీవించారని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం చందానగర్ డివిజన్ పరిధిలో డా. బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన పటిష్ఠ రాజ్యాంగం వల్లే దేశం సుస్థిరంగా ఉంది అని, సమసమాజ స్థాపన కోసం, సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేని కృషి చేసారన్నారు. పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రత్న డాక్టర్ అంబేద్కర్ దేశం కోసం ఎంతో కృషి చేశారని, రాజ్యాంగం రాసి నవ భారత నిర్మాణ ఆద్యుడు అని అన్నారు. ఈ రోజు సంక్షేమ పథకాలు ప్రతి పేద ప్రజలకు అందుతున్నాయంటే అది అంబేద్కర్ మనకు కల్పించిన హక్కు అని, దేశ విదేశాలు తిరిగి రాజ్యాంగాన్ని రచించిన మేధావి, ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవు భవిష్యత్తు తరాలకు తెలియచేయవలసిన అవసరం ఉంది బాధ్యత అని అన్నారు. ఆయన ఆశయాలను సాధిద్దాం అని, అందుకు ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శం, స్ఫూర్తిదాయకం అని, ఆయన చూపిన బాటలో యువత పయనించాలని నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియచేసారు.ప్రతి ఒక్కరూ అంబేద్కర్ స్ఫూర్తితో అక్షర బాట పట్టాలని, చదువును ఆయుధంగా మలుచుకొని ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాలని, అప్పుడే ఆ మహనీయుడి ఆశయాలకు సార్థకత అవుతుంది అన్నారు. అలా మనం ఎదిగినప్పుడే అంబేద్కర్ కు మన నిజమైన నివాళి అర్పించినట్లని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను నేటితరం కొనసాగించాలి

•నీలం మధు ముదిరాజ్
•చిట్కుల్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి



**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్):** సమాజంలోని అట్టడుగు స్థాయి వారి సాధికారత కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన కృషి మనందరికీ నేటికీ స్ఫూర్తిదాయకమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని తన స్వగ్రామం చిట్కుల్ లో మున్సిపల్ వార్డ్ ఆఫీస్ సమీపంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆ మహనీయుడి జయంతిని పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్, నాయకులు, గ్రామస్థులతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు మరియు కేక్ కట్ చేసి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి, అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారని అన్నారు. ప్రజలంతా మొదట విద్యావంతులైతేనే ఉన్నతమైన సమాజం ఏర్పడుతుందని నమ్మి ఆ దిశగా కృషిచేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అందరికీ దక్కేలా రాజ్యాంగ రూపకల్పన చేశారని తెలిపారు. ఆయన కల్పించిన హక్కుల తోనే నేడు మనమంతా స్వేచ్ఛగా జీవిస్తున్నామని స్పష్టం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కుల మత అసమానతలు లేకుండా స్వేచ్ఛగా జీవించాలని అంబేద్కర్ కలలుగన్నారని నేడు ఆ కలలను నిజం చేసే దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారన్నారు.

ఆ మహనీయుడు ఇచ్చిన స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, సుంకరి రవీందర్,విష్ణువర్ధన్ రెడ్డి,పొట్టి నారాయణరెడ్డి, ఆంజనేయులు, వెంకటేష్, భుజంగం దుర్గయ్య, గోపాల్, చిన్న, అనిల్, రాజు, కృష్ణ, అనిల్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ వ్యక్తి కాదు.. సామాజిక శక్తి

•తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి ఏప్రిల్14,(నినాదం న్యూస్):** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరైనారు. మల్కాజిగిరి నియోజకవర్గం లోని అల్వాల్ పరిధిలో గల వెంకటాపూరం క్రాస్ రోడ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జై భీమ్ జండా ఎగరవేసి జ్యోతి వెలిగించారు. ఏప్రిల్ నెలలో బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే, అంబేద్కర్ ముగ్గురు మహనీయులను మనం స్మరించుకుంటున్నాం అన్నారు. అంబేద్కర్ వ్యక్తి కాదు సామాజిక శక్తి అణగారిన సమాజం అభ్యున్నతి కోసం, సమానత్వంతో సమ సమాజం స్థాపించడం కోసం కలలుగన్న అంబేద్కర్ ఎన్నో పోరాటాలు చేశారు. రాజ్యాంగ నిర్మాతగా ఆయన దేశానికి ఎనలేని సేవ చేశారు. తెలంగాణ లాంటి చిన్న రాష్ట్రాల కోసం సిఫార్సులు చేస్తూ సామాజిక అసమాంతులు తగ్గించేందుకు రిజర్వేషన్లను అమలు చేసిన సారథి అంబేద్కర్.. తెలంగాణ తో పాటు, యావత్ భారతదేశం ప్రపంచంలోనే అంబేద్కర్ జయంతి జరుపుకోవడం మన సమాజానికి గర్వ కారణం అన్నారు. కార్యక్రమంలో డిసిపి కోటిరెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక సారథి చేర్ పర్సన్ పర్సన్ వెన్నెల కిషోర్, కార్పొరేటర్లు సవిత అనిల్, జితేందర్ నాథ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ఆర్డిఓ శ్యాం ప్రసాద్, డి ఎస్ డబ్ల్యూ వినోద్, ఏఎస్డబ్ల్యు పాండు, ఎం ఆర్ ఓ రాములు, కుల సంఘాల నేతలు, వెంకటేశ్వర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సమాన హక్కుల కోసం అంబేద్కర్ అలుపెరగని కృషి

•రాచకొండ కమిషనరేట్‌లో జరిగిన జయంతి వేడుకల్లో సీపీ సుధీర్ బాబు



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్14,(నినాదం న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు నెరెడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశ ప్రజల మధ్య పేద ధనిక, కులమత విభేదాలు లేకుండా అందరికీ సమాన హక్కుల కొరకు అలుపెరుగని కృషి చేసిన భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఈ సందర్భంగా కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అడ్మిన్ ఇందిర ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్





•ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నాచారం, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత భారత దేశ భాగ్య విధాత భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈసీఐఎల్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు జెర్రిపోతుల ప్రభుదాస్, శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామరావు తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నాచారం డివిజన్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అనుఫర్నిచర్ వద్ద జరిగిన కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పోతగాని గోపాల్ గౌడ్, రవి నాయక్, రాగిరి మోహన్ రెడ్డి, నవీన్ కుమార్, మల్కా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్ డివిజన్ లో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. అంబేద్కర్ జయంతి సందర్భంగా మీర్పేట్ – హెచ్ బి కాలనీ డివిజన్ ఇంద్రనగర్ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు ఆదర్శప్రాయుడు అంబేద్కర్

•తెలంగాణ ఫోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి



**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్):** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ... స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్ కొనియాడారు. అంబేద్కర్ ఒక నిష్ణాతుడైన రాజకీయవేత్త, నైపుణ్యం కలిగిన ఆర్థికవేత్త మరియు సామాజిక సంస్కర్త అని, అతను దళిత సమాజ సంక్షేమం కోసం పోరాడాడనీ, అతను అంటరానివారి సమాజం యొక్క ఆర్థిక మరియు సామాజిక సంక్షేమం కోసం తీవ్రంగా కృషి చేశాడనీ అన్నారు. మహిళల హక్కులు మరియు కార్మికుల హక్కుల కోసం కూడా వాదించాడనీ, సెలవు ప్రయోజనాలు, వైద్య సెలవులు, డియర్‌నెస్ అలవెన్స్, ఉద్యోగుల భీమా మరియు తక్కువ పని గంటలను ప్రవేశపెట్టింది కూడా అంబేద్కర్ అని, భారతదేశంలో భారీ కార్మిక సంస్కరణలను తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారనీ, భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాలు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మరియు టీమ్ సభ్యులు శ్రీరామ్, రాకేష్, అత్తర్, రాజేష్, రిషిల్, మనోజ్, విక్కీ ఆదిత్య, రమేష్, పాల్గొన్నారు.

# అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది

•ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
•పటాన్‌చెరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్):** దేశంలోని బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని.. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని.. పటాన్ చెరు పట్టణంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు రూపుమాపి అందరికీ సమ న్యాయం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న రాష్ట్రాల ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని తెలిపారు.. నేటితరం యువత అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్ చెరు సిఐ వినాయక్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, వెంకటేష్, నర్రా బిక్షపతి, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయ సాధన కోసం కృషి చేయాలి

•పిడిఎస్‌యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్





**చేవెళ్ల, ఏప్రిల్ 14(నినాదం న్యూస):** మహనీయుల ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిడిఎస్యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కానాపురం రాజేష్ పేర్కొన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని మరియు కామ్రేడ్ జార్జ్ రెడ్డి వర్ధంతి నీ చేవెళ్ల మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ కాలేజ్ హాస్టల్ లో పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, కామ్రేడ్ జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారతరత్న, సంఘసంస్కర్త, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అస్పృశ్యుల హక్కుల కోసం ఏనలేని పోరాటం చేశారు. అని అన్నారు. అదేవిధంగా 1971 దశకంలో కామ్రేడ్ జార్జి రెడ్డి ఇచ్చిన నినాదం " జీనా హై తో మర్నాసికో, కదం కదం ఫర్ లడ్నా సిఖో " అనే నీనాదంతో విద్యార్థులందరినీ ఒకథాటిపైకి తీసుకువచ్చి ఉస్మానియా యూనివర్సిటీలో పిడిఎస్ సంస్థను స్థాపించి మనువాద అరాచకకు శక్తులు ఆధిపత్యం ఎదిరించి అణగారిన వర్గాల విద్యార్థులకు బిగిపిడికి జెండాను అందించాడు. ఆ తర్వాత జరిగిన క్యాంపస్ ఎలక్షన్లలో విజయ పతాకం ఎగరవేశాడు కామ్రేడ్ జార్జ్ రెడ్డి. శ్రీకాకుళం నక్సల్బరీ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల స్ఫూర్తితో జార్జ్ విప్లవ పంతాను ఎంచుకున్నాడు. అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు : చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు న్యాలట అశోక్, సురేష్, కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్, మండల అధ్యక్షుడు మేతరి అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌బోర్డ్ చట్ట సవరణ అప్రజాస్వామికం

•ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు
•పూలమాలలు వేసి నివాళులర్పించిన ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్



**జవహర్‌నగర్, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్):** డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ లో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 134 జయంతి వేడుకలను జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు సయ్యద్ అధ్యక్షతన ఆ కమిటీ కార్యదర్శి టీ కాలేశా ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ కార్యదర్శి మాట్లాడుతూ డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ ద్వారా రూపొందించిన భారత రాజ్యాంగాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చట్ట సవరణల పేరుతో చట్టబద్ధ రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలను కాలరాయడాన్ని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. గత 11 సంవత్సరాల బిజెపి పాలనలో ముస్లింలు ఏం తినాలి ఎలాంటి గుడ్డలు వేసుకోవాలి అని ప్రకటిత విద్వేష కక్షాపూరితమైన విధానాలతో దాడులకు దౌర్జన్యాలకు పాల్పడుతుందని ఆరోపించారు. నేడు ఏకంగా ముస్లింల ఆర్థిక మూలాలు వారి హక్కుల మీదనే చట్టబద్ధంగానే దాడులు చేయడానికి వక్ఫ్ బోర్డ్ ఆస్తులపై మనువాద మతతత్వ శక్తులకు బహిరంగంగా దాడులు చేయడానికి ఇచ్చిన ఇలాంటి చట్టబద్ధ లైసెన్స్ చర్యలు అ ప్రజాస్వామికమని అమానుషమని కాలేశా పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలకు పూర్తి విగాథం కలిగించే ఈ చర్యలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని విజ్ఞప్తి చేశారు. బోర్డు సభ్యుల్లోని కొంతమంది అవినీతి పరుల చర్యలతో వక్ఫ్ బోర్డ్ ఆస్తులను కాజేస్తున్నారనే పేరిట కేంద్రమే నేరుగా వక్ఫ్ బోర్డ్ ఆస్తులను తమ ఆధీనంలో ఉంచుకొని దానిపై అన్య మతస్తులకు చెందిన వారిని బోర్డు సభ్యులుగా కొనసాగించి ఏవైనా సమస్యలు ఉంటే ఒక జిల్లా కలెక్టర్ మాత్రమే పరిష్కరిస్తారని చెప్పడం విడ్డూరంగా ఉందని ఇది కుట్రపూరితమైన చర్య తప్ప మరొకటి కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం సామాన్య ముస్లిం పేద ప్రజలకు మహిళలకు ఉపయోగపడేలా చట్ట సవరణ చేసామని నమ్మించేలా ఉన్న కట్టుకథలు అబద్ధాలు అని గొర్రె కసాయి వాడిని నమ్మినట్టుగా ఉన్నాయని ఎద్దేవ చేశారు. ఒక మతానికి చెందిన ఆస్తులపై మరో మతానికి చెందిన వ్యక్తుల ప్రమేయం ఉండడం భారతదేశ సౌభ్రాతృత్వానికి లౌకస్ఫూర్తికి పూర్తి విఘాతం అన్నారు. ఇప్పటికే రాష్ట్ర హక్కులను కాలరాచిన కేంద్ర ప్రభుత్వం కనీసం వక్ఫ్ బోర్డ్ పై కూడా రాష్ట్రాలకు ఎలాంటి సంబంధం హక్కులు లేకుండా చట్టం చేయడం వెనక ముస్లిం సమాజాన్ని అన్ని రకాలుగా దెబ్బ కొట్టి బానిసలుగా మార్చాలన్న మతతత్వ పార్టీ బిజెపి ప్రభుత్వం కుట్ర అని ఇది ఇంతటితో ఆగదని అది క్రిస్టియన్ లాంటి ఇతర మైనార్టీ మతాలకు చెందిన ఆశలను కూడా కొల్లగొట్టి ఒకే మతం ఒకే జెండా ఒకే దేశం అని కొంతమంది ఆశించిన మనవాద రాజ్యాంగ విధానాన్ని అమలులో పరిచే భాగంగానే ఈ కుట్ర జరుగుతుందని దుయ్యబట్టారు. అందుకే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అన్ని మతాల స్వేచ్ఛ స్వతంత్రాలను సమానత్వాన్ని అందించిందని వెల్లడించారు. అది నేడు సవరణల పేరుతో తీవ్ర ప్రమాదానికి గురవుతున్న నేపథ్యంలో రాజ్యాంగ పరిరక్షణకు మరో స్వాతంత్ర పోరాటాన్ని సంఘటితంగా ఉద్యమించవలసిన అవసరం నేడు ప్రతి భారతీయ పౌరుడు పైనే ఉందని ఈ విషయాన్ని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ గుర్తు చేస్తున్నదని టీ . కాలేశా పేర్కొన్నారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా పూలమాలలు వేసి వందనం సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మహమ్మద్ మోహినుద్దీన్, ఇష్టు షేక్షావలి, ముస్లిం కమిటీ సభ్యులు మహమ్మద్ వహీద్, షేక్ ముర్తాజా, అజ్మతుల్లా, హైదర్, తౌలాత్ బేగం, ఇస్రా, నసీం, అంజుమ్, మన్సూర్ ఫరీదా , కైరున్, రుక్సానా, హసీనా, సాజిదా, రజియా బేగం, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం గడువు పొడిగింపు

- అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోండి
- ఏఎంసీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం



**జమ్మికుంట, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతి యువకుల ఉపాధి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం బ్యాంకు లోన్స్ గడువు ఈనెల 14 నుండి 24 వరకు పొడిగింపును నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో నడవాలని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు సోమవారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రజా పాలన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ మంత్రి వర్గం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న యువతి యువకులను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ్ యువ వికాసం పథకం కోసం తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో 6000 కోట్లను కేటాయించడం జరిగిందని గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 9 సంవత్సరాల పరిపాలనలో యువతి యువకులు ఉన్నత చదువులు చదివినప్పటికీ ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు నిరుద్యోగ యువతీ యువకుల ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చిన ప్రజా పాలన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు లకు హుజురాబాద్ నియోజకవర్గం నిరుద్యోగ యువతి యువకుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న మాజీ కౌన్సిలర్

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**జమ్మికుంట, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డ్ ధర్మారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గౌడుగు లింగయ్య కుటుంబాన్ని పరామర్శించి వారికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం 50 కేజీల బియ్యాన్ని అందించి మానవత్వం చాటుకున్న వార్డు కౌన్సిలర్ బొంగోని వీరన్న గౌడ్. ఇటీవల మరణించిన లింగయ్య కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపి 5వేల ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యాన్ని అందించి ఆ కుటుంబానికి అండగా ఉంటానని లింగయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## చలివేంద్రం ఏర్పాటు



**జమ్మికుంట ఏప్రిల్ 14 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలం లోని పెద్దంపల్లి గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రోజున దొడ్డె లావణ్య-సుధాకర్ గార్ల సౌజన్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ కార్యదర్శి ప్రదీప్ మాట్లాడుతూ బాలవికాస ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలలో భాగంగా బాటసారుల దాహాన్ని తీర్చేందుకు బాలవికాస సంస్థ మహిళలు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని , ఇలాంటి కార్యక్రమం మా గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన,కోఆర్డినేటర్ స్వాతి, మామిడి తిరుపతిరెడ్డి, ఎగిత కుమార్ వందలాది మంది మహిళలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని రచించిన అపర మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్



**జమ్మికుంట, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్) :** అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని భారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మానవతావాది మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని వెంకటేశ్వర్ల పల్లె గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ, దళిత జాతిలో పుట్టిన ఆణిముత్యం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారు ఈ సందర్భంగా కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని రచించడం కోసం వివిధ దేశాల రాజ్యాంగాన్ని పరిశీలించి భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం ద్వారానే ఈరోజు భారతదేశంలోని అన్ని వర్గాల వారు లబ్ధి పొందుతున్నారని ఆయన తెలిపారు. సమాజంలో అన్ని వర్గాలకు ఆర్థిక స్వేచ్ఛ ఉన్నప్పుడే సామాజిక న్యాయం దొరుకుతుందని ఆయన సూచించారు భారత రాజ్యాంగ రచనల్లో చిన్న రాష్ట్రాలతోనే భారతదేశం అభివృద్ధి సాధిస్తుందని ఆనాడే పాలతో దేశ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారని శ్యామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సంపత్ రావు ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ నాయకులు పుల్లూరు ఈశ్వర్ కొట్టాల మల్లేష్ దళిత నాయకులు రాచపల్లి వెంకటేష్ కొమురయ్య రాజకుమార్ రాజమౌళి శ్రీనివాస రవీందర్ సతీష్ తిరుపతి సమ్మయ్య ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేసిన బిజెపి నేతలు



**జమ్మికుంట, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్) :** అపర భద్రాద్రి ఇల్లంతకుంట దేవస్థానంలో ఆదివారం జరిగిన పెద్ద రథం కార్యక్రమానికి హాజరైన భక్తులకు బిజెపి నేతలు సుమారు ఐదు వేల మజ్జిగ ప్యాకెట్లను అందించారు. ఇల్లంతకుంట మండలాధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేయగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ భక్తుల దాహార్తి తీర్చేందుకు 5 వేల మజ్జిగ ప్యాకెట్లను పంపించాడని వాటిని భక్తులకు అందజేయడం జరిగిందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు కంకణాల రవీందర్రెడ్డి ఎండి షఫీ అభ్యర్థి రెడ్డి బొమ్మాడి శ్రీధర్ రెడ్డి రావుల విజయ్ బాబు మురారి గోపాల్ ఉప్పు దుర్గయ్య కొక్కుల దేవేందర్ జంగం సమ్మయ్య చదువు సాయి రెడ్డి తదితల పాల్గొన్నారు.

## యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాల పంపిణీ



**కరీంనగర్, ఏప్రిల్ 14(నినాదం న్యూస్):** చిన్ననాటి నుండే విద్యార్థులకు విషయాలను చాలా సమగ్రంగా, సృజనాత్మకంగా తెలియపరచి నట్లయితే వారికి విషయాల పట్ల పట్టు పెరుగుతుందని, వివిధ స్థాయిలలో నిర్మింపబడే పలు పోటీలలో విజయాలను చాలా సులభంగా సాధించగలుగుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక భగత్ నగర్ లో గల అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి గ్రాడ్యుయేషన్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యత విద్యను అందించడం ద్వారా వారికి పలు విషయాలలో పట్టు వస్తుందని, విషయాల పట్ల పరిజ్ఞానం పెంచుకోవడంతో వివిధ పోటీ పరీక్షలలో అగ్రగామిగా ఉంటారని చెప్పారు. తల్లిదండ్రులు సైతం పిల్లలకు వారికి ఇష్టమైన రంగాలలో సముచితంగా ప్రోత్సాహాన్ని అందించి ముందంజలో నిలపాలని సూచించారు. ప్రాథమిక దర్శనం ఉండే విద్యార్థుల్లో చైతన్య నింపడానికై మరియు పై చదువుల్లో సైతం విజయం పరంపరను కొనసాగించడానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను ప్రధానం చేయడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను పంపిణీ చేయడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ చాలా చక్కటి ఆదర్శనీయమైన కార్యక్రమాన్ని చేపడుతున్న నరేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నాటికలు నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలతో యువత ముందుకు సాగాలి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య



**జమ్మికుంట, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని స్పందన బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తాన్ని అందించిన కాంగ్రెస్ నేత పాతకాల ప్రవీణ్. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్మికుంట మాజీ సర్పంచ్ పొన్నగంటి మల్లయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ సజ్జు హాజరై మాట్లాడుతూ, యువ నాయకుడు పాతకాల ప్రవీణ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తాన్ని దానం చేయడం గొప్ప విషయం అని రక్తదానం చేయడం వల్ల అత్యవసర సమయాల్లో ఎంతోమందికి ప్రాణదానం చేయడం జరుగుతుందని ఇలాంటి గొప్ప నిర్ణయం తీసుకోవడం అభినందించ దగ్గ విషయమని వారు తెలిపారు. నేటి యువత అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఎస్టీ సెల్ జిల్లా స్నేహితులు మానుపాటి సూర్య పవన్ కళ్యాణ్ శ్రీకాంత్ ఓంకార్ వెంకటేష్ సురేష్ శ్యామ్ అక్రమ్ అజయ్ వంశీ అఖిల్ కిరణ్ వీరందరూ కూడా రక్తదానం చేసి పదిమందికి ఆదర్శంగా నిలిచారు. వీరిని అభినందించిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు శనిగరం తరం అంబాల తరుణ్ సలిగంటి సతీష్ రాచపల్లి రజిని కుమార్ సురేష్ ఇతరులు ఉన్నారు.

## డిసిసి కార్యాలయంలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**కరీంనగర్, ఏప్రిల్14(నినాదం న్యూస్):** డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ , నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం , జిల్లా ఆర్.టి.ఏ మెంబర్ పడాలరాహుల్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆల్ఫోర్స్ నరేందర్‌తో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూల మా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కోర్టు చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు ఏర్పాటుచేసిన కేకును ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లతో కలిసి కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అవార్డు గ్రహీత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని నేడు దళిత బడుగు బలహీన వర్గాల వారు, అగ్ర కులాల పేదలు అన్ని వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు.

ఈ కార్యక్రమాలలో జిల్లా కాంగ్రెస్ ఎస్ సి సెల్ చైర్మన్ కోర్వి అరుణ్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కర్ర సత్య ప్రసన్న రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ యం. డి.తాజ్, జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృపాసాగర్, కోడూరి రవీందర్ గౌడ్, ఏయం.సి చైర్మన్ పులి కృష్ణ, నాయకుల బోనాల శ్రీనివాస్, వంగల విద్యాసాగర్, ఖరోద్దీన్, కల్వల రామ్ చందర్, జీ.డి.రమేష్, ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, సలీమొద్దీన్, రాజ్ కుమార్, ములకల కవిత, పొన్నం మధు, దండి రవీందర్, కీర్తి కుమార్, గంగుల దిలీప్, జ్యోతి, పద్మ, మాదాసు శ్రీనివాస్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు




**జమ్మికుంట, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్):** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ రమేష్ బాబు, ప్రజా ప్రతినిధులు పోడేటి రామస్వామి,మారపెల్లి బిక్షపతి, పొనగంటి మల్లయ్య, శీలం శ్రీనివాస్, దేశిని కోటి, సుంకరి రమేష్, గుడెపు సారంగపాణి, , శ్రీరామ్ శ్యామ్, కొలకని రాజు, పొనగంటి సారంగం, పాత సత్యం,సాయిని రవి, శ్రీపతి నరేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతరత్న, బహుభాషా కోవిదుడు, అంబేద్కర్ అంటే ఒక్క నం అని, రాజ్యాంగ నిర్మాత, ఓటు హక్కు అనే గొప్ప అవకాశం కల్పించిన వ్యక్తి అని వారు అన్నారు. ఈ స్వేచ్ఛాయుత వాతావరణంలో మనం నివసిస్తున్నామంటే అంబేద్కర్ చేసిన కృషిని వారు కొనియాడారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక కులానికి, ఒక మతానికి మాత్రమే రాజ్యాంగం రచించలేదు. అన్ని వర్గాల వారికి రాజ్యాంగంలో రచించిన ఆర్టికల్ ల ద్వారా ప్రతి ఒక్కరికి గొప్పగా ఉంటున్నాం. ప్రతి పౌరునికి రాజ్యాంగ హక్కులు ఉన్నాయని వారు అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో ఆయన కృషిని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీల నాయకులు, మున్సిపల్ అధికారులు మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ నరేష్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణీ, వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ ఇన్ స్పెక్టర్ సదానందం లతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**కరీంనగర్, ఏప్రిల్ 14(నినాదం న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలంలోని చెర్లబుత్కూరు గ్రామంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు కాంరెడ్డి రాం రెడ్డి , గ్రామశాఖ అధ్యక్షులు నారాయణ, నరేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అపర భద్రాద్రిలో భక్తులకు తప్పని తిప్పలు



- ఉత్సవ ఏర్పాట్లలో కనిపించిన అధికారుల నిర్లక్ష్యం
- స్వామి వారి దర్శనానికి ఎండలో నిలబడిన భక్తులు

**జమ్మికుంట, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్):** అపర భద్రాద్రిగా పేరుపొందిన శ్రీ ఇల్లంతకుంట సీతారాముల దర్శనం కోసం వచ్చిన భక్తులు కనీస సౌకర్యాలు లేక ఎర్రటి ఎండలో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శ్రీ సీతా రామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన చందరతోత్సవం పై కొలు వుదీరిన సీతారాములను దర్శించుకునేం దుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సం ఖ్యలో తరలివచ్చారు. గతంలో కంటే కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో దేవాలయ కమిటీ తోపాటు అధికారులు తగిన ఏర్పాట్లు చేయకపోవడం వల్ల ఎర్రటి ఎండలో భక్తులు దర్శనం కోసం క్యూ లైన్ లో నిల బడ్డారు. దేవాలయ ప్రాంగణంలో త్రాగునీటి వసతి సరిగా లేకపోవడంతో భక్తులు ఇబ్బం దులు పడటంతో పాటు సీతారాములను దర్శించుకునేందుకు భారీగా బారులు తీరిన భక్తుల కోసం పెండ్యాల ఏర్పాటు చేయకపో వడంతో ఎండలోనే నిల్చుని ఉండిపోయారు. క్యూలైన్ల వద్ద సైతం సరైన ఏర్పాట్లు లేవని అధికారులు భక్తులకు వసతులు ఏర్పాటు చే యడంలో విఫలమయ్యారని పలువురు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో సుధా కర్ మాట్లాడుతూ గతంలోకంటే ఎక్కువసంఖ్యలో భక్తులు తరలి రావడంతో సమస్య ఏర్పడిందని తిరిగి ఇలాంటి సమస్య ఏర్పడకుండా అన్ని రకాల చర్యలుతీసుకుంటామని తెలియజేశారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాచపల్లి సాగర్




**జమ్మికుంట, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్):** తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి రాచపల్లి సాగర్ అధ్వర్యంలో సోమవారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా స్థానిక జమ్మికుంట మోత్కులగూడెం చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించినట్లు ఆయన ఒక ప్రకటన తెలిపారు. అనంతరం పట్టణంలోని స్పందన ఆనాధ ఆశ్రమంలో అక్కడ ఉన్నటువంటి పిల్లలతోని కేక్ కట్ చేపించి తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం స్థానిక స్పందన ఫౌండేషన్‌లో రక్తదానం చేసిన రాచపల్లి సాగర్ గారు మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుల్యాల నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు పొడెటి వేణు జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్ మండల నాయకులు కొలుగురి రవీందర్,కవ్వంపెల్లి నవీన్ రాచపల్లి రజినికుమార్ అంబాలా అరుణ్ రాసపల్లి సురేష్ పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

### పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల నినాదం న్యూస్ ఏప్రిల్ 14 :** పట్టణంలోని బస్టాండ్ కూడలిలో ఉన్న అంబేద్కర్ 134 వ జయంతిని జువ్వాడి కృష్ణా రావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశంకు రాజ్యాంగం రచించి ఇచ్చాడని, ఆయనను దేవుడు మనకు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మాజీ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, పుప్పాల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు .

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**వెల్గటూర్,ఏప్రిల్14(నినాదం న్యూస్):** డా బి ఆర్ అంబెద్కర్ 134వ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి.మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ చైర్మన్ రేగుంట నర్సయ్య ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు,వివిధ సంఘాల చైర్మన్లు,యువత అధిక సంఖ్యలో హాజరయ్యారు.అంబేద్కర్ ఆశయాలను యువత పుణికిపుచ్చుకొని,ఉన్నత లక్ష్యాలను సాధించాలని పలువురు నేతలు సూచించారు.కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటి పర్తి శైలెందర్ రెడ్డి, కొమ్ము రాంబాబు,మెరుగు మురళీ,సందీప్ రెడ్డి, ఉదయ్, మెరుగు నరేష్,రమేష్,కమిటీ సభ్యులు ,అధికారులు, దళిత సంఘాల నాయకులు, యువజన సంఘాలు, ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

### ఎంప్లాయ్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్14(నినాదం న్యూస్):** అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను టీఎన్జీవో భవన్లో ఘనంగా నిర్వహించారు

ఈ సందర్భంగా ఎంప్లాయ్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మాట్లాడుతూ, బడుగు బలహీన అణగారిన వర్గాల వారు అభివృద్ధి చెందాలంటే బాగా చదువుకోవడమే ఏకైక మార్గమని అందరికీ విద్య అందుబాటులో ఉండాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరుకున్నారని అణగారిన వర్గాల వారికి ఆలయ ప్రవేశం పాఠశాలల్లో చదువు త్రాగునీరు అందించే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తీవ్రంగా కృషి చేశారన్నారు అజ్ఞానవంతుడు మోసపోతాడు విజ్ఞానవంతుడు మోసపోడు తనకోసం జీవించేవాడు తనలోనే నిలిచిపోతాడని జనం కోసం జీవించేవాడు జనంలో నిలిచిపోతాడని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బలంగా నమ్మేవారు అన్నారు. సమాజం లోనోరులేని మేకలను మాత్రమే బలిస్తారని గర్జించే సింహాలను ఎవరు బలించలేరని అందుకే అందరూ విజ్ఞానవంతులు కావాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బలంగా కోరుకునేవారని అన్నారు ఎప్పుడైతే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయో అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని బలంగా నమ్మేవారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. వారు భౌతికంగా లేకపోయినా వారు మన భారతదేశానికి చేసిన సేవలు మనకు చిర స్మరనీయమని వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామన్నారు ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగెం లక్ష్మణరావు టీజీవోల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ కార్యదర్శి డా. అరవింద్ రెడ్డి కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహ స్వామి గూడ ప్రభాకర్ రెడ్డి సర్దార్ హర్మీందర్ సింగ్ టీఎన్జీవోల సంఘం పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి నాయకులు సరిత కామ సతీష్ సుధాకర్ రెడ్డి రోహిత్ కుమార్ మహ్మద్ అజ్గర్ లక్ష్మారెడ్డి విజయ్ కుమార్ రాజేశ్వర రావు రాంమోహన్ నకీర్తి కరుణాకర్ నారాయణ లవ కుమార్ కమలాకర్ శంషుద్దీన్, వివిధ డిపార్ట్మెంట్ల అధ్యక్ష కార్యదర్శులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలి

### అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఘన నివాళి



**కరీంనగర్, ఏప్రిల్ 14(నినాదం న్యూస్):** అంటరానితనం, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా కోసం, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని నరేందర్ రెడ్డి కొనియాడారు.. సోమవారం కొత్తపల్లిలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వి నరేందర్ రెడ్డి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి వారందించిన కృషిని స్మరించుకున్నారు. భారత దేశ స్వపరిపాలన ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని తీర్చిదిద్దారని పేర్కొన్నారు.ముందుచూపుతో బాబా సాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని పునరుద్ఘాటించారు.

# అడవి సిగలో 'విప్ప' సుగంధాలు



- అటవీ గ్రామాల్లో విప్పపూల సీజన్
- గిరిజన బిడ్డలకు వేసవిలో ఉపాధి
- విప్పపువ్వుతో ఎన్నెన్నో లాభాలు

**అటవీ గ్రామాల్లో విప్పపూల సందడి మొదలైంది. విప్పపూల వేటకు గిరిజనులు అడవి బాటపడుతున్నారు. ఎండాకాలంలో తమకు కల్పతరువుగా భావించే విప్పపూల కోసం మండుటెండలను సైతం లెక్క చేయకుండా సేకరిస్తున్నరు. అడవుల్లో ప్రకృతి సహజ సిద్ధంగా పెరిగే విప్పచెట్టు గిరిజనులకు ఆశాదీపంగా మారింది. ఈ సీజన్ కోసమే కొన్ని కుటుంబాలు వేచి చూస్తాయంటే విప్ప పూలు వారికి ఎంతటి ఆదాయాన్నిస్తాయో అర్థం చేసుకోవచ్చు. ఈ క్రమంలోనే గిరిజనులకు ఎన్ని అత్యవసర పనులున్నా అందరు కలసి తెల్లవారు జామున తట్టలు, బుట్టలు అంబలి బుర్రతో విప్పపూలు ఏరేందుకు అడవికి వెళ్తరు. తెల్లవారు జామున కోడి కూయగానే అడవికి వెళ్లి పది గంటలయ్యే సరికి విప్పపూలు ఏరుకుని తిరిగి ఇండ్లకు చేరుకుంటరు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లోని అటవీ గ్రామాల్లో విప్పపువ్వు పుష్కలంగా లభిస్తున్నది. ఈ ప్రాంతంలో వేలాది మంది గిరిజనులు అటవీ ఉత్పత్తులను సేకరించి ఉపాధి పొందుతున్నరు. అయితే అటవీ ప్రాంతంలో విప్పపువ్వును ఈ ప్రాంత గిరిజనులు సేకరించి జీవనం కొనసాగిస్తున్నరు.**

- జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం)

### సీజన్ షురైంది ..!

జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలోని ఆయా మండలాల గిరిజన గ్రామాల్లో గిరిజనులు విప్పపూలు ఏరుతున్నరు. వరి, మొక్కజొన్న, మిర్చి పంటల్లాగే ఎండాకాలంలో విప్పచెట్టు పూత, కాతలతో నిండి ఉంటాయి. మార్చి చివరి వారంతో పాటు, ఏప్రిల్, మే నెలలకు అడవి బిడ్డలు విప్పపూల సీజన్ గా పేరుంది. ఈ కాలాన్నే అడవి బిడ్డలు విప్ప సీజన్ గా చెప్పుకుంటరు. ఇది వారికి రెండో పంటగా చెప్పుకోవచ్చు. సహజ సిద్ధంగా దొరికే విప్పపూలు పలు రకాలుగా ఉపయోగపడుతున్నయి.



### విప్పపూవుతో అంబలి, అన్నం..!

గిరిజనులు సేకరించిన విప్పపూలను ఎండబెట్టి దానిలో పుప్పొడి రేణువులు పోయే వరకు కర్రమొ మొద్దులతో భూమిపై బాదుతారు. దీనిని చెరిగి గుమ్ము ల్లో, తట్టల్లోనూ అడుగున ఆకులు వేసి తొక్కుతారు. మధ్యమధ్యలో ఎండబెట్టిన వేప ఆకులను చల్లుతారు. దీని వల్ల విప్పపువ్వు ఎక్కువ కాలం నిలువ ఉంటుంది. దీంతో వానాకాలంలో చిక్కుడు గింజలు, అలుచందలు కలిపి ఉడికించి అంబలి కాస్తారు. విప్పపువ్వు కలిపి అన్నం వండుతారు. మరికొందరు గిరిజనులు విప్ప ఉండలను అల్పాహారంగా తీసుకుంటారు. మిప్పపూలను పెంకుల్లో వేయించే సమయాన దంచిన వెల్లుల్లి, మిర్చి, అల్లం కలుపుతారు. అన్ని కలిసి మోదుగు ఆకుల్లో ఉండలుగా చుడుతారు. ఈ ఉండలను నేతితో, విప్ప నూనెతో తయారు చేసి అల్పాహారంగా తింటారు. విప్పపువ్వుతో సారా తయారు చేసి తాగుతారు. విప్పబద్దల నుంచి నూనె తీసి వంటలోనూ, దీపం చమురుగా వాడుతారు. అటవీ ప్రాంతానికి మేతకు వెళ్లే మేకలు, గొర్రెలు, పశువులు ఇప్పుపువ్వును పుష్కలంగా తింటాయి.

### పెట్టుబడిలేని పంట..!



విప్పపువ్వు నెల రోజుల పాటు మాకు పెట్టుబడిలేని పంట. పొద్దుగాలనే ఇంటిల్లిపాది అడవికి వెళ్లి విప్పపువ్వు ఏరుకుని వచ్చి వేరే పనులు కూడా చేసుకుంటం. చాలా కుటుంబాలు విప్పపువ్వు ఏరుకుని ఉపాధి పొందుతాయి. ప్రతి ఏటా విప్ప సీజన్లో ఆదాయం పొందుతున్నం.

**-గుజురోత్ రాజమ్మ, గిరిజనురాలు రెడ్డిపల్లి**

### విప్పపూలతో లాభాలు..!



ఈ సీజన్ లో పొద్దుగాల పుంజు కూయగానే లేచి అడవికి వెళ్లి విప్పపూలను ఏరుకొస్తం. వారం రోజుల పాటు విప్పపూలను ఆరబెట్టి ఎండనంక అమ్ముకుంటం. ఇలా వచ్చిన డబ్బులతో అవసరాలు తీర్చుకుంటాం. దగ్గరలో ఉన్న జీసీసీ దుకాణంలో గవర్నమెంట్ మద్దతు రేటుకు అమ్ముకుంటున్నం. ఎండాకాలంలో నెల రోజులు ఉపాధి దొరుకుతుంది.

**- మడప సమ్మక్క,గిరిజనురాలు కోణంపేట**

### విప్పతో మందుల తయారీ..!

వైద్యశాస్త్రంలో కూడా విప్పచెట్టుకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అయుర్వేదంలో మాధుక వృక్షమని అంటారు. దీన్ని శాస్త్రీయ నామం 'గ్లిజేరియా గ్లాబ్రా' మేడికేటెడ్ ఆయుర్వేదిక్ లో కూడా దీన్ని వాడుతారు. విప్పను మందుల తయారీకి కూడా ఉపయోగిస్తారు. విప్పపూల నుంచి తీసిన తైలాన్ని పక్షవాతం తదితర వ్యాధులకు ఉపయోగిస్తారు. అభ్యంగ స్నానం (మాలిష్)కు కూడా దీన్ని ఉపయోగిస్తున్నారు. విప్పబద్ధలను సబ్బుల తయారీలో, ఎరువులుగానూ వాడుతారు. విప్పపూలతో పళ్లను తోముకో వడం వల్ల దగ్గు సంబంధమైన వ్యాధులు దంతరోగాలు రాకుండా నివారించవచ్చు. ప్రధానంగా విప్పపూలతో తయారైన సారాను తాగితే



వృద్ధాప్య లక్షణాలు త్వరగా రాకుండా ఉంటాయని గిరిజనులు విశ్వసిస్తారు. రసాయనిక చికిత్స, ఆయుర్వేద చికిత్స, మరికొన్ని మందుల్లోనూ దీన్ని వాడతారు. మృత సంజీవని, కర్పూరా నవమువంటి ఆయుర్వేదిక్ మందుల్లో కూడా దీన్ని ఉపయోగిస్తారు .

### ఎన్నెన్నో పోషక విలువలు..!

అటవీ ప్రాంతంలో లభించే విప్పపూలు, గింజల నుంచి తీసిన నూనెలో ఎన్నో పోషక విలువలు ఉన్నట్లు తేలింది. భారతదేశంలో లభించే పండ్లు, వాటి పోషక విలువలు నివే దికధారంగా, భారత శాస్త్రీయ, సాంకేతిక మంత్రిత్వశాఖ సహకారంతో నిర్వహించిన పరిశోధనలో ఎండిన విప్పపూల నుంచి పంచధారను తయారు చేసి దానితో చాక్లెట్జామ్, కేక్లను తయారు చేసే విధానాన్ని కనిపెట్టి 1999లో పేటెంట్ కోసం అప్లై చేశారు. వంద గ్రాములు ఎండిన విప్పపూలలో మాయిశ్చర్ 11.41, ప్రొటీన్స్ 4.67. కార్బోహైడ్రేట్స్ 68, కాల్షియం139, పాస్పరస్ 137, ఫైబర్ 1.19 శాతం పోషక విలువలు ఉంటాయి.



# మీ డైట్‌లో ఇవి ఉంటే బరువు పెరగరు..!

**పెళ్లి అనంతరం మహిళల జీవన విధానం ఒక్కసారిగా మారిపోతుంది. కొత్త బాధ్యతలు, కొత్త వాతావరణం, కొత్త సంబంధాలు అన్నీ కలిపి ఆమె జీవితంలో బహుళ మార్పులు తీసుకువస్తాయి. ఈ మార్పుల ప్రభావం ఆహారపు అలవాట్లపై కూడా పడుతుంది. అనేక సందర్భాల్లో పెళ్లి తర్వాత మహిళలు బరువు పెరగడం సహజంగా జరుగుతుంది. అయితే కొన్ని చిన్న చిన్న మార్పులతో ఈ బరువు పెరుగుదలపై నియంత్రణ సాధించవచ్చు. ఆ మార్పులు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.**



పెళ్లయ్యాక ఎక్కువ మంది మహిళలు కుటుంబ సభ్యులతో కలిసి తరచూ వివిధ ఆహార కార్యక్రమాల్లో పాల్గొంటారు. బంధువుల ఇంట్లో విందులు, పార్టీల్లో భోజనాలు ఇలా తరచూ జరుగుతుంటాయి. ఈ సందర్భాల్లో ఇది నాకు చాలా ఇష్టం, ఇది తినడం తప్పేలా లేదు అనే భావనతో అన్నీ ఎక్కువగా తినకండి. లిమిటెడ్ గా తినడం వల్ల రుచిని అనుభవించగలుగుతారు. అదే సమయంలో బరువు పెరిగే ప్రమాదం కూడా ఉండదు.

భోజనం మొత్తాన్ని తగ్గించుకోవాలంటే మొదట తేలికపాటి ఆహారాన్ని తీసుకునే అలవాటు పెంచుకోవాలి. ఉదాహరణకు తాజా కూరగాయలతో తయారైన సలాడ్లు, వెజిటబుల్ సూప్ లేదా పండ్ల చాట్ వంటివి ముందుగా తినడం మంచిది. ఇవి కడుపుని కొంతవరకూ నింపేసి తర్వాత ఎక్కువగా అన్నం తినకుండా నియంత్రించగలవు. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది.

నీరు తక్కువగా తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లక బరువు పెరగడానికి కారణమవుతుంది. రోజంతా కనీసం 8-10 గ్లాసుల నీరు తాగాలి. ఇది శరీరంలోని టాక్సిన్లను తొలగించి మెటబాలిజాన్ని మెరుగుపరుస్తుంది.

పెళ్లైన కొత్తలో మిఠాయిల విందులు ఎక్కువగా ఉంటాయి. ప్రతి ఒక్కరూ స్వీట్స్‌తో ఆదరిస్తారు. అయితే వీటిని పరిమిత మోతాదులోనే తినాలి. తరచుగా మిఠాయిలను తీసుకోవడం వల్ల శరీరంలో చక్కెర స్థాయిలు పెరిగి కేలరీలు అధికంగా చేరతాయి. ఇది బరువు పెరగడానికి దారితీస్తుంది.

నిత్యం కనీసం 30 నిమిషాలు నడవడం చాలా మంచిది. ఈ సమయాన్ని జీవిత భాగస్వామితో గడిపితే మరింత మంచిది. ఒకవైపు ఆరోగ్యానికి మేలు చేస్తుంది, మరోవైపు రిలేషన్‌షిప్ బలపడుతుంది. వాకింగ్ వల్ల శరీరం చురుకుగా ఉంటుంది, క్యాలరీలు ఖర్చవుతాయి.

వాకింగ్‌కు తోడు కాస్త శారీరక వ్యాయామం చేస్తే శరీరం మరింత ఆరోగ్యంగా ఉంటుంది. యోగా, బ్రిస్క్ వర్కౌట్స్, స్ట్రెచింగ్ వ్యాయామాలు శరీరాన్ని సజీవంగా ఉంచుతాయి. రోజూ కనీసం 20 నిమిషాలు ఫిజికల్ యాక్టివిటీ కోసం కేటాయించండి.

రోజూ తీసుకునే భోజనంలో పచ్చికూరగాయలు, మిలెట్లు, చిక్కుడు గింజలు వంటి ఫైబర్ అధికంగా ఉండే పదార్థాలను చేర్చాలి. ఇవి జీర్ణం బాగా అవుతాయి, అలసట రాకుండా చేస్తాయి. హెల్తీ ఫ్యాట్స్ ఉన్న పదార్థాలు కూడా శరీరానికి మంచి శక్తిని అందిస్తాయి.

మార్కెట్‌లో దొరికే ప్యాకెట్ జ్యూసులు, ఎనర్జీ డ్రింక్స్‌లో అధికంగా చక్కెర, కలరింగ్ ఏజెంట్లు ఉండటం వల్ల అవి బరువు పెరగడానికి దోహదపడతాయి. వీటి బదులు ఇంట్లోనే తాజా పండ్ల రసాలు తాగడం మంచిది. ఇది సహజంగా శక్తిని ఇస్తుంది. ఈ చిట్కాలతో మన జీవన విధానంలో చిన్న చిన్న మార్పులు చేస్తే పెళ్లి తర్వాత బరువు పెరగకుండా ఆరోగ్యంగా జీవించవచ్చు.

# భారత్‌లో డీజిల్‌కు డిమాండ్ తగ్గుతోంది..!

**ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో డీజిల్ డిమాండ్ తగ్గింది. ఆర్థిక వ్యవస్థ మందగమనం, క్లీన్ ఎనర్జీ వినియోగం పెరగడమే దీనికి ప్రధాన కారణం. పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ సెల్ విడుదల చేసిన తాత్కాలిక డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో (ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు) డీజిల్ వినియోగం కేవలం రెండుశాతమే పెరిగి 91.4 మిలియన్ టన్నులకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం 2023-24లో 4.3శాతం, 2022-23లో 12.1శాతం కంటే తక్కువగానే ఉన్నది. భారతదేశంలో ఉపయోగించే చమురులో 40 శాతం డీజిల్‌దే. గత కొన్ని సంవత్సరాల్లో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో డీజిల్ వినియోగం తగ్గుతూ వస్తున్నది. పెట్రోల్‌తో పోలిస్తే డీజిల్ వినియోగం తగ్గడానికి ప్రధాన కారణం ఎలక్ట్రికల్ వాహనాలే కారణమని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.**



ఢిల్లీ, ముంబయి వంటి నగరాల్లో ఎలక్ట్రిక్ బస్సులను ప్రోత్సహిస్తున్నారు. టైర్-2, టైర్-3 నగరాల్లోనూ ఈ-రిక్షాల వాడకం పెరిగింది. దాంతో పట్టణ ప్రజారవాణా వ్యవస్థలో డీజిల్ వినియోగం తగ్గుతూ వస్తున్నది. అలాగే, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, బిగ్‌బాస్కెట్ వంటి కంపెనీలు సైతం ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగిస్తున్నాయి. పెట్రోల్ వినియోగం 7.5 శాతం పెరిగి 40 మిలియన్ టన్నులకు చేరగా.. ఎల్‌పీజీ డిమాండ్ 5.6 శాతం పెరిగి 31.32 మిలియన్ టన్నులకు చేరుకుంది. విమానయాన రంగంలో 2024-25లో జెట్ ఇంధన వినియోగం దాదాపు 9 శాతం పెరిగి దాదాపు 9 మిలియన్ టన్నులకు పెరుగుతుందని అంచనా. నాఫ్తాకు డిమాండ్ 4.8 శాతం తగ్గి 13.15 మిలియన్ టన్నులకు చేరుకోగా, ఇంధన చమురు వినియోగం దాదాపు ఒక శాతం తగ్గి 6.45 మిలియన్ చేరింది. రోడ్డు నిర్మాణంలో ఉపయోగించే బిటుమెన్ వినియోగం 5.4 శాతం తగ్గి 8.33 మిలియన్ టన్నులకు చేరుకుంది. పెట్రోలియం కోక్ డిమాండ్ 8.6 శాతం పెరిగింది. లూబ్రికెంట్స్, గ్రీజ్ డిమాండ్ 12.3 శాతం పెరిగింది.

మొత్తం మీద భారతదేశ పెట్రోలియం ఉత్పత్తి వినియోగం 21 శాతం పెరిగి 239.171 మిలియన్ టన్నులకు చేరుకుంది. ఈ వృద్ధి 2023-24లో 5 శాతం, గత ఏడాది 10.6 శాతం, 2021-22లో 3.8 శాతం కంటే తక్కువగా ఉన్నది.

2019-20, 2020-21 కొవిడ్ ప్రభావిత ఆర్థిక సంవత్సరాలను మినహాయిస్తే.. 2024-25లో చమురు వినియోగం దశాబ్దంలో తక్కువగా నమోదైంది. 2019-20-2020-21 ఆర్థిక సంవత్సరాల్లో కొవిడ్ మహమ్మారిని అరికట్టేందుకు దేశంలోని లాక్‌డౌన్ విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో చమురు డిమాండ్ భారీగా తగ్గింది. ఇక ఏప్రిల్ 1తో ప్రారంభమైన ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చమురు డిమాండ్ దాదాపు 253 మిలియన్ టన్నులకు 5.7 శాతం పెరుగుతుందని పీపీఏసీ అంచనా వేసింది. డీజిల్ వినియోగం 3 శాతం పెరిగి 94.1 మిలియన్ టన్నులకు, పెట్రోల్ వినియోగం 6.5 శాతం పెరిగి 42.63 మిలియన్ టన్నులకు పెరుగుతుందని అంచనా వేసింది.

నినాదం మార్కెట్

## రుణ రేట్లను తగ్గించిన బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రభుత్వ రంగ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ ఇళ్ల రుణాలకు సంబంధించి వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. అధిక స్బిల్ స్కోర్ ఉన్న రుణగ్రహీతలకు వడ్డీని ఏడాదికి 8.10 శాతం నుంచి 7.90 శాతానికి తగ్గించింది. సవరించిన వడ్డీ రేట్లు ఏప్రిల్ 15 నుంచి అమల్లోకి వస్తాయని, ఈ రేట్లు ఇప్పటికే రుణాలు తీసుకున్న వారితో పాటు కొత్తగా తీసు కునేవారికి కూడా వర్తిస్తుందని బ్యాంకు వెల్లడించింది. ఇటీవల భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) కీలక రెపో రేటును 6 శాతానికి తగ్గిస్తూ ప్రకటన ఆధారంగా బ్యాంకు ఈ నిర్ణయం తీసుకుంది. బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను తగ్గించడం వల్ల హోమ్ లోన్‌లతోపాటు, వాహన, వ్యక్తిగత, విద్య, ఆస్తి రుణాలు సహా పలు రిటైల్ రుణాలపై వడ్డీ రేట్లు 25 బేసిస్ పాయింట్లు మేర తగ్గనున్నాయి. ప్రైవేట్ పెట్టుబడులను పునరుద్ధరించడా నికి, దేశీయ డిమాండ్‌ను మెరుగుపరిచేందుకు ఆర్‌బీఐ రేట్లను తగ్గించడం ద్వారా రుణ ప్రక్రియను సులభతరం చేసింది. ఇదే సమయంలో తన ఫిక్స్ డిపాజిట్(ఎఫ్‌డీ) రేట్లపై కూడా వడ్డీ రేట్లను సవరించింది. అలాగే, 400 రోజుల కాలవ్యవధితో కూడిన స్పెషల్ ఎఫ్‌డీ పథకాన్ని ముగిస్తున్నట్టు అధికారిక ప్రకటనలో తెలిపింది. సవరించిన వడ్డీ రేట్లు, నిర్ణయాలు ఏప్రిల్ 15 నుంచి అమలవనున్నట్టు బ్యాంక్ స్పష్టం చేసింది. 7.30 శాతం అధిక వడ్డీతో కస్టమర్ల కోసం తీసుకొచ్చిన 400 రోజుల స్పెషల్ ఎఫ్‌డీ పథకాన్ని బ్యాంకు నిలిపేసింది. ఇతర డిపాజిట్లకు సంబంధించి.. 91 రోజుల నుంచి 179 రోజుల కాలవ్యవధి కలిగిన డిపాజిట్లపై వడ్డీని 4.50 శాతం నుంచి 4.25 శాతానికి తగ్గించింది. 180 రోజుల నుంచి ఏడాది కాలానికి 6 శాతం నుంచి 5.75 శాతానికి తగ్గించింది. ఏడాది కాలవ్యవధి కలిగిన ఎఫ్‌డీలపై వడ్డీని 20 బేసిస్ పాయింట్లు తక్కువగా 6.80 శాతానికి కుదించింది.

# సుంకాల అనిశ్చితి కొద్ది కాలమే

అమెరికా తాజా సుంకాల ప్రభావం తాత్కాలికమని, భారత ఐటీ రంగంపై దీని ప్రభావం పెద్దగా ఉండదని టీసీఎస్ సీఈఓ కృతివాసన్ అన్నారు. చైనా కంటే భారత ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులు చౌకగా ఉండడం కూడా మనకు లాభం చేకూరుస్తుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

ముంబై: అమెరికా తాజా సుంకాల ప్రభావం భారత ఐటీ రంగంపై పెద్దగా ఉండదని దేశంలోనే అతిపెద్ద ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) భావిస్తోంది. ఈ సుంకాలతో నెలకొన్న అనిశ్చితి ప్రభావం తాత్కాలికమని టీసీఎస్ సీఈఓ,ఎండీ కృతివాసన్ చెప్పారు. వచ్చే కొద్ది నెలల్లోనే ఈ అనిశ్చితికి తెరపడుతుందని భావిస్తున్నట్టు తెలిపారు. ఈ సుంకాల నేపథ్యంలో క్లయింట్లు ధరలు తగ్గించమని ఒత్తిడి చేస్తున్నట్టు వస్తున్న వార్తలను ఆయన తోసిపుచ్చారు. తమకైతే ఇప్పటి వరకు ఆ పరిస్థితి ఎదురు కాలేదన్నారు. నిజానికి తాము కొన్ని ప్రాజెక్టుల ధర స్వల్పంగా పెంచినట్టు కృతివాసన్ వెల్లడించారు.

జీడీపీ వృద్ధికి దెబ్బే మూడీస్

అమెరికా సుంకాలతో చైనా, భారత్‌తో సహా అనేక ప్రధాన ఆసియా దేశాల జీడీపీ వృద్ధి రేటు దెబ్బతినే ప్రమాదం ఉందని మూడీస్ రేటింగ్ హెచ్చరించింది. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం ముదిరినా ఆ ప్రభావం ఆసియా దేశాలపై తప్పదని కూడా స్పష్టం చేసింది.

ట్రంప్ సుంకాలతో భారత కార్ల పరిశ్రమకు పెద్దగా వాటిల్లే నష్టమేమీ లేదని మెర్సిడెస్ బెంజ్ ఇండియా సీఈఓ, ఎండీ సంతోష్ అయ్యర్ తెలిపారు. మన దేశం నుంచి అమెరికాకు కార్ల ఎగుమతులు లేకపోవడమే ఇందుకు కారణమన్నారు. అయితే రూపాయి



మారకం రేటు తగ్గటంతో దేశంలో లగ్జరీ కార్ల ధర మరింత పెరిగి ఆ ప్రభావం అమ్మకాలపై పడే ప్రమాదం ఉందన్నారు. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ) దీర్ఘకాలంలో భారత్‌కు మేలు చేస్తుందన్నారు.

### చైనా కంటే మన ఐఫోన్లే చౌక

ప్రతీకార సుంకాలను 90 రోజుల పాటు పక్కన పెడుతూ ట్రంప్ సర్కారు తీసుకున్న తాజా నిర్ణయం కూడా మన దేశానికి మేలు చేయనుంది. దీంతో మన దేశం ఐఫోన్లు, స్మార్ట్‌ఫోన్లు, టాబ్లెట్లు, ల్యాప్‌టాపలు, ఎలక్ట్రానిక్ వినియోగ పరికరాలను చైనా కంటే 20 శాతం తక్కువ ధరకే అమెరికాకు ఎగుమతి చేయగలుగుతుందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. చైనాపై ఇంకా 20 శాతం దిగుమతి సుంకాలు కొనసాగడం, మన దేశ ఉత్పత్తులపై ఎలాంటి సుంకాలు లేకపోవడం ఇందుకు కారణం. అమెరికా ఏటా 2,500 కోట్ల డాలర్ల (సుమారు రూ.2.16 లక్షల కోట్లు) విలువైన స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు దిగుమతి చేసుకుంటోంది. ఇది భారత్‌కు కలిసి వస్తుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

### -నివాళులర్పించిన జిల్లా కలెక్టర్



.పెద్దవల్లి,ఏప్రిల్14(నినాదం న్యూస్): భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష బస్టాండ్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత దేశానికి రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారని,దేశ అభివృద్ధికి అంబేద్కర్ దిశా నిర్దేశం చేసారని గుర్తు చేశారు. ప్రపంచం గర్వించ దగ్గ గొప్ప మేధావి అంబేద్కర్ అని,ఆయన చూపిన మార్గంలో నడిచి,దేశాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిన్నతనం నుంచి అనేక వివక్షలను, అవమానాలను ఎదుర్కొని పట్టుదలతో ఉన్నత విద్యలను అభ్యసించి దేశానికి మార్గదర్శకం చేశారని తెలిపారు.అంబేద్కర్ ఏ వర్గానికి చెందిన వారు కాదని,ప్రతి వర్గం లో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించారని,సమాజంలో ఉన్న అసమానతలు తగ్గించేందుకు ఆయన కృషి చేశారని కొనియడారు.ఈ సందర్భంగా,జిల్లా అధికారులు, సిబ్బంది,వివిధ సంఘాల ప్రతినిధులు బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, అధికారులు,ఉద్యోగులు,సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ 8వ కాలనీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



.8ఇంక్లైన్ కాలనీ, ఏప్రిల్ 14, నినాదం న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్134వ జయంతి ఉత్సవాలను 8వ కాలనీ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బీఎంఎస్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కాలనీలోని 5 డివిజన్ లలో ని నిరుపేద కుటుంబాలకు బియ్యం,కిరాణా సామాగ్రి మరియు కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమము దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మరియు కార్యక్రమ కన్వీనర్ మారేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరగగా బీజేపీ దళితమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశిపేట శివాజీ,బీజేపీ సీనియర్ నాయకులు మూకిరి రాజు,ఆకుల శశికుమార్, దాసరి శ్రీనివాస్,పోట్ల వెంకటి,ఆకుల కుమార్, పాషా,జంజర్ల శ్రీనివాస్,లింగం నాయక్,గంధం శంకర్,ఐలవేని అనిల్ కుమార్,అంకం కుమార్,చొప్పరి లక్ష్మినారాయణ, శ్యామ్, ఓదెలు, ప్రణీత్,పూర్ణ లు పాల్గొన్నారు.

## ఎస్ అండ్ పీసీ ఆర్జీ2 ఏరియాలో అంబేద్కర్ జయంతి వేడుకలు



8ఇంక్లైన్ కాలనీ, ఏప్రిల్ 14, నినాదం న్యూస్ : ఈ రోజు ఎస్ అండ్ పిసి ఆర్జీ టు ఏరియాలో భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫిట్స్ సెక్రటరీ అరుకాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆర్జి 2 వైస్ ప్రెసిడెంట్ బొక్కల శ్రీనివాస్, ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు వి.మార్కండేయ, ఏఐటిసి ఫిట్ సెక్రటరీ ఏ నర్సయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ లచ్చయ్య, బిఎంఎస్ నాయకులు నీలం రవి , టీబీజీకేఎస్ నాయకులు ఐ శ్రీనివాస్ మరియు హెచ్ఎంఎస్ నాయకులు బంగారు స్వామి, సిఐటియు నాయకులు ఎం శ్రీహరి, జెమీదర్ మజీద్ ఎస్సీ ఎస్టీ నాయకులు పానుగంటి రాజలింగం సల్లం శ్రీనివాస్ ఈ మహేందర్.వక్తలు సంతోష్ టీచర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది డ్రైవర్స్ అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.అనంతరం స్వీట్ పంపిణి చేయడం జరిగింది .

## ఆర్జీ2 ఏరియాలో డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

8ఇంక్లైన్ కాలనీ, 14 ఏప్రిల్, నినాదం న్యూస్.: ఆర్జీ 2 ఏరియాలో బాబా సాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై బాబా సాహెబ్ డా. బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు సమర్పించి జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా పంచశీల జెండా ను ఆవిష్కరించిన అనంతరం బాబా సాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన సుందరీకరణ పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. హాజరైన అతిధులు బాబా సాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. బారత రాజ్యాంగాన్ని రూపొందిందించడంలో కీలక పాత్ర పోషించి స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం అనే సూత్రాలను భారతీయుల హృదయాలలో నాటాడు. అస్పృశ్యత వ్యవస్థను ఖండిస్తూ, మహిళలకు హక్కులను, బడుగు బలహీన వర్గాల రక్షణ కోసం చట్టాలను రూపొందించారని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అన్నారు. వారు అందించిన ఫలాలను అందుకోవాలంటే ప్రతి ఒక్కరూ విద్యావంతులై ఉండాలని వారు అన్నారు. అనంతరం ఉద్యోగులు అందరూ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమములో రెస్క్యూ జీఎం కె.శ్రీనివాస్ రెడ్డి, ఓసిపి3 ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, సిఎంఓఏఐ ప్రతినిధి పాల నరేష్, ఏజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, నరేష్, డిజిఎం (పర్సనల్) %ఁ% అధికార ప్రతినిధి ఎస్సీ లైజనింగ్ అధికారి ఎస్.అనిల్ కుమార్ ఇతర నాయకులు పెరుక మొగిలి, బొక్కల శ్రీనివాస్, ఎస్.పోచయ్య, బి.శంకర్ నాయక్, దుర్గా ప్రసాద్, అజ్మీరా కిషోర్, అన్నీ సంఘాల నాయకులు, ఇతర అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణతో సురక్షిత భారతాన్ని నిర్మిద్దాం

### -కలెక్టర్ కుమార్ దీపక్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ఏప్రిల్ 14 2025: అగ్ని ప్రమాదాల నివారణ పట్ల ప్రజలలో అవగాహన కల్పించి సురక్షిత భారతాన్ని నిర్మిద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం లోని కలెక్టర్ ఛాంబర్ నందు జాతీయ అగ్నిమాపక వారోత్సవాల సంబంధిత కరపత్రాలు, గోడప్రతులను అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణలో భాగంగా జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 20వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణ పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని 4 అగ్నిమాపక కేంద్రాల అధికారులు, అగ్నిమాపకులు, వివిధ రకములైన ఆవరణలు అనగా ఆసుపత్రులు, సినిమా థియేటర్స్, రైల్వే స్టేషన్, ఫంక్షన్ హాల్స్, పాఠశాలలు, కళాశాలలు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ రకాల వ్యాపార, వాణిజ్య భవనములు, గోదాములు మొదలగు ఆవరణలు సందర్శించి అగ్ని ప్రమాదముల పట్ల ముందు జాగ్రత్త చర్యలు తీసుకొనుట, అందుబాటులో ఉన్న అగ్నిమాపక పరికరముల పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టి వారికి అగ్ని ప్రమాదముల నివారణపై అవగాహన కార్యక్ర మాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, జన్నారం, చెన్నూర్ ప్రాంతాలలోని అగ్నిమాపక కేంద్రాల అధికారులు వారి కేంద్రాల పరిధిలో అగ్ని ప్రమాదాల నివారణ పై విస్తృత స్థాయి ప్రచారం చేపట్టాలని, అత్యవసర సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించాలని తెలిపారు. మంచిర్యాల అగ్నిమాపక కేంద్రం పరిధిలో 8712699195, 8712699194, బెల్లంపల్లి అగ్నిమాపక కేంద్రము 8712699199, 8712699198, జన్నారం అగ్నిమాపక కేంద్రము 8712699197, 8712699196, చెన్నూర్ అగ్నిమాపక కేంద్రం 8712699201, 8712699200 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### భారతదేశ గర్వించదగ్గ

# మహానుభావుడు డా.బి.ఆర్. అంబేద్కర్



.పెద్దపల్లి ఏప్రిల్ 14 (నినాదం న్యూస్):మహనీయ మూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని ఏ.జి.పి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. పెద్దపల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు గవర్నమెంట్ అసిస్టెంట్ లీడర్ ఏ.జి.పి. మాజీ కౌన్సిలర్,శ్రీ చైతన్య యూత్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పు రాజన్న మాట్లాడుతూ, ఈ రోజు ఎంతో సుదినం.మానవజాతి చరిత్రలో చిరస్మర ణీయులైన మహామహుల కోవలకు చెందిన ఒక మహనీయమూర్తి డా.అంబేద్కర్ ను భారతదేశం గర్వించదగ్గ వ్యక్తి అని అన్నారు.భారతీయ సమాజానికి తీరని కళంకం అంటరానితనం అవి పూజ్య బాపూజీ ఏనాడో ప్రవచించిన విషయం అందరికీ విదితమే.అస్పృశ్యత వంటి ఘోరమైన సాంఘిక దురాచారాన్ని రూపుమాపడం, అట్టడుగున పడి అజ్ఞానంలో,దారిద్ర్యంతో, అంధకారంలో అలమటిస్తున్న అసంఖ్యాక దళిత జనావళిని ఆదుకోడానికి,వారి అభ్యున్నతికి కృషి చేయడానికి అవతరించిన పవిత్ర మూర్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అంటే అతిశయోక్తి లేదు. తాను చిన్నతనం నుండి ఏ బాధలకు,ఏ అవమానాలకు,ఏ అలక్ష్యానికి గురియై,ఏ సాంఘిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతూ స్వశక్తి వల్ల,స్వయం ప్రతిభ వల్లపైకి వచ్చారో, అసమానతలను,ఆ అవమానాలను,ఆ సాంఘిక దురాచారాలను తన తుది శ్వాస వరకు ప్రతి ఘటిస్తూనే వున్నారు బాబా సాహెబ్.ఆయన ఆచంచలమైన దీక్ష,పట్టుదల మనకు ఆదర్శం కావాలి.ఆయన ఏ ఆశయాల కై తన జీవితాన్ని ధారపోశారో ఆ ఆశయాలు మనకు మార్గదర్శ కాలు కావాలి.తరాలు గడచినా తలరాత మారలే దన్నట్లు మనం 20 వ శతాబ్దపు చివరి భాగంలో వున్నా,ఎంతో శాస్త్రీయమైన అభివృద్ధిని సాధించినా మనం మనిషికీ మనిషికీ మధ్య గీసుకొన్న గళ్లు చెదరిపోలేదు.మనం పెంచుకొన్న బ్రహ్మజముడు ముళ్లదళ్లు చెదిరిపోలేదు.మన సమాజాన్ని పీల్చి పిప్పిచేస్తూ అనైక్యతకు దారి తీస్తూ,పరస్పర విద్వేషాలకు,అనుమానాలకు,అసూయలకు అవకాశం యిస్తూ వున్న విష వృక్షం కులవ్యవస్థ ను సమూలంగా పెకలించి వేయవలసిన అవసరాన్ని గురించి బాబా సాహెబ్ నిరంతరం బోధిస్తూనే వున్నారు.మనిషి చంద్రమండలంలోకి అడుగు పెట్టగలిగాడు.ఒక భారతీయుడు అంతరిక్షంలోకి ఎగిరి మన దేశ పతాక ను వ్యోమ పథంలో ఎగురవేయ గలిగాడని మనం ఎంతో గర్వ పడుతున్నాం అయినా మన మధ్యనే వున్న అంతరాలను చెరిపేవేయలేక,అడ్డు గోడలను పడగొట్ట లేకపోతున్నాం.ఈ విషయంలో విద్యావంతులైన వారంతా ముందు వచ్చి సమాజంలో చైతన్య కాంతులు ప్రజ్వరింపజేయాలి.కాలం చెల్లిన పాత సాంప్రదాయాలకు,ఆచారాలకు సాంఘిక బంధాలకు స్వస్తి చెప్పాలి.ఆనాడే అంబేద్కర్ వంటి మహనీయులకు మనం నిజమైన భక్త్యంజలి అర్పించ గలుగుతాం.అదే వారికి నిజమైన నివాళి అవి మనవి చేస్తున్నాను. తరతరాలుగా కాలం చెల్లిన కర్మ సిద్ధాంతం పేరుతో సాంఘికంగా ఘోరమైన అన్యాయాలకు, అవమానాలకు గురవుతూ,ఆర్థికంగా దుర్భర దారిద్ర్యం అనుభవిస్తూ కాలం గడుపుతున్న కోట్లాది షెడ్యూల్డు కులాల సోదరీ సోదరులకు నూతన జీవితం ప్రసాదించడానికి,వారి రాజ్యాంగం ప్రసాదిస్తున్న సమాన హక్కులు వాస్తవంగా వారికి లభింపజేయడానికి మనమందరం నడుం కట్టుకోవాలి.డా? అంబేద్కర్ కృషి కారణం గానే మన రాజ్యాంగంలో ఒక ముఖ్యమైన అధ్యాయం ఫండమెంటల్ రైట్స్ సంబంధించింది చేర్చబడిందన్న సంగతి మనం మరువరాదు.ఆ మహనీయుని నిరంతరం కృషి వల్లనే సర్వ పౌరజన సమానత్వం ప్రాతిపదికగా సంక్షేమ రాజ్యస్థాపనకు పునాది వేయబడిందని మనం విస్మరించరాదు.ఆ మహా సంస్కర్త పూనిక వల్లనే హిందూ ధర్మశాస్త్ర క్రోడీకరణ సంస్కరణ సాధ్యమయ్యాయి.ఆయన కలలుకన్న సంక్షేమ రాజ్యాన్ని స్థాపించుకొన్న వాడే అంబేద్కర్ వంటి మహనీయునీ కలలు నిజంచేయగలుగుతాం.ఆ దిశ గా మనమందరం నిరంతరం సాగించాలని మనవి చేస్తున్నాను.బాబా సాహెబ్ వంటి మహనీయులు ఏ ఒక్క కులానికో,ఏ ఒక్క ప్రాంతానికో, ఆ మాటకు వస్తే ఏ ఒక్క దేశానికి చెందినట్లు భావించడం అది సంకుచితత్వం అవుతుందని మనవి చేస్తున్నాను.డా.అంబేద్కర్ వంటివారు సర్వ మానవాళికి విశ్వజనీనులైన ఆదర్శమూర్తులు.ఆశయం పర్వమానవ శిరోధార్యం. ఈ శుభ సందర్భంలో ఆ మహనీయుని ఆశయాల సాధనకు మన మందరం పునరంకితం,దీక్షతో,కృషితో ఆయన ఆశయ సాధనాల కోసం కృషి చేయాలన్నారు.అనంతరం ప్రజలందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాల్వ గట్టయ్య, వరాల కనకయ్య, ఉప్పురాంచందర్, నాగుల ఓదెలు,బూత్కూరి నర్సింగం, కొంతం సురేష్, ఆసిఫ్, అశోక్, వరాల సంపత్, రామారావు, అంగిడి కుమార్, వంశీ,ఇన్సూరెన్స్ కుమార్,అంగిడి రవి,తాళ్ల కళ్యాణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులు కొంతమందికే పరిమితమా



.8ఇంక్లైన్ కాలనీ, ఏప్రిల్ 14, నినాదం న్యూస్:ఈరోజు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆర్జి- టు ఏరియాలోని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో స్థానిక ఆఫీసు నందు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపు పోవడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం మహనీయులను స్మరించుకుంటూ వారి ఆశయాలను అందరి సమక్షంలో గుర్తు చేసుకోవాలని సింగరేణి యాజమాన్యం ఆర్థిక వనరులను ఏర్పాటు చేసినప్పటికీ గనులు మరియు డిపార్ట్మెంటులలో ఆచరణకు నోచుకోలేని పరిస్థితి ఉందని మహాత్మ జ్యోతిరావు పూలే మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు అన్ని సంఘాలను, కార్మికులందరినీ సమీకరించి మహనీయుల యొక్క ఆశయాలను గుర్తు చేసుకోవడానికి కూడా సమయం ఇవ్వకుండా సమయం వృధా అవుతుందని అధికారుల నోట రావడన్ని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది, మహనీయుల కార్యక్రమాలను తు,తూ మంత్రంగా చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ మహనీయుడు కొన్ని వర్గాలకు సంబంధించిన వాడు కాదని అన్ని వర్గాల ప్రయోజనాల కోసం ప్రయత్నించిన వ్యక్తులని ఇటువంటి కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు తారతమ్య భేదాలు మరిచి కార్యక్రమాలు నిర్వహించాలని ఇలాంటివి మరల పునరావృతం కాకుండా చూసుకోవాలని మళ్లీ ఇదే కొనసాగితే ప్రతిఘటించక తప్పదని పై కార్యక్రమాలకు కారకులైన వారికి తెలియజేస్తూ పద్ధతి మార్చుకోనట్లయితే రాష్ట్రవ్యాప్తంగా అన్ని రంగాలలో ఉద్రిక్త వాతావరణాన్ని ఉద్యమ స్ఫూర్తిని ప్రదర్శింప చేయవలసి వస్తుందని ఆగ్రహంతో కనుర్ర చేస్తున్నట్లుగా ఆర్జి-టు బ్రాంచ్ కమిటీ అభిప్రాయాలు వ్యక్తం చేసింది, మహనీయుల ఆశయాలు మరువలేనివని ప్రతి ఒక్కరూ మహనీయుల ఆశయాలను ఆచరించాలని ఇతువు పలికారు, ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు ఉల్లి మొగిలి, ఉపాధ్యక్షులు వెంకన్న, మరియు బ్రాంచ్ కమిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను అవమానించిన చరిత్ర కాంగ్రెస్‌దే



.మంథని ఏప్రిల్ 14 (నినాదం న్యూస్): బారత రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానించింది కాంగ్రెస్ పార్టీనేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంథని పట్టణంలోని రాజగృహా నుంచి మహనీయుల స్ఫూర్తి దీక్షాప రులతో కలిసి ఆయన అంబేద్కర్ శోభాయాత్రను ప్రారంభించారు. ప్రధాన చౌరస్తా, అంబేద్కర్ నగర్‌లోని అంబేద్కర్, బుద్ధుడి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న తనంలోనే తన తల్లిని కోల్పోయినా బారత రాజ్యాంగం, మహనీయుల గురించి చెప్పుకునే అవకాశం లభించడం అదృష్టమని, ఆ తల్లి జన్మనివ్వడం మూలంగానే ఈ అవకాశం దొరికిందన్నారు. అయితే అంబేద్కర్ కొందరికే పరిమితమని చెప్పిన వాళ్లకు ఈనాడు అంబేద్కర్ అందరివాడని అర్థం అవుతుందన్నారు. ఈ క్రమంలోనే అంబేద్కర్ చిత్రపటాలు పట్టుకుని తిరుగుతాండ్లని, అంబేద్కర్ పేరు తీసుకోకపోతే కాంగ్రెస్సోళ్లు మన దేవుడి ఫోటోలు పట్టుకునే వారే కాదన్నారు. తాము చెప్పే వరకు అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేయని కాంగ్రెస్ నాయకులు ఈనాడు జయంతి వేడుకలు జరుపుతున్నారని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలు చేసి ఉంటే ఇలాంటి పరిస్థితులు ఉండేవి కావని, ఇంకా మంథనిలాంటి పట్టణాల్లో పందులు ఉండలేని గుడిసెల్లో మన వర్గాలు ఉండటానికి కారణం ఎవరని ఆలోచించాలన్నారు. సంవిధాన్ బచావ్ అంటూ ఢిల్లీలో రాహుల్ గాంధీ రాజ్యాంగం బుక్కు పట్టుకుని తిరుగుతున్నాడని, అదే విధంగా మంథని లో సైతం రాజ్యాంగం బుక్కు పట్టుకుని తిరుగాలని ఆయన అన్నారు. తన రక్తాన్ని ధారపోసి రెండేళ్ల కష్టపడి తన పిల్లలను సైతం వదులుకుని రాజ్యాంగం రచిస్తే ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్‌ను గుర్తించలేదని, కనీసం బారతరత్న ఇవ్వలేదన్నారు. అంతేకాకుండా రెండుసార్లు పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేస్తే ఓడించారని, ఆయన గెలిచిన ప్రాంతాన్ని దేశంలో లేకుండా చేశారని ఆయన వివరించారు. నియోజకవర్గంలో అంబేద్కర్ అందించిన ఓటుతో పదవుల్లోకి వచ్చి తండ్రి విగ్రహాలు పెట్టుకున్నారే తప్ప ఒక్క మహనీయుడి విగ్రహాన్ని ఆవిష్కరించలేదని, శిలాఫలకాలు లేకుంగా ఆగమాగం అంబేద్కర్ విగ్రహాలు ఆవిష్కరణ చేశారని ఆయన అన్నారు. అన్ని వర్గాలకు ఓటు హక్కు ఉండాలని పోరాడి అందించిన ఓటు విలువ మనకు అర్థం కావడం లేదని, ఓటు విలువను కాంగ్రెస్సోళ్లు మాత్రం అర్థం చేసుకున్నారని అన్నారు. మానీఫెస్టోను రాసిన మంథని ఎమ్మెల్యే దానికి తూట్లు పొడిచి మళ్లీ మానీఫెస్టో గురించే గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మన రాష్ట్రానికి వచ్చిన రాహుల్ గాంధీ మానీఫెస్టోలో పొందుపర్చిన మహిళలకు రూ2500ల నగదును అందిస్తున్నామని చెప్పారని కానీ ఏ ఒక్కరికి 25పైసలు కూడా ఇవ్వలేదని, అంటే ప్రజలు అర్థం చేసుకునే పరిస్థితిలో లేరని వారి ఆలోచన అని అన్నారు. మహనీయుల గురించి మనం అర్థం చేసుకోకపోతే మోసపోతూనే ఉంటామని, మోసం చేసేటోళ్లు అలసిపోరని మోసం చేస్తూనే ఉంటారని అన్నారు. మనలో కొంత చైతన్యం కన్పించడంతో మన దేవుడైన అంబేద్కర్‌ను పూజించకతప్పడం లేదనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఆనాడు దేశంలో ఎక్కడా లేని విధంగా 125అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మాజీ సీఎం కేసీఆర్ ఆదర్శంగా నిలిచారన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఎన్ని ఇబ్బందులు పెట్టినా తనను అంతం చేయాలని చూసినా ప్రజల కోసం చివరి రక్తపు బొట్టు వరకు కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. మంథని నియోజకవర్గంలో మహనీయుల స్ఫూర్తి దీక్ష 15మందితో ప్రారంభమై ఈ ఏడాది 45మందికి చేరిందని, అగ్రవర్ణాల్లోని నాయకులు సైతం దీక్ష తీసుకోవడం అంటే అంబేద్కర్‌ను అర్థం చేసుకున్నారనే సందేశం ఉందని, వచ్చే ఏడాది దీక్షాపరుల సంఖ్య పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ నివాసంలో దీక్షాపరులతో కలిసి ఆయన సహపంక్తి బోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన బార్ అసోసియేషన్

### -అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి : అధ్యక్షులు బండవరపు జగన్



. ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో (నినాదం ఏప్రిల్ 14 ): మంచిర్యాల జిల్లా న్యాయస్థాన బార్ అసోసియేషన్ ఆద్వర్యం లో రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బండవరపు జగన్ అంబేద్కర్ చిత్ర పటానికి పులా మాల వేసి అంబేద్కర్ సిద్ధాంతాలను కొనియాడారు . మంచిర్యాల న్యాయవాదులు భారత రాజ్యాంగ పితామహుడు న్యాయకోవిదుడు చిత్ర పటానికి పూల వర్షం కురిపించి అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని జె జె లు పలికారు . అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ ... ప్రతిభ ఎనేది కుల మతాలకు సంబంధం లేకుండా పట్టుదల , కృషి ఉంటె ఎవరైన ఉన్నత స్థాయికి చేరవచ్చని నిరూపించిన మేధావి డా,, భీం రావు అంబేద్కర్. నిమ్న కులం లో పుట్టి జాతి వివక్షత ను తట్టుకోలేక ఒక్కడై పోరాడి ఎన్ని అవరోధాలు వచ్చిన లెక్క చేయకుండా అంటరాని తనాన్ని తుది ముట్టించిన అసమాన విద్యావంతుడు భారత రాజ్యాంగ నిర్మాత అని తెలిపారు . సీనియర్ న్యాయవాది ఆకుల రవీందర్ మాట్లాడుతూ.. స్వతంత్ర భారత మొదటి న్యాయ శాఖ మంత్రిగా , రాజ్యాంగ శిల్పి గా కీర్తిని గడించారు . అయిదు పి.హెచ్.డి లు సాధించి , ప్రపంచ దేశాల్లో 104 డిగ్రీ లను పొందినా ఏకైక వ్యక్తి గ చరిత్ర సృష్టించారు.ఆర్థిక వేత్త , తత్వ వేత్త గా,,న్యాయ కోవిదుడిగా ,రాజ్యాంగ కమిటీ అధ్యక్షులు గా పలు కీలక శాఖల్లో పని చేసిన బహుముఖ ప్రజ్ఞశాలి డా,,అంబేద్కర్ అని అన్నారు. రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజుల పాటు ప్రపంచ దేశాలన్నీ తిరిగి వారి ( లిఖిత -అలిఖిత ) రాజ్యాంగ పీఠికలను పరిశీలించి వాటిలో ఉన్న అత్యుత్తమ షెడ్యూలను సేకరించి రాజ్యాంగ రూపకల్పన చేసిన మహనీయుడు మన అంబేద్కర్ అని తెలిపారు . డా,, బాబా సాహెబ్ అంబేద్కర్ హిందీ , పాళీ ,సంస్కృతం,ఇంగ్లీష్ ,ఫ్రెంచ్ ,జర్మన్ ,మరాఠీ, పరిషియం ,గుజరాతి తదితర తొమ్మిది భాషల్లో అమితమైన పరిజ్ఞానం ఉందని అన్నారు . భారత దేశ యువత అంబేద్కర్ ఆశయాలని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

## అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం



మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 14(నినాదం న్యూస్): అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకమని, మహనీయుల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి పురస్కరించి సోమవారం సీసీసీలోని మాల సంక్షేమ సంఘం కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశ జ్యోతి అని, ఆయన ఆశయాలను కొనసాగిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోజ్ కుమార్, గరిసే రామస్వామి, తలారి రాజు, పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ చేయడం ఆనందకరం

మంథని ఏప్రిల్ 14 (నినాదం న్యూస్): దివంగనేత, భారత స్వతంత్ర ఉద్యమ కారుడు, మాజీ ఎమ్మెల్యే గడిపెల్లి రాములు విగ్రహ ప్రతిష్టాపనకు తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ, వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు భూమి పూజా చేయడం చాలా ఆనందంగా ఉందని గడిపెల్లి రాములు తనయుడు, రిటైర్డ్ ఏసిపి గడిపల్లి రవీందర్ సోమవారం ఒక ప్రకటనలు తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. మా తండ్రి గడిపెల్లి రాములు సేవలు గుర్తించుకొని విగ్రహ ప్రతిష్టాపన చేయడం గొప్ప విషయమని, సమాజం కోసం, ఆయన ఎంతగానో పరితపించారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మూడు సార్లుగా శాసనసభ్యులుగా సేవలందించారని తెలిపారు. మాజీ ప్రధాని పివి నరసింహారావుకు దగ్గర మిత్రుడుగా ఉంటూ ప్రజల మనిషిగా మా తండ్రి గడిపెల్లి రాములు సేవలందించారని ఆయన సేవలను గుర్తించినందుకు చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

## భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు అంబేద్కర్



మంథని ఏప్రిల్ 14( నినాదం న్యూస్): భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు అంబేద్కర్ అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంథని లోని అంబేద్కర్ విగ్రహానికి ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తో కలిసి పూల మాల వేసి నివాళర్పించారు. అంటరానితనం, కుల నిర్మూలన కోసం కృషి చేసిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అంబేద్కర్ అని, ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని అన్నారు. ఇతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి అని అన్నారు. 1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను ఇతనికి మరణాంతరం ప్రకటించిందని, అంబేద్కర్ చేసిన విశేష కృషికి ఇతని పుట్టినరోజును “అంబేద్కర్ జయంతి”గా జరుపుకుంటారని అన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- అంబేద్కర్ అందరివాడు
- అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**.మంథని ఏప్రిల్ 14 (నినాదం న్యూస్):**రాజ్యాంగ స్ఫూర్తితో పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంథని ముత్తారం మండలాలలో పలు రొడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడు అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. మంథని పట్టణ పరిసర ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించామని అన్నారు. ఎక్లాస్ పూర్ నుంచి ఖమ్మం పల్లి రహదారి పునరుద్ధరణ పనులను 11 కోట్ల 90 లక్షలతో, ఖమ్మం పల్లి నుంచి ఓడేడు వరకు 15 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 30 కోట్లతో, మంథని నుంచి ఓడెడు వరకు 19 కిలో మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 60 కోట్లతో చేపట్టడం జరిగిందని అన్నారు. అదే విధంగా ముత్తారం మండలం లోని బగుల్ల గుట్ట దేవాలయ దర్శనానికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తున్నారని, వారికి సౌకర్యంగా ఉండే విధంగా 2 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం పనులు, విద్యుత్ లైన్ పనులు పూర్తి చేశామని అన్నారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం ఆవిర్భవించడంలో బీఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. అట్టడుగు వర్గాలలో జన్మించి ప్రపంచ మేధావిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎదిగారని, స్వాతంత్రం వచ్చిన తరువాత మన దేశానికి రాజ్యాంగం రచించారని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో మన రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి కాపాడాలని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని తమ పార్టీ, ప్రభుత్వం విధానంగా పని చేస్తుందని అన్నారు. దశాబ్దాల కాలంగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశం తమ ప్రభుత్వం పూర్తి చేసిందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో మొట్టమొదటిసారిగా రాజ్యాంగ స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, 15 రోజులలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపడతామని మంత్రి తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్లతో ఇండియా గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు. సోమన్ పల్లి వద్ద 200 కోట్లతో చేపట్టిన యంగ్ ఇండియా గురుకుల పాఠశాల పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీ విడుదల చేస్తుందని అన్నారు. అనంతరం మంథని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# వేటగాళ్ల ఉచ్చుకు ఎలుగుబంటి మృతి

- యత్నారం అడవుల్లో కళేబరం
- విద్యుత్ తీగలు అమర్చిన ఆనవాళ్లు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఏప్రిల్ 14 (నినాదం):** వన్యప్రాణులను హతమార్చేందుకు అమర్చిన విద్యుత్ తీగల ఉచ్చుకు ఎలుగుబంటి బలైంది. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పెగడపల్లి రేంజి పరిధిలోని యత్నారం అడవుల్లో ఎలుగుబంటి కళేబరం లభ్యమైంది. యత్నారం సమీపంలోని కొండెంగల వాగు సమీప అటవీ ప్రాంతంలో ఎలుగుబంటి మృతి చెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. ఘటనా స్థలంలో ఎలుగుబండి కళేబరం కన్పించగా సమీపంలోనే విద్యుత్ తీగలు అమర్చిన అనవాళ్లు సైతం ఉన్నాయి. వేసవికాలం కావడంతో దాహం తీర్చుకునేందుకు పెద్దవాగుకు వన్యప్రాణులు వస్తుండటాన్ని గమనించిన వేటగాళ్లు విద్యుత్ తీగల ఉచ్చు అమర్చినట్లు తెలుస్తోంది. ఈ ఉచ్చులకు ఎలుగు బంటి మృతి చెందినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఎలుగుబండి పాదాలు నరికి గోర్లు తీసుకుని కళేబరం పక్కన పడేశారు. మాంసం కూడా లేకుండా ఉంటడంతో వేటగాళ్లే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలుస్తోంది. అటవీ ప్రాంతాల్లో వేటగాళ్లు వన్యప్రాణుల కోసం గత కొంతకాలంగా విద్యుత్ ఉచ్చులు అమర్చుతున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఈ విషయం ఫారెస్ట్ అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారం అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.


# రామ చంద్రరథం.. వేలాదిగా భక్తజనం





- ఇల్లంతకుంటలో వైకుంఠ బ్రహ్మోత్సవం
- పాల్గొన్న రాజకీయ, పుర ప్రముఖులు

**జమ్మికుంట, ఏప్రిల్ 14 (నినాదం న్యూస్):** అపర భద్రాద్రిగా ప్రసిద్ధి గాంచిన ఇల్లంద కుంట శ్రీ సీతారామచంద్రస్వామి చంద్ర రథోత్సవం సోమవారం కనుల పండుగగా జరిగింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామి వారి ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా పట్టు వస్త్రాలతో అలంకరించి రథంపై వేదమం త్రోచ్చారణల మధ్య అధిరోహింపజేశారు. మండలం లోని వివిధ గ్రామాలు, చుట్టుపక్కన గల పలు పట్టణాలు సహా జిల్లా వ్యాప్తంగా భక్తులు రాత్రి నుండే చంద్ర రథం పై ఉన్న స్వాములను దర్శించుకునేందుకు భారీగా బారులు తీరారు. అర్ధరాత్రి నుండి సోమవారం సాయంత్రం వరకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఉత్సవానికి రాగా, ఆలయ చైర్మన్ రామారావు, కార్య నిర్వహణాధికారి కందుల సుధాకర్ లు ఘన స్వాగతం పలికారు. చంద్రరథం పై ఉన్న సీతారాములను ఎమ్మెల్యే దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ మాజీ ధర్మకర్త కొడాలి కుమారస్వామి ఎమ్మెల్యేను శాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన అభిమానులు జై ఈటెల నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని హోరెత్తించారు. అనంతరం ఆయనను తమ భుజాల మీద ఎత్తుకొని రథం వైపు తీసుకుని వెళ్లారు. ఆపై ఈటల స్వామివారిని దర్శించుకోగా ఆలయ పూజారులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం హుజురాబాద్ సివిల్ కోర్ట్ జడ్జి పద్మశ్రీ దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దేవాదాయ శాఖ ఉప కమిషనర్ సుప్రియ సైతం సీతారాములను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సదరు ఉత్సవానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో దర్శనం రెండు మూడు గంటలు పట్టింది. గతంలో కంటే ఎక్కువగా భక్తులు తరలిరావడంతో ఇల్లందకుంట దేవాలయం ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. గర్భగుడిలోని సీతారాములను దర్శించుకునేందుకు భక్తులు భారీగా బారులు తీరారు. ఆదివారం అర్ధరాత్రి నుండి సోమవారం సాయంత్రం వరకు చంద్రరథం పై ఉన్న సీతారాములను దర్శించుకోగా సాయంత్రం చంద్రరథం పై ఉన్న సీతారాములను వేలాది మంది భక్తులు రామనామ స్మరణ జపిస్తూ ఆలయం చుట్టూ ఊరేగింపు నిర్వహించారు. పెద్ద రథాన్ని లాగేందుకు భక్తులు ఒకరికొకరు పోటీపడ్డారు. ఇల్లందకుంట ప్రాంగణమంతా రామనామ స్మరణతో మారుమోగింది.






# హిట్ యూనివర్స్‌లో హిట్ ద థర్డ్ కేస్



హిట్' యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న సరికొత్త చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్' నాని కథానాయకుడిగా శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈసినిమా సిద్ధమవుతోంది. శ్రీనిధి శెట్టి కథానాయిక. ఇందులో నాని పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో అర్జున్ సర్కార్‌గా కనిపించనున్నారు. తాజాగా ఈసినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. వరుస హత్యలు.. అర్జున్ వాటిని ఎలా ఛేదించాడు అనే కోణంలో ఈ సినిమా సాగనుందనేది ప్రచార చిత్రాలు చూస్తే తెలుస్తోంది. అర్జున్ సర్కార్‌గా నాని సంభాషణలు, నటన విశేషంగా ఆకట్టుకునేలా ఉన్నాయి. 'హిట్ 1, 2'తో పోలిస్తే ఇది చాలా వైల్డ్‌గా ఉన్నట్లు అర్థమవుతోంది. వేసవి కానుకగా మే 1న ఇది విడుదల కానుంది. ఇక ట్రైలర్ విడుదల కార్యక్రమం వైజాగ్‌లో వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాని పాల్గొని అభిమానులతో ముచ్చటించారు. సినిమా విశేషాలు పంచుకున్నారు. ఈ సినిమా తప్పకుండా విజయాన్ని అందుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. వైజాగ్‌తో తనకు ఉన్న అనుబంధం గురించి మాట్లాడారు. ఈ ప్రాంతవాసులు తనని అల్లుడిగా చూస్తుంటారని చెప్పారు. అభిమానులను ఉద్దేశించి మీ ఎనర్జీ చూస్తుంటే సాయంత్రం వరకూ ఇక్కడే ఉండాలని ఉంది. 15 ఏళ్ల క్రితం నా పెళ్లికి ముందు ఒక అమ్మాయిని కలవడానికి వైజాగ్ వచ్చేవాడిని. ఆ తర్వాత ఆమెనే పెళ్లి చేసుకున్నా. గత 15 ఏళ్ల నుంచి మిమ్మల్ని కలవడానికి వస్తున్నా. అప్పుడు వచ్చింది ప్రేమ కోసమే.. ఇప్పుడు వస్తోంది ప్రేమ కోసమే. ఇక్కడి వారితో అంతటి అనుబంధం ఏర్పడింది. వేరే ఊర్లకు వెళ్తే అక్కడివారు నన్ను ఒక అన్న లేదా తమ్ముడిలా చూస్తారు. కానీ వైజాగ్ వాళ్లు మాత్రం నన్ను అల్లుడిలాగే చూస్తారు. అది నాకెంతో ప్రత్యేకంగా అనిపిస్తుంది. మేమంతా ఒక అద్భుతమైన చిత్రాన్ని అందించనున్నాం. ఇది కొత్త జానర్ సినిమా. మే 1వ తేదీన మనం గెలుస్తాం. నాని యాక్షన్ సినిమాలు చేయాలని కోరుకునే వారంతా ఒకటో తేదీ థియేటర్లకు వచ్చేయండి. నాని లవ్ స్టోరీలు, ఫీల్‌గుడ్, ఫన్ చిత్రాలు చేయాలనుకునేవారు ఆరోజు కాస్త జాగ్రత్తగా ఉండండి. నాని అన్నిరకాల చిత్రాల్లో యాక్ట్ చేయాలనుకునే వారు మా చిత్రాన్ని ఎంజాయ్ చేయండని సరదాగా అన్నారు.

## నినాదం సినిమా




# ఇప్పట్లో పెళ్లి ప్రస్తావన లేదు: తమన్నా



మిల్కీ బ్యూటీ తమన్నా గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు ఒకప్పుడు టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఇటీవల పెద్దగా అవకాశాలు దక్కించుకోలేకపోతున్న ఈ భామ ఐటమ్ సాంగ్స్ చేస్తూ అదరగొడుతుంది. అయితే తమన్నా కొద్ది రోజులుగా విజయ్ వర్మతో రిలేషన్‌లో ఉంది. కాని ఇటీవల అతనికి బ్రేకప్ చెప్పినట్టు- సమాచారం. విజయ్ వర్మతో డేటింగ్ వరకు ఓకే, పెళ్ళికి సిద్ధంగా లేనని చెప్పడంతో అతనితో తమన్నా బ్రేకప్ చేసుకుందని వార్తలు వినిపించాయి. అయితే తమన్నా ఇప్పుడు ఓదెల2 చిత్ర ప్రమోషన్స్‌తో బిజీగా ఉంది. ఇందులో శివశక్తి రోల్‌లో డిఫరెంట్ పాత్రలో కనిపించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పెళ్లిపై అడిగిన ప్రశ్నకు ఆమె స్పందించారు. మీరు పెళ్లెప్పుడు చేసుకోబోతున్నారని ఇంటర్వ్యూలో అడగ్గా.. ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదని చెప్పుకొచ్చింది. తమన్నా సమాధానం విని అందరు ఆశ్చర్యపోతున్నారు. ఇక తమన్నా కొంతకాలంగా బాలీవుడ్ నటు-డు విజయ్ వర్మతో ప్రేమలో మునిగి తేలింది.. వీరిద్దరికీ బ్రేకప్ అయ్యిందంటూ వార్తలు హల్చల్ చేశాయి.

దీనిపై ఇద్దరూ ఇప్పటివరకూ స్పందించలేదు. ఇటీవల వేర్వేరుగా ఈ ఇద్దరు ఫంక్షన్స్ కి , పార్టీలకి హాజరవుతున్నారు. దీంతో వారిద్దరు విడిపోయారని భావిస్తున్నారు. ఇటీవల సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు సైతం ఇద్దరికీ బ్రేకప్ అయ్యిందనే వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. ఆఫర్లు లేకపోవడంతోనే చిన్న సినిమాల్లో నటిస్తున్నారా? అనే ప్రశ్నకు తమన్నా బదులిస్తూ.. తన దృష్టిలో చిన్న సినిమా, పెద్ద సినిమా అని ఉండదని.. కంటెంట్ బాగుంటే పెద్ద సినిమా అవుతుందని.. లేకుంటే చిన్న సినిమా అవుతుందని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకూ సినిమాల్లో అమ్మాయిల్ని డాక్టర్‌గా, పోలీస్ ఆఫీసర్‌గా డిఫరెంట్ రోల్స్‌లో చూశాం. కానీ శివశక్తి రోల్‌ను ఎవరూ స్క్రీన్‌పై చూపించలేదు. ఇది ఓ పెద్ద బాధ్యత. శివశక్తులు ఎలా ఉంటారో ప్రజలకు తెలియాలి. ఈ సినిమా చూస్తే అసలు ఎందుకు తీశామో వారికి అర్థమవుతుందని చెప్పారు.

# కృత్రిమ మేధతో చక్రి స్వర రూపకల్పన

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం నుంచి మొదటి గీతంగా 'తు మేరా లవర్'ను విడుదల చేశారు. ప్రోమోతోనే అందరి దృష్టిని ఆకర్షించిన 'తు మేరా లవర్' గీతం కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూశారు. తాజాగా విడుదలైన ఈ పాట, ఒక్కసారి వినగానే శ్రోతలకు అభిమాన గీతం మారిపోతోంది. ధమాకా జోడి రవితేజ-శ్రీలీల అందరి అంచనాలను అందుకునేలా, అద్భుతమైన కెమిస్ట్రీత్రో మరోసారి మ్యాజిక్ చేశారు. ప్రేక్షకులకు వెండితెరపై పూర్తి స్థాయి ట్రీట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఈ పాటతో చెప్పకనే చెప్పేశారు. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో 'తు మేరా లవర్' గీతాన్ని అద్భుతంగా స్వరపరిచారు. భాస్కరభట్ల సాహిత్యం మాస్ మెచ్చేలా ఉంది. రవితేజ బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఇడియట్'లోని ఐకానిక్ చార్ట్‌బస్టర్ 'చూపుల్తో గుచ్చి గుచ్చి చంపకే' పాటకు ట్రిబ్యూట్ గా మలిచిన 'తు మేరా లవర్' అభిమానులకు విందు భోజనంలా ఉంది. దీనిని ఒక ప్రత్యేకమైన సంగీత నివాళిగా మార్చడానికి నిర్మాతలు కృత్రిమ మేధస్సుని ఉపయోగించి దివంగత సంగీత దర్శకుడు చక్రి స్వరాన్ని తిరిగి సృష్టించారు. రవితేజ శైలి ప్రత్యేక డ్యాన్స్ స్టెప్పులు, శ్రీలీల అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ఈ గీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు-కుంటోంది. దర్శకుడు భాను బోగవరపు రవితేజ అభిమానులతో పాటు-, మాస్ ప్రేక్షకులు మెచ్చే విధంగా 'మాస్ జాతర'ను మలుస్తున్నారు. ప్రముఖ ఛాయగ్రాహకుడు విధు అయ్యన్న తన ప్రభావవంతమైన విజువల్స్ తో పాటకి తగ్గట్టుగా మాస్ వైబ్‌ను అద్భుతంగా చూపించారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741